9-3Pg1exHMNWJQE.qxd:9-3Pg1exHMNWJQE.qxd 01/01/01 10:18 AM Page 1

వినోదం
గత వారంరోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 36 పేజీలు: 12 వెల: 8.00

మహిళాశక్తితోనే మరింత అభివృద్ధి: రాష్ట్రపతి

మహిళా సమృద్ధి యోజన ప్రారంభించిన ఢిల్లీ సర్కార్

9లో

# మహిళలకు ఆర్థికశక్తి

## ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు

ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45శాతం రాయితీలు

పిల్లలందరికి 'తల్లికి వందనం'

ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికాన్పులైనా ప్రసూతి సెలవులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



శనివారం మార్కాపురంలో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

**ఒంగోలు, మార్చి8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకు న్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45శాతం రాయితీలు కల్పి స్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తీసుకొచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సం దర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి భార్గవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు అడిగిన ప్రశ్నలు, సీఎం చంద్రబాబు చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి. **యాంకర్ ప్రశ్న :** లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలన్న మీ విజన్ గురించి వివరించండి. **సీఎం సమాధానం :** ముందుగా నా ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 25 ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవ స్థలను ప్రారంభించాను. ఈ రెండూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిల బడ్డాయి. ఈఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకుల నుంచి రూ.35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి. వీవిడీది ప్లాట్ ఫాం మీద 4 గిన్నిస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ. 5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియో గించు కోవాలి. సరైన ప్లాట్‌ఫామ్ చూసుకొని మీరు తయా >>2



# స్త్రీలకు పూర్తి భద్రత

అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు: డి. సిఎం పవన్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలకు పూర్తి స్థాయిలో వారికి భద్రత కల్పి స్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వారి పట్ల అనుచితంగా ప్రవర్తించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి, స్త్రీ మూర్తి. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్య నిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు. ఆ మేరకు పవన్ కల్యాణ్ జనసేన కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేసారుజ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావ లంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుంది. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడు గులు వేస్తున్నాము. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొం దారు. స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మల సీతారామన్‌కు ధన్యవాదాలు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ >>2

# విశాఖలో డేటా సెంటర్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృతిమ మేధో రంగంలో వినూత్న ఆవిష్కరణ దిశగా అడుగులు వేస్తోందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. ఐటితో పాటుగా అన్ని అంశాలో ఏఐని వినియోగించుకోవాలనే దిశలో ఆలోచన చేస్తున్నా మన్నారు. భవిష్యత్తు దార్శినీకతతో ఈ విషయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై కేంద్రం



## త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం జరిగే అవకాశంలేదు..

## గత ప్రభుత్వంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు: మంత్రి లోకేష్

ప్రభుత్వం, తమిళనాడు మధ్య వివాదం కొనసాగుతుంది. ఈ అంశంపై కుడా కీలకంగా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. భారత్‌లోని భాషా వైవిధ్యమే దాన్ని అడ్డుకుంటుందని తెలిపారు. శనివారం ఢిల్లీలో జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. త్రిభాషా విధానంతో మాతృభాషలకు అన్యాయం జరు గుతుం దనే ఆందోళనలను లోకేశ్ తోసిపుచ్చారు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీ యే ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. హిందీని బలవంతంగా రుద్దు తారని తాను అనుకోవట్లేదని తెలిపారు. నర్సులు, హోంకేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి భారతీయులు ఆ భాషలను సైతం నేర్చుకోవాలని వివరించారు. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరమని లోకేశ్ నొక్కి చెప్పారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ సిటీల కారణంగా ఏపీపై ఏదైనా ప్రతికూల ప్రభావం చూపుతుందా అని యాంకర్ ప్రశ్నించారు. దీనికి లోకేశ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తమిళనాడుకు చెన్నై, కర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ సిటీలు ఉండవచ్చు. కానీ, ఆం ధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు ఉన్నారు అని బదులిచ్చారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇక, తనని తాను టీడీపీ కార్యకర్తగా చూసుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి కుమా రుడిగా ఉండటం చాలా కష్టమని లోకేశ్ వ్యా ఖ్యానించారు. లోక్‌సభ నియో జకవర్గాల పునర్విభ జనపై లోకేశ్ స్పందించారు. జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలపై విభజన ప్రభావం ఉంటుందనేదాన్ని తాను ఏకీభవిస్తానని చెప్పారు. ఎన్డీయేకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎదైనా సమస్య ఉంటే భాగస్వామిగా మాట్లాడి పరిష్కరించకుంటామని వివరించారు. అయితే, పలు రాష్ట్రాలు ఈ అంశాన్ని తమ ఎన్నికల అజెం డాగా ఉపయోగించుకుంటున్నాయని లోకేశ్ విమర్శించారు. మనమిత్ర పథ కం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువ చ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువ పత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు, ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తు న్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహద >>2

# అవకాశాలను అందిపుచ్చుకోండి..

2లో

ప్రపంచాన్ని మీ ముందు ఉంచుతా: సిఎం చంద్రబాబు



# పోసానికి 20 దాకా రిమాండ్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ చలనచిత్ర, బుల్లితెర, నాటక అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ పోసాని కృష్ణ మురళీ కేసుల వ్యవహారం కీలక ట్వీస్ట్ చోటు చేసుకుంది. ఆయనను కర్నూలు నుంచి పీటీ వారెంట్‌పై విజయవాడ తీసు కుని వచ్చారు. ఇక్కడి భవానీపురంలో నమోదైన కేసులో ఆయనను రిమాండ్ నిమిత్తం కోర్టు హాజరు పరిచారు. విజ యవాడ సీఎంఎం కోర్టు పోసానికి ఈనెల 20 వరకూ రిమాండ్ విధించింది. జనసేన నేత బాడిత శంకర్ ఫిర్యాదు ఆధారంగా విజయవాడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా కూటమి నేతలు, మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్య లు చేయడంపై కేసు నమోదు అయ్యింది. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ ఖైదీగా కర్నూల్ జైలులో ఉన్న పోసానిని ప్రత్యేక వాహ నంలో విజయవాడ కోర్టుకు తరలించారు. విచారణ సందర్భంగా తనపై అక్ర మంగా కేసులు పెట్టారని న్యాయ >>2

# టెన్త్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుఫ్రీ

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతిస్తూ ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీచేసింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 6.49లక్షల మంది విద్యార్థులు 3వేల 450పరీక్ష కేంద్రాలకు హాజరుకానున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ సర్వీ సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అధికారులు వీలు కల్పించారు. కేవలం హాల్ టికెట్ ఉంటే చాలని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడి, వివిధ మార్గాల్లో విద్యార్థుల రద్దీకి అనుగుణంగా బస్సులునడిపేలా ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ యాజమాన్యం అధికారులను ఆదేశిం చింది. ఈ నెల 17నుంచి 31వ తేదీ వరకు 10వతరగతి పరీక్షలు జరగనున్నాయి. >>2



శనివారం రంగన్న సమాధి వద్ద పోస్ట్‌మార్టం జరుగుతున్న దృశ్యం, సేకరించిన ఆర్గాన్‌లు కలిగిన పెట్టె

# రంగన్న మృతదేహం రీపోస్టుమార్టం

## కేబినెట్ ఆదేశాలతో రంగంలోకి పోలీసులు

## కొత్తమలుపు తిరిగిన వివేకా హత్యకేసు

**పులివెందుల,మార్చి8,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి రంగన్న మృతి సంచలనం కలిగిస్తోంది. వాచ్‌మెన్ రంగన్న మృతితో అనుమానాలు ఉన్నాయని రం గన్న భార్య సుశీలమ్మ ఫిర్యాదుతో సిఆర్‌పిసి 170 సెక్షన్ కేసు నమోదు పులివెందుల పోలీసులు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో జరుగుతున్న పరిణామాలు రంగన్న మృతిపై ఏపీ మంత్రివర్గం డిజిపిని పిలిచి వివరణ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ కేసు దర్యాప్తు చేయడానికి ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసి నిజాలు వెలికితీసి నిందితులకు శిక్షపడేలా చూడాలని మంత్రివర్గం రాష్ట్ర >>2



9-3pg2exHMNWJQE.qxd:9-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:13 AM Page 1



# మహిళలకు ఆర్థికశక్తి

>> రు చేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించవచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లు లేని ఆడబిడ్డలు లేరు. **యాంకర్ ప్రశ్న:** మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు? **సీఎం సమాధానం :** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు . మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం కూడా రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకోమంటే తను మొదట్లో తిరస్కరించింది. తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్‌ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నేను ఆమె అంతలా అవుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. **యాంకర్ ప్రశ్న:** మీ తల్లి గారి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా? **సీఎం సమాధానం :** మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలో మీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా ఆమె మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమె కంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. . నా తల్లి పడిన కష్టం ఏ తల్లీ పడకూడదని దీపం పథకం తెచ్చాను. **మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా? సీఎం సమాధానం :** ఆడబిడ్డలంటే బలహీనులు అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8,9,10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దాని వల్ల వారు చదువుకున్నాను. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది. **మెహరున్నీసా, పొదిలి : డ్వాక్రా స్థాపన వెనక మీ లక్ష్యం ఏంటి?** లక్షల గ్రూపులు అవుతాయని మీరు ఆనాడే ఎలా ఊహించారు ? **సీఎం సమాధానం :** డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50 శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకి రావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా . అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను టిప్పులు చెబుతూ ఉండేవాణ్ణి. నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. **మీనమ్మ, సంతనూతలపాడు:** మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది. అవకాశాలు ఎలా వస్తాయి? **సీఎం సమాధానం :** ప్రపంచంలో పనివేళల్లో మార్పులు వచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్లుగా ఉంది. కరోనా తర్వాత ఇంటి నుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాల నుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉండే ఆడవారు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు కూడా పెడతాం. వర్క్ ఫ్రమ్ హోం వల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు. **యాంకర్ ప్రశ్న:** ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణం ఏంటి? **సీఎం సమాధానం:** జనాభా తగ్గడం ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు ....నో కిడ్స్ ...ఒన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్ లోనూ అదే పరిస్థితి. యూరప్ లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్ లో జనాభా బాగుంది. మన సౌత్ లో ఒక్కరిని కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేనే పిలుపునిచ్చాను. కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు ఇస్తాం. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి. ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలల ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాం. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించడం లేదు. జరిగేవనులే చెప్తున్నాను. **పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంకొక మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు. **సీఎం సమాధానం :** సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తి పుట్టుకతోనే గొప్పవాడు కాలేడు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్ ను కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అందరిలాంటి ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం. రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్ రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏదని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెన్స్ తెస్తాం. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాం. **ప్రశ్న పూర్ణిమ ఒంగోలు :** టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించుకునేందుకు టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది. **సీఎం సమాధానం :** ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్ ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్ లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్ల వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులు ఉంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు కేన్సర్ బారిన పడ్డారు. పంజాబ్ నుంచి కేన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి. **యాంకర్ భార్గవి:** మీ సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్ , ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు. **సీఎం సమాధానం :** భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు. **సుజాత, పెదారకట్ల గ్రామం:** నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది. **సీఎం సమాధానం :** వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో వెలిగొండ ప్రాజెక్టు కు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను. నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరంబనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలగే... ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. **యశస్వి, ఎమ్ బీఏ స్టూడెంట్:** గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి. మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్ ? **సీఎం సమాధానం :** ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారు. **సరళి, ఎంబీబీఎస్ స్టూడెంట్:** ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్ ? **సీఎం సమాధానం:** నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువత కంటే ఎక్కువ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలి అని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం కూడా సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలు ఉంటే తప్పుడు పనులు చేస్తారు. దీని వల్ల టెన్షన్ వస్తుంది. నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది. మన తలసరి ఆదాయం రూ. 2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. **రిషిత, బీఎస్సీ:** మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి. **సీఎం సమాధానం :** తల్లీ...నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను. **శైలజ, మెప్మా సభ్యురాలు :** మాకు రూ. 8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి. **సీఎం సమాధానం :** గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ. 10 లక్షల కోట్లు అప్పు అప్పగించి పోయారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. వడ్డీ కట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్:** గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్. **సీఎం సమాధానం :** నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తాను. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.



శనివారం మార్కాపురంలో జరిగిన సదస్సుకు అశేష సంఖ్యలో హాజరైన మహిళలు




శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో శక్తి యాప్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

## 'శక్తి' యాప్‌ను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్‌కు జోడించడం జరిగింది. మహిళలకు ఆపద కాలంలో అత్యవసరం సహాయం అందించే "శక్తి" యాప్‌ఒన్ టచ్ శీవీళీ బటన్ వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. Shake Trigger/Hand Gesture SoS- యాప్ ఓపెన్ చేయకుండానే SOS అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లోకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కి పంపబడుతుంది తద్వారా పోలీసు అధికారుల తక్షణ స్పందకీ ఫ్యూచర్స్: ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్, లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ 'శక్తి' యాప్‌లో పొందుపరచడం జరిగింది.

# స్త్రీలకు పూర్తి భద్రత

>> కార్యక్రమాల మూలంగా మహిళలకి ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాము. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యతని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. అవకాశాలను అంచనా వేసుకుని, రాష్ట్ర పురోగతికి సమిష్టిగా పనిచేయాలి. రాష్ట్ర అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం. కార్యాచరణ, ఆవిష్కరణల ద్వారా ఏపీని ఎంట్రప్రెన్యూర్‌లకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేసి రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు అందరం పనిచేద్దామన్నారు. ఆ దిశలో వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుందన్నారు.మహిళలకు సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించిందన్నారు.. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసిందన్నారు. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025- 26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభం అవుతుంది. ఈ సందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు. 4. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు వివరించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీ చేయనున్నామన్నారు.

## టెన్త్‌పరీక్షలకు ఆర్టీసీ బస్సుఫ్రీ

>> పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల21న ఇంగ్లిష్, 22న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్2, 24న మ్యాథమెటిక్స్, 26న ఫిజికల్ సైన్స్, 28న బయోలాజికల్ సైన్స్,29న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2,ఒకేషన్‌కోర్స్ (థియరీ), 31న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగుతాయి.

## రీపోస్టుమార్టం

>> డిజిపిని ఆదేశించింది. దీనితో డిజిపి హరీష్ కుమార్ గుప్తా వాచ్‌మెన్ రంగన్న మృతిపై సమగ్ర విచారణ, కేసును దర్యాప్తు చేయడానికి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం) ఏర్పాటు చేసి అత్యంత అనుమానాస్పద మృతిగా అనుమానిస్తూ ఆ కోణంలోను, ముద్దాయిల ప్రమేయం ఏమన్నా ఉందా అన్న కోణంలో ను, సైంటిఫిక్ యాంగిల్‌లోను దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో స్మశానంలో వున్న సమాధి నుంచి రంగన్న మృతదేహాన్ని వెలికి తీసి పులివెందుల ఎమ్మార్వో మహమ్మద్ నజీర్, వీఆర్వోల ఆధ్వర్యంలో సిట్ బృందం అధికారులు అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఐఙ సీఐ ఉల్లసయ్య, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మంగళగిరి ఫోరెన్సిక్ నిపుణుల వైద్య బృందం డాక్టర్ మోనిక, డాక్టర్ దినేష్ ,తిరుపతి నుంచి ఎఫ్ఎస్ఎల్ టీం ముగ్గురు కడప నుంచి ముగ్గురు డాక్టర్లతో 8 మందితో కూడిన బృందం రంగన్న మృతదేహం నుంచి ఆర్గానిక్స్ ను సేకరించి మృతదేహాన్ని పూడ్చివేశారు. సేకరించిన ఆర్గానిక్‌లను మంగళగిరిలోని ఫోరెన్సిక్ల్యాబ్‌కు తరలించారు. అత్యాధునిక పరికరాలతో నిపుణులైన వైద్యుల చేత సేకరించిన ఆర్గానిక్‌లకు పరీక్షచేసి సిట్ అధికారులకు నివేదిక ఇవ్వనున్నారు. ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు నరసింహులు,హాజీవల్లి, 4ఎస్సైలు, 10 స్పెషల్‌పార్టీ కానిస్టేబుల్‌లు భద్రత నిర్వహించారు.

## 20 దాకా రిమాండ్

>>మూర్తికి పోసాని తెలిపారు. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలూ తిప్పుతున్నారని చెప్పారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నానని విన్నవించారు. గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయని బెయిల్ ఇవ్వాలంటూ కోరారు. పోసానిపై అక్రమ కేసులు పెట్టినట్లు ఆయన తరుపు న్యాయవాదులు వాదించగా, ఆయనను బెయిల్‌పై వదిలిపెడితే సాక్షులను ప్రభావితం చేస్తారని ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి పోసానికి ఈనెల 20 వరకు రిమాండ్ విధించారు. దీంతో కర్నూలు జైలుకు ఆయన్ని తరలించనున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 9-03-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల దశమి ఉ.7.46
పునర్వసు రా.11.54
వర్జ్యం ఉ.8.13-9.53
దు.సా.4.45-5.33
శుభసమయం :ఉ.6.00-7.00, సా.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** ఊహించని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. బంధువులను కలుస్తారు.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. రుణ బాధలు తప్పవు.

**మిథునం:** అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**సింహం:** కీలక వ్యవహారాలలో నిదానం అవసరం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**తుల :**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:**మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. శ్రమ తప్ప ఫలితం ఉండదు.

**కుంభం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో డేటా సెంటర్

>>పడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మమని చెప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మెయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తు చేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదుపతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని అన్నారు.చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో ఇటుక పేర్చుకుంటూ వస్తున్నట్లుగా సంస్కరణలు తీసుకొస్తున్నామని, 2025 జూన్ నాటికి ఇవన్నీ పూర్తవుతాయని వెల్లడించారు. విద్యావ్యవస్థకు కీలకమైన ఉపాధ్యాయులు అవసరమైన యాప్‌లు ఒత్తిడి, రాజకీయ జోక్యం కారణంగా పిల్లలకు సరిగా పాఠాలు చెప్పలేకపోతున్నారని ప్రభుత్వం భావిస్తోందన్నారు.వీటన్నింటికీ పరిష్కారాన్ని చూపుతూ సంస్కరణలు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. మాజీ సీఎం ఒకరోజు ఐబీ, మరో రోజు టోఫెల్, ఇంకోసారి సీబీఎస్ఈ అన్నారు. ఐబీ సిలబస్ పెట్టకుండానే ఆ సంస్థ నుంచి నివేదిక తెప్పించుకునేందుకు రూ.5 కోట్లు ఖర్చుచేశారు. కూటమిఅధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఎస్ఈ సిలబస్‌లో మాక్ టెస్ట్ పెడితో 90% విద్యార్థులు ఫెయిలయ్యారు. అమ్మాయిలు ఫెయిలైతే వారి చదువు ఆగిపోతుందని భయపడి అమలును మూడేళ్లు వాయిదా వేశాం. అందరినీ సిద్ధం చేసి అమలుచేస్తాం.

## అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం

### శ్రీకాకుళంలో కూడా ఎయిర్ పోర్ట్

### ఆర్‌ఎఫ్‌పి టెండర్లు పిలిచిన ఏపి ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మార్చి8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపింది. కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో శనివారం అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన నివేదిక సిద్ధం చేసేందుకు ఆర్ ఎఫ్ పి టెండర్లను ఆహ్వానించింది. అలాగే కేంద్ర విమానాయన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళంలో కూడా ఏర్పాటు చేయాలని టెండర్లు పిలిచారు. ఈ రెండు టెండర్లను వేర్వేరుగా ఏపీ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పిలిచింది. టెండర్లలో టెక్నో ఫీజిబిలిటీ ప్రతిపాదనల నివేదిక సిద్ధం చేసేందుకు ఈనెల 21 చివరి గడువుగా పేర్కొన్నారు. ఈ మేరకు గ్లోబల్ సంస్థలు పాల్గొనేలా టెండర్లలో ఆహ్వానించారు.

# అవకాశాలను అందిపుచ్చుకోండి..

## ప్రపంచాన్ని మీ ముందు ఉంచుతా: సిఎం చంద్రబాబు

**మార్కాపురం మార్చి 8 ప్రభాతవార్త:** ఆడపడుచులు అవకాశాలను అందుకు పుచ్చుకుంటే ప్రపంచాన్ని తమ ముందు ఉంచుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు, శనివారం మార్కాపురం పట్టణంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, మహిళా మణులు వారి శక్తిని నిరూపించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని అన్నారు, మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలను నాడు ఏర్పాటు చేశానని 25 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన డ్వాక్రా వ్యవస్థ నేడు 35 వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకుంటుందని అన్నారు, పది రోజులలో ఐదు కోట్ల రూపాయలు టర్న్ అవర్ చేసిన ఘనత డ్వాక్రా సంఘాలదని ప్రశంసించారు, మహిళలు వంటింటి కుందేలు కాదని వరల్డ్ ను చుట్టేసి వస్తారని నిరూపిస్తున్నారన్నారు, ఆన్లైన్లో ప్రొడక్ట్స్ ను పెట్టి విక్రయించే స్థాయికి డ్వాక్రా సంఘాలు ఎదిగాయని అన్నారు, ఏడాది కాలంలో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తానని అన్నారు, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 25 వ్యవస్థలను తీసుకువచ్చానని ఈ అవకాశాలను అందిపుచ్చుకుంటే ప్రతి మహిళ లక్షాధికారి అవుతుందన్నారు,, ఆడపడుచులపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని కట్టడి చేసేందుకు నారీశక్తి యాప్ ను నేడు తీసుకురావడం జరిగిందన్నారు, ఈ యాప్ ద్వారా కేవలం 5 నిమిషాలలోనే రక్షణ కల్పించడం జరుగుతుందని వివరించారు, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, దేశాన్ని బలమైన శక్తిగా మార్చేందుకు ప్రతి ఒక్కరు అధిక సంతానాన్ని కని బలమైన దేశంగా మార్చాలన్నారు, అధిక సంతానం కలిగిన ఉద్యోగ కుటుంబాలకు అన్ని రకాల రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం తొలితగా 1996లో మొక్క నాటింది శంకుస్థాపన చేసింది తానేనని పూర్తిచేసే బాధ్యత కూడా తనపై ఉందని అన్నారు, కొందరికి స్వార్థ పాలన కారణంగా ప్రాజెక్టు నిర్మాణం నిలిచిపోయిందని జగన్ ప్రభుత్వ తీరుపై విమర్శ చేశారు.

వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశ ప్రాంతా మైన మార్కాపురాన్నిజిల్లా కేంద్రంగా మారుస్తానని, విద్యాపరంగా ఆరోగ్యపరంగా అభివృద్ధి పరంగా మార్కాపురాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతానన్నారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో కట్టుబడి ఉన్నానన్నారు, నా ఆలోచన నా ఆవేదన మహిళా సాధికారత పైనేనని, పేర్కొన్నారు, కట్టెల పొయ్యి నుండి విముక్తి కల్పించేందుకు దీపం పథకాన్ని తీసుకువచ్చానని ఆ తరువాత, దీపం 2 కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను ఆడపడుచులకు ఉచితంగా అందిస్తున్నానన్నారు, మహిళలకు అన్ని రకాల ప్రోత్సాహం అందించేది ఒక్క తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం పార్టీ హయాంలోని మహిళా కండక్టర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అవసరమైతే ఆడపడుచులు ముందుకు వస్తే మహిళా డ్రైవర్లను కూడా ఏర్పాటు చేస్తానన్నారు, వర్క్ ఫ్రం హోం కింద చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, రాపిడో వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మోటార్ బైకులు ఈ ఆటోలను మహిళలకు అందజేశామన్నారు,,, ఆడపడుచులపై జరుగుతున్న అఘాయిత్యాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు, ఎవరైనా ఆడపడుచులపై చెయ్యి వేయాలన్న, దురుసుగా వ్యవహరించాలన్న వెన్నులో వణుకు పుట్టేలా చట్టాలను తీసుకువచ్చామన్నారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మహిళల భద్రతకే రూపొందించిన శక్తి యాప్ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు,



# ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల గృహలబ్ధిదారులకు అదనంగా ఆర్థిక సాయం

## - గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఎంఎవై 1.0లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు చెందిన గృహ లబ్ధిదారులకు అదనంగా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. రూ.లక్ష వరకు ఆర్థిక సాయం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా 2029 నాటికి రాష్ట్రంలో అందరికీ ఇంటి సదుపాయం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణంలో జరిగిన అవకతవకలు, నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణకు సర్కారు ఆదేశించిందని, రిపోర్టు రాగానే బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణ శాఖపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ జూన్ నాటికి ఐదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తామని, పిఎంఎవై 1.0లో టిడ్కో సహా మొత్తం 7.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు.. సగం పూర్తయిన ఇళ్లను పిఎంఎవై 2.0లో చేరుస్తాం. 2.0లో ఒక్కో ఇంటికి కేంద్రం లక్ష, రాష్ట్రం లక్షన్నర ఇస్తుంది.

ఉపాధి హామీ, ఎస్‌హెచ్‌జి రుణాలు అదనంగా అందుతాయి. ఇప్పటికే పూర్తయిన ఇళ్లకు బిల్లులు చెల్లించాలి. బడ్జెట్ నియంత్రణల వలన ఇవ్వలేకపోయాం.

త్వరలోనే చెల్లిస్తాం. జర్నలిస్టులకు గృహ వసతి అంశం సిఎం దృష్టిలో ఉంది. అల్పాదాయ వర్గాలకు మల్లే ఎంఐజి, ఎల్ఐజి, కేంద్ర పథకాలను లింక్ చేసే ఆలోచన చేస్తున్నాం అని తెలిపారు.

# వాల్తేరు రైల్వే డివిజన్‌లో నాలుగు సెలెక్షన్స్ రద్దు

**గుంతకల్లు రైల్వే,మార్చి 8,ప్రభాతవార్త** రైల్వే బోర్డు ఆదేశాల మేరకు తూర్పు తీర రైల్వే జోన్ వాల్తేరు డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న డిపార్ట్‌మెంటల్ పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియను రద్దు చేసినట్లు సంబంధిత రైల్వే వర్గాలు తెలిపాయి. వాల్తేరు రైల్వే డివిజన్‌లో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ కాంపిటేటీవ్ ఎగ్జామినేషన్(ఎల్‌డిసిఇ) కోటాలో జూనియర్ క్లార్క్ కమ్ టైపిస్ట్ 16 2/3 పోస్టులకు, ఇంగ్లీష్ జూనియర్ స్టేనోగ్రాఫర్ 25శాతం, ఆఫీస్ సూపరింటెండెంట్ 20శాతం కోటాలతో పాటు 50శాతం స్టాఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్(డిపిక్యూ) పోస్టులకు పదోన్నతులు నిర్వహించవలసి ఉంది. అయితే ఇటీవల కొన్ని రైల్వే జోన్‌లు, డివిజన్‌లలో రైల్వే డిపార్ట్‌మెంటల్ నియామకాలలో వెలుగులోకి వస్తున్న అక్రమాలను అరికట్టేందుకు రైల్వే బోర్డు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 4వ తేదీలోపు పెండింగ్‌లోని తుది నిర్ణయానికి నోచుకోని అనుమతించని గ్రూప్-సి లోపు ఎల్‌డిసిఇ/జిడిసిఇ కోటాల డిపార్ట్‌మెంట్ సెలెక్షన్స్ రద్దు చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వాల్తేరు డివిజన్ ఈ మేరకు పై సెలెక్షన్స్‌లను రద్దు చేసింది. ఇదిలా ఉండగా కొన్ని రైల్వే డివిజన్‌లు, జోన్‌లు ఈ నెల 4కంటే ముందే పదోన్నతులు, నియామకాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసినట్లు తేదీలతో ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

# విజయవాడ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు రూ27.48 కోట్ల నిధులు కేటాయించండి

## - యువజన క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడ శాఖ మంత్రి మంసుఖ్ మాండవీయని రాష్ట్ర రవాణా,స్పోర్ట్సు మినిష్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లోని కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి మాంసుఖ్ మండవీయా సారథ్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చింతన్ శివిర్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరించడం జరిగిందన్నారు., ఇటీవల విశాఖలో దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ కోసం కేంద్ర ప్రభుత్వం 200 ఎకరాలు కేటాయించినందుకు కేంద్రమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడాకారులకు, క్రీడా రంగానికి కేంద్ర మంత్రివర్యులు మాంసుఖ్ మండవీయా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడలలో సుపరిపాలన, క్రీడల అభివృద్ధి క్రీడా మౌలిక సదుపాయాలు కార్పొరేట్‌లతో భాగస్వామ్యం వంటి అంశాలతో ముందుకు సాగుతుందని తెలిపారు ఖేలో ఇండియా పథకం ద్వారా పలు ప్రాజెక్టకు క్రీడా మౌలిక సదుపాయాలు కల్పనకోసం నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభ్యర్దించారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి రూ.42.62 కోట్ల ప్రాజెక్టు సహకారం అందించాలని కేంద్ర మంత్రికి మంత్రి ప్రతిపాదన అందజేసారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కోరారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు 27.48 నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంసుఖ్ మాండవీయని మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.



క్రీడా మంత్రి మంసుఖ్ మాండవీయని సత్కరిస్తున్న రాష్ట్ర రవాణా,స్పోర్ట్సు మినిష్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# ఇది నవమోసాల కూటమి ప్రభుత్వం

## వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయం మహిళా దినోత్సవంలో మాజీ మంత్రి రోజా




అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి రోజా, వరుదు కల్యాణి

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లో నవమోసాలను పరిచయం చేసిందని మాజీ మంత్రి ఆర్కేరోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. శనివారం వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా నేతలు భారీ కేక్ కోశారు. అనంతరం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో కలిసి మాజీ మంత్రి ఆర్కేరోజా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆకర్షణీయమైన హామీలతో మహిళలను నమ్మించి, అధికారంలోకి రాగానే పథకాల అమలులో వారికి మొండిచేయి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పాలనలోనే మహిళలు నిజమైన సాధికారితను అందుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలు నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకోలేని స్థితిలో ఉన్నారు. వైయస్ జగన్ పాలనలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు నిలదొక్కుకునే విధంగా వ్యవహరించారు. ఒక అన్నగా, తమ్ముడిగా, తండ్రిగా అందరి గుండెల్లో గుడి కట్టుకున్నారు. గత అయిదేళ్ళు మహిళలను మహరాణులుగా చూసుకున్నారు. ప్రతి పథకాన్ని మహిళ పేరుమీద ఇచ్చి ఆ ఇంట్లో మహిళ గౌరవాన్ని పెంచడమే కాకుండా మగవారితో సమానమైన స్థానం కల్పించారు. ఇళ్ళ స్థలాలు, పక్కాగృహాలు, చేయూత, ఆసరా, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఇలా అన్ని మహిళల పేరు మీద ఇచ్చారు. ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందనే నమ్మకంతో ఆయన ముందుకు వెళ్ళారు. నూరుశాతం మహిళలు కూడా దానిని సద్వినియోగం చేసుకున్నారు. రాజకీయంగా యాభైశాతం నామినేటెడ్ పోస్ట్ లు మహిళలకు కల్పించి, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించారు. కూటమి పాలనలో భయం భయంగా బతుకుతున్నారు ఈ రోజు కూటమి పాలనలో మహిళలు భయం... భయంగా బతుకుతున్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారు. మహిళా భద్రత కోసం జగన్ గారు దిశయాప్, దిశా పోలీస్ స్టేషన్లు, మహిళా పోలీసులను తీసుకువచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరూ ఈ ప్రభుత్వం మహిళలకు మంచిని పంచేది కాదు...

ముంచే ప్రభుత్వం అని చెబుతున్నారు. ఇటీవల చంద్రబాబు ఒక సమావేశంలో నేరుగా, పరోక్షంగా గానూ వైయస్‌ఆర్ సీపీ వారికి ఏ పనీ చేయవద్దని చెప్పారు. కానీ కూటమ ప్రభుత్వానికి ఓట్లు వేసిన మహిళలకు కూడా వారు ఏ పనీ చేయడం లేదు. సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వం పచ్చ చానెల్స్ లో మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేసినట్లు ప్రచారం చేసుకుంటోంది.

# వైద్య, ఆరోగ్య సేవల్లో మహిళలు ముందంజ : మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య,ఆరోగ్య సేవలందించడంలో మహిళలు ముందంజలో ఉన్నారని ఏపీ హెల్త్‌మినిస్టర్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో సాంప్రదాయ లింగ వివక్షను అధిగమించి సామాజిక,ఆర్థిక అభివృద్ధికి చోదక శక్తిగా ఎదుగుతున్న నారీశక్తిఖి నా హృదయపూర్వక అభినందనలు,. శుభాకాంక్షలు అనిపేర్కొన్నారు. నేటి మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగానూ, కొన్ని విషయాల్లో మెరుగ్గానూ ఉన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఆరోగ్య సేవల్ని అందించడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వ రంగంలో వైద్య సేవల్ని అందించడంలో రాసి పరంగానూ, వాసి పరంగానూ మహిళలు కీలకపాత్ర వహిస్తు న్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో మహిళలు సింహభాగం బాధ్యతను పంచుకుంటున్నారు. వైద్య,ఆరోగ్య మంత్రిత్వ శాఖలోని 3 ప్రధాన విభాగాలకు నాయకత్వం వహించడంతో పాటు వారు సంఖ్యాపరంగా వైద్యులు మరియు దీలీబీవీలు, దీదిబీళీలు వంటి జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిలలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు, పారామెడికల్, నర్సింగ్ సేవలు వంటి కొన్ని పదవుల్లో పురుషులతో సమానంగా గానీ , ఎక్కువగా గానీ ఉన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో దాదాపు 50,000 మంది మహిళా వైద్యులు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, దిబీవీలు, తివిలీలు మరియు తిళీబీతిలు భాగస్వాములుగా ఉన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వరకూ నెలకొని ఉన్న లింగ వివక్షతను అధిగమించి వైద్య విద్యార్థులు మరియు వైద్యుల నియామకంలో మహిళలు పురుషుల కంటే ఎక్కువగా చేరుతున్నారు. ఈ మార్పు సమాజంలో మారుతున్న మహిళల పాత్రకు అద్దం పడుతోంది, ఇది శుభసూచకం. జనాభాలో దాదాపు 50 శాతం ఉన్న మహిళల సాధికారత కోసం కేంద్రంలో మరియు ఆంధ్రప్రదేశ్‌లోని విదీతి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. సమాజం యొక్క వేగవంతమైన అభివృద్ధి మరియు పరివర్తనకు వారి సాధికారత చాలా ముఖ్యమైనది కాబట్టి, మహిళలకు తగిన అవకాశం, వనరులలో వాటా అవసరం. ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, నారీశక్తి యొక్క విశిష్టతను గుర్తించి, అభినందిద్దాం.. ఈ సందర్భాన్ని ఘనంగా జరుపుకుందామన్నారు.





# మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటాయి - మాజీ సిఎం జగన్

## - అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జగన్

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్న నానుడి ఉందని అన్నారు. ఆ నానుడిని నమ్ముతూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మన ప్రభుత్వ కాలంలో మహిళల అభ్యున్నతి, సాధికారతకు పెద్దపీట వేస్తూ పాలన చేశామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించి, దాదాపు 32కు పైగా పథకాల ద్వారా వారికి భరోసా కల్పించామని, నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం కేటాయిస్తూ తొలిసారిగా చట్టం చేశామని వివరించారు. గిరిజన, దళిత మహిళలను డిప్యూటీ సీఎం, హోంమంత్రి లాంటి పెద్ద పదవులతో గౌరవించామని పేర్కొన్నారు. మహిళల భద్రత, రక్షణ కోసం దిశ వ్యవస్థను ప్రవేశపెట్టామని జగన్ పేర్కొన్నారు.

# బిఇడ్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో ముగ్గురు అరెస్ట్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీళ్లు ఒడిశా చెందిన ఏజెంట్లని, ఆ రాష్ట్ర విద్యార్థులకు ఏపీలోని కాలేజీల్లో అడ్మిషన్లు ఇప్పిస్తుంటారని పోలీసులు తెలిపారు. అలాగే పాస్ చేయించేందుకు క్వశ్చన్ పేపర్లను లీక్ చేస్తుంటారని గుర్తించారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విచారణ తర్వాత మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో బిఎడ్ ప్రశ్నా పత్రం లీకయింది. ఈ అంశంపై విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ప్రకటించారు. ఆ పరీక్షను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసారు. వీరు కాక ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు విశ్వవిద్యాలయంలో కొందరి సహకారంతో ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారంతో లింకులు కలిగివున్నట్లు సమాచారం.



# తిరుపతిలో పార్టీని బలోపేతం చేయండి

## - ఎంపి పురందేశ్వరి

**తిరుపతి,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో బిజెపినాయకులు, కార్యకర్తలు నూతన ఉత్తేజంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. జిల్లాకు నూతన అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ నియామకం తరువాత మహిళ దినోత్సవాన తిరుపతికి వచ్చిన ఆమెకు బిజెపి జిల్లా పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, జగదీశ్వర్ నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ప్రభాకర్ నాయుడు, లోక, రాజశేఖర్‌రెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, శాంతారెడ్డి తదితరులు ఆమెకు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు.

# రైల్వే టిటిఐ నిజాయితీకి జాతీయ పురస్కారం

**గుంతకల్లు రైల్వే,మార్చి 8,ప్రభాతవార్త** విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ నిజాయితీ, నిబద్ధతలతో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు జాతీయ రైల్వే జాతీయ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్రంలోని తిరుపతిలో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్(టిటిఐ)గా పనిచేస్తున్న యం రజితకు జాతీయ స్థాయి అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ, చాణిక్యపూరిలోని రైల్వే మ్యూజియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రైల్వే బోర్డు చైర్మన్, సిఇఒ సతీశ్‌కుమార్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం జాతీయ (కేంద్ర) స్థాయి అధ్యక్షురాలు రజితకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ట్రావెలింగ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్(టిటిఐ)గా పనిచేస్తున్న రజిత గత ఏడాది డిసెంబరు 22న కాచిగూడ నుంచి చిత్తూరు వెళ్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో నిజాయితీగా విధులు నిర్వహించారు.




రైల్వే జాతీయ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నుంచి పురస్కారాన్ని అందుకున్న టిటిఐ రజిత

# తిరుమల సమాచారం

## వేడుకుందామా.. వేడుకుందామా!

### సహస్రదీపాలంకారసేవలో శోభరాజు సంకీర్తన

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవానుడు శ్రీవేంకటేశ్వరస్వామిపై తన గాత్రంతో భక్తిసంకీర్తనలు ఆలపించి భక్తులను మైమరిపించే ప్రముఖగాయని శోభారాజు శనివారం సాయంత్రం తిరుమలలో సంకీర్తనలు ఆలపించారు. ప్రతినెలా రెండవశనివారం సాయంత్రం స్వామివారి సహస్ర దీపాలంకార సేవలో నాదనీరాజనం వేదికపై ఆమె పాల్గొని తన గాత్రంతో శ్రీవారిని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. బ్రహ్మ కడిగిన పాదముతో ఆరంభమైన సంకీర్తనలు వేడుకుందామా కీర్తనలతో శోభారాజు బృందం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. అనంతరం టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలుతో సత్కరించారు.



## మొదటిఘాట్‌లో గజరాజులు!

### - వెదురు పొదల కోసమే వస్తున్నట్లు అటవీ అధికారుల సమాచారం

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో ఏడోమైలు వద్ద గజరాజులు గుంపు బీభత్సం సృష్టించాయి. గత రెండురోజులుగా మొదటి ఘాట్‌లో ఏడోమైలు, ఏనుగుల ఆర్చి ప్రాంతాల్లో గజరాజులు గుంపుగా రోడ్డును దాటడం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్, అటవీఅధికారులు హెచ్చరి స్తున్నారు. వేసవిప్రారంభానికి ముందే శేషాచలం అడవిలో తిరుమల ఘాట్‌లో ఏనుగులగుంపు వెదురుపొదలపై దాడి చేస్తున్నాయి. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీ అధికారుల సమాచారం. శుక్రవారం రాత్రి కూడా ఏనుగుల గుంపు ఘాట్‌లో రోడ్డును దాటాయి. అప్పటికే భక్తులు భద్రత సిబ్బంది, అటవీసిబ్బందికి సమాచారాన్ని ఇవ్వడంతో పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అడవిలోఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధంవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి ., మొదటి ఘాట్‌లోకి వచ్చేస్తుంటాయి. గత ఏడాది ఏనుగులు ఏకంగా మొదటిఘాట్‌లో రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేశాయి.

తాజాగా మళ్ళీ వేసవికాలం ఆరంభానికి ముందే తిరుమల అడవిలో ఏనుగుల గుంపు రావడంతో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం 6గంటల తరువాత ద్విచక్రవాహనాల్లో, వాహ నాల్లో ఒంటరిగా వెళ్ళరాదని హెచ్చరించారు.

## తెప్పోత్సవాలకు పుష్కరిణి సిద్ధం!

### - నేటి నుండి మలయప్పకు ఉత్సవాలు

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు తెప్ప సర్వాంగ సుందరంగా తయారైంది. ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి సిద్దమైంది. ఆదివారం సాయంత్రం నుండి 13వతేదీ వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. నేడు రేపు రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.



# శ్రీసిటీ పరిశ్రమల్లో మహిళా ఉద్యోగులదే పైచేయి

## - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
## - వేడుకల్లో పాల్గొన్న షార్ మహిళా శాస్త్రవేత్తలు



అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ప్రసంగిస్తున్న మహిళా ప్రముఖులు

**తడ, మార్చి 8 ప్రభాతవార్త** శ్రీసిటీ పారిశ్రామికవాడలో మహిళా కార్మికులదే పైచేయిగా ఉందని, అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు పారిశ్రామికరంగంలోను ఎంతో అభివృద్ధి చెందుతున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శ్రీసిటీ మరియు అక్కడి పరిశ్రమల ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో పనిచేసే మహిళా శాస్త్రవేత్తలు పలువురు పాల్గొన్నారు. శ్రీసిటీ మహిళా ఉద్యోగులు, కొన్ని పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని 'యాక్షన్‌ను వేగవంతం చేయండి' అనే నినాదంతో జరుపుకుంటున్నారని, ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలన్న లక్ష్య సాధనకు ఈ నినాదం ప్రధాన ఉద్దేశంగా ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యకలాపాలను గుర్తించి వాటి అమలుకు మద్దతివ్వడంతో పాటు లక్ష్య సాధనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకలను మమత సన్నారెడ్డి ప్రారంభించారు. తిరుపతి ఎస్పీ బిహెచ్ విమలకుమారి, షార్ సీనియర్ శాస్త్రవేత్త వి.లత, శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్‌ఆర్) నిరీషా సన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శ్రీసిటీ విజయంలో మహిళా ఉద్యోగుల కీలక పాత్రను వీరు ప్రస్తావించారు. శ్రీసిటీలోని బలమైన మహిళా శ్రామిక శక్తి సమాన అవకాశాలతో ప్రగతి దిశగా పయనిస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీసిటీ లింగ వైవిధ్యానికి చక్కని నమూనా అనే అంశంపై పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా సమగ్రమైన వివరణ ఇచ్చారు. పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమల్లో మహిళలు పనిచేస్తున్న దృశ్యాలు, ఉద్యోగుల్లో మహిళల శాతం, వారి జీత భత్యాలు వంటివి ఈ ప్రదర్శనలో వివరించారు.

నీటిని ఎక్కడికక్కడ ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచితే నది జలాల వాడకం తగ్గిపోతుంది. దేశవ్యాప్తంగా పెద్దప్రాజెక్టులు కట్టాలి. ఎన్నికల వ్యయాలు కోసం నిధులు పోగుచేసుకోవాలనే రాజకీయ నాయకుల ఆ కాంక్షతో జలవివాదాలు పెరుగుతున్నాయి. దేశంలో బనకచర్ల ప్రాజెక్టుతో పాటు మరో ఏడువివాదస్పద అంతరాష్ట్ర ప్రాజెక్టులు ఉన్నాయి. కావేరినదిపై తమిళనాడులో హొగెనక్కల్, పెరియార్ నదిపై కేరళలో ముళ్ళపెరియార్, పోలార్‌నదిపై తమిళనాడులో పోలార్‌ప్రాజెక్టు, వంశధారపై ఆంధ్రప్రదేశ్‌లో వంశధారప్రాజెక్టు, గోదావరిపై మహారాష్ట్రలో బాబ్లీప్రాజెక్టు, తుంగభద్రపై కర్ణాటకలో తుంగభద్రప్రాజెక్టు, కృష్ణా నదిపై కర్ణాటకలో ఆలమట్టి వంటివి వివాస్పదమైన ప్రాజెక్టులున్నాయి. 1969లో మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒడిశా, మధ్యప్రదేశ్‌ల మధ్య జలవివాదం పరిష్కారం కోసం గోదావరి నదిజలాల వివాదట్రిబ్యునల్ బచావత్ చైర్మన్‌గా ఏర్పాటుచేశారు. 1969లోనే మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా కృష్ణా జలవివాదల పరిష్కారం కోసం 'కృష్ణా ట్రిబ్యునల్ బచావత్ అధ్యక్షతన వేశారు. 1969లో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మధ్య నీటివివాదం కోసం నర్మదా జలాల వివాదాలట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. 1986లో రావి, బియాస్ జలవివాదల ట్రిబ్యునల్ ఏర్పాటుచేశారు. రాజస్థాన్, హరియాణా, పంజాబ్ మధ్యనీటి వివాదంపరిష్కారం చేయడానికి వేశారు. 1990 లో కావేరి జలవివాదల ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. 2004లో బ్రిజేష్‌కుమార్ చైర్మన్‌గా కెడబ్ల్యు డిటి-2 వేశారు. ఇందులో కొత్తగా తెలంగాణ రాష్ట్రం చేర్చినారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఉంది. తాజాగా తెలంగాణ రాష్ట్రం ఎపి రీ ఆర్గనైజషన్ చట్టం సెక్షన్ 89 ప్రకారం కాకుండా నదిజలాల చట్టం 1956 సెక్షన్3 ప్రకారం నీటి వాటాలు తేల్చాలని ఒత్తిడి చేస్తుండటంతో సాగదీత మొదలైంది.

# జలవివాదంలో ఓటు బ్యాంకు 'రాజకీయం'!

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'బీళ్లు నింపే నీళ్ళున్న సముద్రన పడిపోయే శాపం తన కెందనని- బరువై దయకరువై తను వెలియై ఇక బలియై -ఉప్పు సాగరాలలోకి వెళ్లలేక వెక్కివెక్కి పడుతున్నది ఆ అలల అలజడి ఆ తడి ఆరని కంటితడి కనపడలేదా వినపడలేదా' సుద్దాల అశోక్ తేజ నదిలో పరకాయ ప్రవేశించి వేసినప్రశ్నను, ప్రజలు అందిపుచ్చుకొని జలవివాదాలు పరిష్కరించే ట్రిబ్యునల్స్‌కు, కేంద్రప్రభుత్వానికి ప్రశ్నవేసి నిలదీయాలి. నైరుతి రుతుపవనాలు తగ్గినప్పుడల్లా దేశంలో జలవివాదాలు రాష్ట్రాల మధ్య తలెత్తుతోన్నది. భారతదేశంలోని నదుల్లో 85శాతం అంతరాష్ట్ర విభాగానికి చెందిన నదులు ఉన్నాయి. ఆ నదీజలాల పంపకంపై అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. రాజకీయనాయకులు వాటిని ఓటు బ్యాంకు రాజకీయాలుగా మలుచుకొని లబ్ధిపొందుతున్నారు. జలవివాదాల ట్రిబ్యునళ్ల విచారణలు సుదీర్ఘకాలం సాగుతుండటంతో వివాదాల పరిష్కారం తీవ్ర జాప్యం జరుగుతోంది. అంతరాష్ట్ర నదిజలాల సమస్యలు మనదేశ సమాఖ్య విధానానికి ప్రతిబంధకంగా మారుతోన్నది. దక్షిణ భారతదేశంలో గోదావరి, కృష్ణా,కావేరినదులు నిత్యం వివాదాలకు కేంద్రబిందువులు మారినాయి. ఉత్తరాదిన రావి బియాస్,నర్మదా వివాదాలపై ట్రిబ్యునల్ దృష్టి సారించాయి. తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ వివాదం తరుచుగా తలెత్తుతుంది. కావేరి జలవివాదం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల మధ్య కావేరినది నీటి వనరుల పంపిణీపై చాలా కాలంగా కొనసాగుతున్న వివాదం. కావేరి నది దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, తమిళనాడు, కేరళ,పుదుచ్చేరి రాష్ట్రాల గుండా ప్రవహించే ఒక ప్రధాన నది. ఇది ఈరాష్ట్రాల ప్రజలకు జీవనాడి, తాగునీరు, సాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి నీటిని అందిస్తుంది. 2023లో కావేరి జలవివాదం తలెత్తడంతో తమిళనాడు సుప్రీంకోర్టును ఆశ్రయించి, తమ పంటలకు మద్దతుగా ప్రతి రోజూ సెకనుకు 24,000 క్యూసెక్కుల కావేరీ నీటిని విడుదల చేయాలని కర్ణాటకను కోరింది. దీనికి ప్రతిస్పందనగా, కోర్టు కర్ణాటకను 15 రోజుల పాటు తమిళనాడుకు 10,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. ఆ రెండు రాష్ట్రాలు ఎవరికి వారు కావేరి నది నీటిలో ఎక్కువవాటాను డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. తరచుగా నిరసనలు,హింసకు దారి తీసింది. ఈ వివాదంపై లోతైన అధ్యయనం ఎక్కడ ఉంది. కృష్ణానది జలాల ట్రిబ్యునల్ తీర్పుప్రకారం కర్ణాటక ప్రభుత్వం లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ ఎత్తును 519 మీటర్ల నుంచి 524.26 మీటర్లకు పెంచి ఎగువ కృష్ణా-3లో ఎక్కువ నీటిని వినియోగించుకోవాలనే ప్రతిపాదన ఉమ్మడిఆంధ్రప్రదేశ్ పాలకులు తీవ్రంగా వ్యతిరేకించారు. కృష్ణానది జలాల పంపిణీ కోసం బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి ముగియడంతో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్‌లకు నీటిని పంపిణీచేస్తూ అవార్డు ప్రకటించింది. గోదావరి జలాల వివాదం పరిష్కారం కోసం 1962లో కేంద్రంకు అభ్యర్థనలు వెళ్లాయి. దేశంలోనే తొలి అంతరాష్ట్ర జలవివాదాల ట్రిబ్యునల్‌ను 1969లో ఆర్‌ఎస్‌బచావత్ అధ్యక్షతన కృష్ణాజలాల వివాదాల పరిష్కారంకు ఏర్పాటుచేశారు. కర్ణాటక, మహారాష్ట్రా, ఆంధ్రప్రదేశ్ దీని పరిధిలోని రాష్ట్రాలు ఉన్నాయి. 1973లో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకటించారు. కావేరి జల వివాదంలో 1990లో ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తే2007లో తుదితీర్పు వచ్చింది. గోదావరి నదికి సంబంధించిన అంతర్‌రాష్ట్ర జల వివాదాల తీర్పు కోసం జస్టిస్ బచావత్ నేతృత్వంలోని గోదావరి జలవివాదాల ట్రిబ్యునల్‌ను ప్రభుత్వం ఏప్రిల్ 1969లో ఏర్పాటుచేసింది. తీర్పు ప్రక్రియలు కొనసాగుతున్నపుడే మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక మధ్య 1975 సంవత్సరంలో అనేక అంతర్‌రాష్ట్ర ఒప్పందాలు కుదిరాయి. తదనంతరం,1978-79 సంవత్సరంలో నీటిపారుదల ప్రాజెక్టుల సంఖ్యకు సంబంధించి పార్టీ రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక త్రైపాక్షిక ఒప్పందాలు కూడా జరిగాయి. ట్రిబ్యునల్ ఈ ఒప్పందాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంది. గోదావరి పరివాహక రాష్ట్రాల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని వాటిని తుది అవార్డులో చేర్చింది. మహారాష్ట్ర పైథాన్‌వరకు గోదావరిలో ప్రవాహాన్ని ఉపయోగించుకోవచ్చు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైథాన్ దిగువన ఉన్న గోదావరి ప్రవాహాలను ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా, ద్వైపాక్షిక ఒప్పందాలు గోదావరి ఉపనదుల నీటిని పంచుకోవడానికి కూడా అనుమతిస్తాయి. ఈ ఒప్పందం ఇంచంపల్లి, పోలవరం వంటి అంతరాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చేవిధంగా ట్రిబ్యునల్ 1980జూలైలో తనఅవార్డును ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు ఒప్పందం ప్రకారం పోలవరం ప్రాజెక్టు నుండి 80 టిఎంసి గోదావరి నీటిని విజయవాడ ఆనకట్ట ఎగువన ఉన్న కృష్ణానదికి మళ్లించవచ్చు. ఈ విధంగా కృష్ణాలో మళ్లించబడే నీటిని ఈక్రింది విధంగా పంచుకుంటారు. ఆంధ్రప్రదేశ్ 45 టిఎంసి కర్ణాటక, మహా రాష్ట్ర 35 టిఎంసి ఇంచంపల్లి బహుళార్థ సాధక ప్రాజెక్టు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి వెంచర్‌గా ఉంటుంది. ఇది త్రైపాక్షిక అంతర్ రాష్ట్ర నియంత్రణ బోర్డు ఆదేశాల ప్రకారం అమలు చేయబడటంతో పాటు నిర్వహించబడుతుందని గోదావరి నదిపై ట్రిబ్యునల్ దిశ నిర్దేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిడబ్లుసికి ఏ మాత్రం తెలుపకుండానే మహారాష్ట్ర గైక్వార్డ్ ప్రాజెక్టు నుంచి బాబ్లీ వరకు లెక్కకు మిక్కిలి ప్రాజెక్టులు గోదావరిపై నిర్మించి సుమారు 300 టిఎంసిల నీరును చెరబట్టడంతో వివాదం చెలరేగింది. ఎస్సారెస్పి శిఖంలోనే బాబ్లీ ప్రాజెక్టును నిర్మించడంతో ఉమ్మడి ఎపికి మహారాష్ట్రకు మధ్యయుద్ధమే నడిచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుఅనంతరం మహారాష్ట్రతో సయోధ్య కోసం తెలంగాణ యత్నించినా తుమ్మడిహట్టివద్ద ఎత్తు తగ్గించుకొని ప్రాణహితపై రిజర్వాయర్ నిర్మించుకోవాలని మహారాష్ట్ర షరత్తు విధించింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు నదీజలాల వివాదాలు వేదికలుగా మారుతున్నాయి. నీటి వివాదాలు పరిష్కారంకు పటిష్టమైన పారదర్శకమైన విధానంతో పాటు సమాఖ్య స్ఫూర్తితో విశాల దృక్పథంతో ముందుకు పోవాలి. కర్ణాటకలో కేంద్రంలో ఒకే పార్టీ పాలన ఉన్నప్పుడు తమిళనాడు ఇబ్బందిపెట్టేలా చర్యలు తీసుకోవడం. ఒకవేళ కర్ణాటకలో ఒక పార్టీ, కేంద్రంలో ఒక పార్టీ ఉన్నప్పుడు అదే కావేరి వివాదంను మరోకోణంలో చూడటం మానకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్ తీర్పులలో పారదర్శకత పెంచాల్సిన అవసరంఉంది. రాష్ట్రాలు అన్యాయం జరిగిందని ఆర్టికల్ 136, ఆర్టికల్32, ఆర్టికల్21 అనుసరించి చీటికిమాటికి సుప్రీంకోర్టునుఆశ్రయిస్తున్నారు. నీళ్లకు రాజ కీయాలకు బంధం పెరుగుతుండటంతో భారత దేశంలో రాష్ట్రాలమధ్య యుద్ధ వాతావరణం నెలకొంటున్నది. ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీజనరల్ బైత్రోస్ ఘలి చేసిన హెచ్చరికలు మన పాలకులు పరిగణలోకి తీసుకొని అంతరాష్ట్ర నదీజాలల పరిష్కారంకు ఒకే శాశ్వత ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సి ఉంది. వివాదాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. కేంద్రం ఒక్కటి కూడా ఈ వివాదాన్ని పరిష్కరించలేదు. ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం నదిజలాలవరదలను ఖచ్చితంగా అంచనావేసి ప్రాంతీయంగా ఉండే అవసరాలనుతీర్చడానికి పెద్దమనస్సుతో వ్యవహరించాలి. నదీజలాల సమస్య పెరిగిపెరిగి జాతీయసమస్యగా మారే అవకాశం ఉంది. కృష్ణానది నుంచి సముద్రంలో వృధాగా కలిసేనీటిని బనకచర్లద్వారా కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు తరలిస్తామని చంద్రబాబు 200టిఎంసి ప్రాజెక్టును ప్రతిపాదించడంతో తెలంగాణ వ్యతిరేకించింది. అంతరాష్ట్ర నదిపై ఒక రాష్ట్రం ప్రాజెక్టు నిర్మించి, అభివృద్ది చేయడంవల్లే నది పరివాహకంలో ఉన్న ఇతర రాష్ట్రాలు తమ ప్రయోజనాలకు భంగం కలుగుతుందనే భావనతో వివాదంకు ఆజ్యం పోస్తున్నాయి. కేంద్రం కూడా నదీ జలాల చట్టం 1956ద్వారా పరిష్కారం కోసం చొరవచూపడం లేదు. అంతరాష్ట్ర నదిజలాల చట్టం 2019అనేక సవరణలలో అదే సంవత్సరం జులై 25 చట్టసభల్లో పెట్టినది నది వివాదాల పరిష్కారంకు దోహదం చేసేలా ఉన్నప్పటికి ఆయా రాష్ట్రా మధ్య ఒప్పందాలు, పరిష్కారాలను చేయడానికి సవరణలు ఇంకా ఇందులో చేయాల్సినవి ఉన్నవి. ●

ఉత్తరప్రదేశ్

# 'మాయా' వైరాగ్యం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకప్పుడు దేశ రాజకీయాలలో ఓ వెలుగు వెలిగిన బిఎస్‌పి అధినేత్రి మాయావతి రానురాను మరింత చీకటివైపు పయనిస్తున్నారా? ఆమె ఇటీవల తీసుకొన్న కొన్ని నిర్ణయాలు, చేసిన ప్రకటనలు అదే సందేహాన్ని కలిగిస్తున్నాయి. రాజకీయ పవనాలు దిశ మార్చుకొని సాగుతుండగా, ఆమె ఆవాలు వైపు పయనించలేకపోతున్నారో! లేక పయనించడానికి సుముఖంగా లేరో చెప్పలేం కానీ ఆమె పూర్తిగా వెనుకబడిపోయారని మాత్రం చెప్పగలం. ముఖ్యంగా 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత మోడీ ప్రభంజనం మొదలైన తర్వాత దేశంలోని చాలామంది 'నం-1' రాజకీయ నేతల భవిష్యత్తు కూడా మారిపోయింది. కొంత మంది పూర్తిగా వెనక్కి వాలగా, కొందరు పడుతూ, లేస్తూ ఏదో ఒక అధికారం పట్టుకొని వేలాడుతున్నారు. మొదటి వర్గంలో మాయావతి ముఖ్యురాలైతే, రెండోవర్గంలో ప్రధానంగా నితీశ్ కుమార్‌ను చెప్పుకోవచ్చు. ఎట్టి పరిస్థితులోనూ రాజీపడకుండా, నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలివ్వకుండా నడుస్తున్నందువల్లనే మాయావతి వెనుకబడ్డారనే అభిప్రాయంకూడా చాలామందిలో ఉంది. గతవారం ఆమె తీసుకొన్న కొన్ని నిర్ణయాలు కూడా ఆకోవకు చెందినవే. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను అన్ని కీలక పదవులనుంచి తొలగించడమేకాక, మరుసటి రోజునే ఆయనను పార్టీ నుంచి కూడా బహిష్కరించారు. ఈ చర్య పార్టీలో ప్రకంపనలు పుట్టిస్తోంది. గతఆదివారం (2,మార్చి) లక్నోలో జరిగిన పార్టీజాతీయ స్థాయి సమానశంలో ఆమె మరికొన్ని సంచలన నిర్ణయాలు కూడా తీసుకొన్నారు. తాను బతికి ఉన్నంత కాలం వారసునిగా ఇక ఎవరి పేరును ప్రకటించబోనని కూడా స్పష్టం చేశారు. తన సోదరుడు ఆనంద్ కుమార్, రామ్‌జీ గౌతమ్ ఇకపార్టీ జాతీయ సమన్వయకర్తలుగా ఉంటారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల ఆరోపణపై ఆకాష్‌మామ అశోక్ సిద్ధార్థను గతనెలలో ఇదేవిధంగా బిఎస్‌పి నుంచి బహిష్కరించారు. అప్పుడే అందరికి అనుమానం కలిగింది. ఇంకా ఏదో జరగబోతోందని, గతంలో తనకు అత్యంత విశ్వాసపాత్రునిగా ప్రకటించి, తనవారసుడు అతడే అని చెప్పి ఆకాష్ ఆనంద్‌కు చాలా పెద్దపీటవేసిన మాయావతి ఇప్పుడు హఠాత్తుగా అతడిని పీటపై నుంచి తోసేయడానికి కారణం ఏమై ఉంటుందనే ఆలోచనలో పార్టీకార్యకర్తలు సతమతమవుతున్నారు. 2023లో మాయావతి తనవారసుడిగా 30యేళ్ల ఆకాష్‌ను ప్రకటించారు. కొద్దికాలంలోనే అతడిపై అనేకానేక ఆరోపణలు రావడంతో ఆహోదానుంచి ఆకాష్‌ను తొలగించి గతసంవత్సరం తిరిగి నియమించారు. ఇప్పుడు మళ్లీ తొలగించడమేగాక పార్టీ నుండి కూడా బహిష్కరించారు. అయితే ఇక్కడే కథ కొత్తమలుపు తిరిగింది. మాయావతి తర్వాత ఆకాషే అధినాయకుడని ప్రచారం జరుగుతున్న సమయంలో అతడిని తొలగించి భవిష్యత్తులో తన వారసునిగా ఎవరినీ ప్రకటించబోనని మాయావతి అనడంలో పార్టీలోని మిగిలిన నేతలు, కార్యకర్తలు ఇప్పుడు అయోమయంలో పడ్డారు.



మాయావతి

ఇండియాకు కాబోయే 'దళిత పిఎం'గా ఆమె విషయంలో గతంలో బాగాప్రచారం జరిగింది. దేశంలో మహిళలు ముఖ్యమంత్రులై, ప్రధాని పీఠంవైపు పరుగులు పెట్టిన వారిలో ఆమె కూడా ఒకరు. మరో ఇద్దరు జయలలిత, మమతాబెనర్జీ. ఈ ముగ్గురికి ఏదోవిధంగా పిఎం కావాలనే కాంక్ష బలంగాఉండేది. (మమతకు ఇప్పటికీ ఉంది) మాయావతి చాలా దగ్గరగా వెళ్లారు. కానీ పీఠాన్ని చేరలేకపోయారు. జయలలిత జాతీయస్థాయికి ఎదగడానికి ఎనలేనికృషి చేసినా ముఖ్యమంత్రిగానే తనువు చాలించారు. మోడీ పవనాలు బలహీనపడితే ఎలాగైనా పిఎం పదవి అధిష్టించాలనే తపనతో మమతా బెనర్జీ కనిపిస్తున్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆమె కదలికలన్నీ ఆ దిశలోనే సాగుతున్నాయి. 1984లో కాన్షీరాం బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి)ని స్థాపించిన తర్వాత దళితులు, ఇతర వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చేయి అందిస్తూపార్టీని ఉన్నతస్థితికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు రాజకీయ వారసత్వంలో ఉన్నత స్థాయికి చేరుకోవడాన్ని వ్యతిరేకిస్తూ స్కూలు టీచర్‌గా ఉన్న మాయావతికి ఆ అరుదైన అవకాశంకల్పించారు. ఫైర్‌బ్రాండ్ నాయకురాలిగా రాజకీయాల్లో ప్రారంభంలోనే సంచలనం సృష్టించిన ఆమె నాలుగుసార్లు ముఖ్యమంత్రి పీఠం అధిష్టించారు. ఆమె అధికారంలో ఉన్నకాలం కూడా ఓ సంచలనమే. ప్రశంసలు, విమర్శలు కూడా ఎక్కువేవచ్చాయి. అధికారంలో ఉన్నప్పుడే వారసుని ఎంచుకొని బహిరంగంగానే ప్రకటించడమేగాక, తన ఆత్మకథలోకూడా అతడి గురించిచాలా సానుకూల అభిప్రాయాలు ప్రకటించారు. 2019 జూన్‌లో ఆకాష్‌ను బిఎస్‌పి జాతీయ సమన్వయ కర్తగా నియమించి తన తర్వాత అతడే 'ఉత్తరాధిపతి' అన్నట్లు ప్రకటనలు చేశారు. అయితే అప్పట్లోనే ఆకాష్‌కు వ్యతిరేకంగా కూడా పార్టీలో చాలామంది మాట్లాడారు. పార్టీలో ఎందరో సమర్థులైన నేతలు, కాన్షీరాం అనుచరులుండగా రాజకీయ ఓనమాలు పూర్తిగా ఎరుగని కుర్రాడికి వారసత్వబాధ్యతలు అప్పగించడమేమిటని బాహాటంగానే చాలామంది ప్రశ్నించారు. అయితే మాయావతి ఒకనిర్ణయం తీసుకొంటే అది మళ్లీ మారదు గనుక, ఎవరేమనుకున్నా అతడే తన వారసుడని చాలా సందర్భాలలో ఆమెనొక్కిచెప్పారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు హఠాత్తుగా తొలగించిపార్టీతో ఇక ఎలాంటి సంబంధం లేకుండా బహిష్కరించారు. దీనివెనుక ప్రధానకారణం ఇటీవలపార్టీ నిధులలో చాలా గోల్‌మాల్ జరగడమేనని చెప్పుకొంటున్నారు. అతడి బహిష్కరణ ప్రభావం యువ కేడర్‌పై ఎక్కువే పడవచ్చు. 2007లో 30.43 శాతంగా ఉన్న బిఎస్పీ ఓట్లశాతం2024లోక్‌సభ ఎన్నికల నాటికి 9.39శాతానికి పడిపోయిందంటే పార్టీ ఎంత త్వరగా ఉనికిని కోల్పోతున్నదో అర్థమవుతుంది. ఇంకా మాయావతి పోస్టర్లు వేసి విజయం సాధించే స్థితిలో బిఎస్పీ లేదు గనుక వారసుని ఎంపికవిషయంలో ఆమె సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం. మాయావతి దగ్గరే బిఎస్పీ ఆగిపోకూడదు కదా! ●

అమెరికా

# గవర్నర్ రేసులో కమల

**గన్ని మోహన్**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి రిపబ్లికన్ అభ్యర్థిగా గెలిచిన డొనాల్డ్‌ట్రంప్‌కు అడుగడుగునా గట్టి పోటీ ఇచ్చిన మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కొంతకాలం మౌనంగానే ఉండిపోయారు. ఇప్పుడు మళ్లీక్రియాశీలక రాజకీయాల్లోకి రావాలన్న నిర్ణయానికి వచ్చినట్లు ఇటీవలి కాలంలో ఆమె పాల్గొంటున్న కార్యక్రమాలు ఇందుకు ఊతంఇస్తున్నాయి. డెమొక్రాట్ల తరపున గెలిచి జోబైడెన్ హయాంలో అమెరికా ఉపాధ్యక్షురాలిగా పనిచేసిన కమలా హ్యారిస్ గత ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో చివరివరకూ రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌నకు గట్టిపోటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. చివరి నిమిషంలో ట్రంప్‌నకు మద్దతు పెరగడంతో కమలా ఓటమి ఖరారైంది. ఎన్నికల్లో ట్రంప్ 312ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకోగా కమలా హారిస్‌కు 226 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో ఓటమి చవిచూసిన తర్వాత ఆమె సుదీర్ఘంగా ఉన్న మౌనం వీడారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు కొంతమేర వ్యవధి పడుతుందని, అంతమాత్రాన గెలవలేమని భావించకూడదని చెపుతూ స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీపోటీకి రావాల్సిందేనన్న వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. ఎన్నికల్లో పరాజయం తర్వాత కూడా కమలాఅనేక కార్యక్రమాలకు హాజరయ్యారు. అవుతూవస్తున్నారు. తాజాగా తాను కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధంఅవుతున్నట్లు సూచనప్రాయంగా ప్రకటించరు. ఈవేసవిలోనే తాను ఈరేసులోకి రావడంపై తుదినిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుతం కాలిఫోర్నియా గవర్నర్‌గా గావిన్‌న్యూసమ్ కొనసాగుతున్నారు. కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేయాలనుకోవడానికి ప్రధాన కారణం కూడా లేకపోలేదు. దశాబ్దాలుగా ఈరాష్ట్ర ప్రజలు ఓటర్లు డెమొక్రాట్లనే బలపరుస్తూ వస్తున్నారు. ఇదేరేసులోకి ఇప్పుడు కమలా హారిస్ వస్తే ఖచ్చితంగా విజయం ఆమెను వరిస్తుందన్న నమ్మకంతోనే ఆమె పోటీకి దిగుతున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో పరాజయం తర్వాత మళ్లీ 2028 ఎన్నికల్లో తాను పోటీచేయకూడదని కూడా నిర్ణయించుకున్న కమలా హారిస్ కాలిఫోర్నియా గవర్నర్‌రేసులో మాత్రం ముందున్నారు. తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడంకోసం మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలనే హ్యారిస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2026 వరకూ ప్రస్తుత గవర్నర్ గావిన్ న్యూసమ్ పదవీకాలం ఉంది. అనంతరం ఎన్నికలకు రావాల్సి ఉంటుంది. ప్రస్తుత గవర్నర్ స్థానంభర్తీచేసేందుకు సరైన అభ్యర్థి అంటూ ఎవరూలేరు. అందువల్లనే కమలా హ్యారిస్ రంగంలోకి వచ్చినట్లుతెలుస్తోంది. దీనికి తోడు కాలిఫోర్నియాలో ఆమెకు మంచి పేరు ఉంది. ఎమర్సన్ కళాశాల పోలింగ్, ఇన్‌సైడ్ కాలిఫోర్నియా పాలిటిక్స్, ది హిల్ సంస్థలు గతనెల పది 11తేదీల్లో వెయ్యి మందికిపైగా కాలిఫోర్నియా ఓటర్లను సర్వేచేస్తే సుమారు పదిమందిలో ఆరుగురు కమలాకే మద్దతుపలికారు. ప్రైమరీఓటర్లు 57శాతం కమలా హ్యారిస్ పట్ల ఆసక్తిచూపించారు. మాజీ ప్రతినిధి కేటీ పోర్టర్ తొమ్మిదిశాతం మద్దతుసాధించారు. మాజీ కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీస్పీకర్ ఆంటోనియా విల్లారారైగోసాకు, ప్రస్తుత లెఫ్టినెంట్ గవర్నర్ ఎలిని కౌనాలాకీస్‌లకు నాలుగుశాతం చొప్పున మాత్రమే మద్దతు లభించింది. 17శాతం మంది ఓటర్లు ఎటూ చెప్పలేకపోయారు. ఒకవేళకమలా హ్యారిస్ పోటీలోకి రాకుండా మాజీ సెనేటర్ పోర్టర్‌కు మద్దతు 21శాతం వరకూ ఉంటుంది. ఆ తర్వాత విల్లారైగోసాకు 9శాతం, కైనాలాకిస్‌కు ఐదుశాతం చొప్పున పెరుగుతుందని 45శాతం డెమొక్రటిక్ ప్రైమరీ ఓటర్లు మాత్రం ఎటూ నిర్ణయించలేకపోయినట్లు సర్వేలు వెల్లడించాయి. ఈ సర్వే ఫలితాలన్నింటినీ బేరీజు వేసుకున్న తర్వాతనే కమలా హ్యారిస్ ఇప్పుడుకాలిఫోర్నియా గవర్నర్ రేసులోకి వచ్చినట్లు అవగతం అవుతోంది. యుసి బర్కిలీ, లాస్ ఏంజెల్స్ టైమ్స్ గత ఏడాది అక్టోబరులో నిర్వహించిన సర్వేలను



కమలా హ్యారిస్

చూస్తే హ్యారిస్‌కు గణనీయంగా మద్దతు లభించింది. 72శాతం మంది డెమొక్రాటిక్ ఓటర్లు తాము కమలాహారిస్‌కే మద్దతిస్తామని చెప్పారు. 8 శాతం రిపబ్లికన్లు, 38శాతం ఓటర్లు మాత్రం ఏ పార్టీకి ప్రాధాన్యత నివ్వలేదు. కాపిటల్ వీక్లీ పోల్ సర్వే ఈఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన సర్వేను చూస్తే కాలిఫోర్నియా మొత్తంగా కమలా హ్యారిస్‌కే మద్దతునిచ్చారు. మొత్తం ఓటర్లలో 23శాతం ఆమెకే మద్దతిస్తే 21శాతం రిపబ్లికన్ బిజినెస్ మాన్ జాన్ కాక్స్‌కు మద్దతిచ్చారు. పోర్టర్‌కు 16శాతం, మాజీ రిపబ్లికన్ అభ్యర్థి లాన్‌హీచెన్ పదిశాతం మద్దతుసాధించారు. ఇప్పటివరకూ ఉన్న రాజకీయ పరిణామాలను చూస్తే సుమారు ఆరుగురు అభ్యర్థులు తాము గవర్నర్ రేసులో ఉన్నట్లు అధికారికంగానే ప్రకటించారు. వారిలో లాస్‌ఏంజెల్స్ మాజీ మేయర్ ఆంటోనియో వల్లారైగోసా, మాజీ స్పీకర్ టోని అట్కిన్స్, ప్రస్తుత ఎల్జీ ఎలెనీ కౌనాలాకిస్‌లు కమలాకు పోటీగా కనిపిస్తున్నారు. మాజీప్రభుత్వ కంట్రోలర్ బెట్టీయీ, కాలిఫోర్నియా పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ పర్యవేక్షకులు టోనీ థర్మాండ్‌లుకూడా పోటీ చేస్తామని చెపుతున్నారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా ఇప్పటికే కమలా హ్యారిస్‌ను ఎండార్స్ చేస్తూ తాను పోటీలో ఉండనని ప్రకటించారు. ఆమెకే మద్దతిస్తానని ప్రతి అడుగులోనూ తాను ఆమెకే మద్దతిచ్చానన్నారు. అధ్యక్ష పదవికి మళ్లీ పోటీ చేయనని చెపుతున్న కమలా హారిస్ ఇప్పుడు కాలిఫోర్నియా గవర్నర్ పదవి పోటీకే ప్రాధాన్యత నిస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ పదవీ కాలం 2026తో ముగుస్తుంది. న్యూసమ్ 2028 అధ్యక్ష ఎన్ని కలకు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా రావచ్చున్న అంచనాలు కూడా ఉన్నా ఆయన వరకూ ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. మొత్తంగా చూస్తే అధ్యక్ష పదవికి ఎన్నికల్లో ఓటమి భారంతో కుంగిపోకుండా మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఈ మాజీ ఉపాధ్యక్షురాలు నిర్ణయించు కోవడాన్ని డెమొక్రాట్లు మొత్తంగా స్వాగతిస్తున్నారనే భావించాలి. ●

# పెరిగిన విద్యార్థులు.. తగ్గిన యూనివర్సిటీలు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా 2023లోనే భారత్ అవతరించడం, ప్రపంచ జనాభాలో ఆరవ వంతు భారతీయులే ఉండడం, భారతీయుల సగటు వయస్సు 28.4 ఏండ్లు ఉంటూ ముద్దుగా 'యువభారత్' అంటూ నోరారా పిలవడం చూస్తున్నాం. అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా అవతరిస్తూ ఉజ్వల భవిష్యత్తును కలిగిన దేశంగా నిలుస్తూ, (2011 గణాంకాల ప్రకారం) దేశంలో అక్షరాస్యత రేటు 74.04 శాతం, ప్రాథమిక పాఠశాల స్థూల నమోదు నిష్పత్తి దాదాపు (జిఈఆర్) 100 శాతంగా, ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (2021-22 ప్రకారం) 28.4 శాతం నమోదు కావడం చూస్తున్నాం. భారత ప్రభుత్వ లక్ష్యాల ప్రకారం 2035 నాటికి ఉన్నత విద్యలో జిఈఆర్ 50 శాతానికి చేర్చడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నారు. 2021-22లో యూనివర్సిటీ విద్యలో 4.43 కోట్లుగా ఉన్న నమోదును 9 కోట్లకు పెంచడానికి ప్రస్తుతం ఉన్న యూనివర్సిటీల సంఖ్యను సైతం రెట్టింపు చేయవలసిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. భారతీయ యువతను నైపుణ్యం కలిగిన విద్యావంతులుగా మార్చడంలో భారత్ విజయం సాధిస్తే 2047 నాటికి మన దేశం "వికసిత్ భారత్" స్థాయికి ఎదుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. 2022 గణాంకాల ప్రకారం ప్రస్తుతం భారత్‌లో 1,160 యూనివర్సిటీలు ఉన్నాయని, ఇందులో 52 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 808 రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 152 జాతీయ స్థాయి విద్యా సంస్థలు, 06 రాష్ట్ర స్థాయి సంస్థలు ఉన్నాయి. మన దేశంలో 418 ప్రభుత్వ యూనివర్సిటీలు, 390 ప్రైవేట్ యూనివర్సిటీలు, 80 ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీలు, 44ప్రభుత్వ డీమ్డ్ యూనివర్సిటీలు, 18 ఓపెన్ యూనివర్సిటీలు(ఇందులో ఒక్కటి మాత్రమే ప్రైవేట్) ఉన్నాయి. అంటే దాదాపు 470 ప్రైవేట్ యూనివర్సిటీలు ఉండగా, అన్నీ కలుపుకొని దాదాపు 530 ప్రభుత్వ (రాష్ట్ర/కేంద్ర) యూనివర్సిటీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా విస్తరించిన 1,160 యూనివర్సిటీల్లో 680 పట్టణ ప్రాంతాల్లో, 480 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. మన దేశ జనాభాలో 66 శాతం గ్రామీణంలో ఉండగా 41శాతం మాత్రమే ఆ ప్రాంతాల్లో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 34 శాతం జనాభా ఉండగా 59 శాతం యూనివర్సిటీలు ఈ పట్టణాల్లో నెలకొల్పడం జరిగింది. భారత్‌లో ఉన్న 47,947 కళాశాలల్లో 60 శాతం గ్రామీణంలో, 40 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. అధిక యువత నివసించే గ్రామీణ ప్రాంతాల్లో యూనివర్సిటీ లు, కాలేజీలు పెరిగితే గ్రామీణ యువత కూడా ఉన్నత విద్యాభ్యాసం వైపు మొగ్గ చూపే అవకాశం ఉంటుందని గమనించాలి. అత్యధికంగా రాజస్థాన్‌లో 93, గుజరాత్ లో 91, యూపీలో 87 యూనివర్సిటీలు ఉండగా, అండమాన్ నికోబార్/లక్ష ద్వీప్ /దాద్రా నగర్ హవేలీ/డయ్యూ డమన్‌లలో ఒక్క యూనివ ర్సిటీ కూడా లేకపోవడం విచారకరం. జనాభా ప్రాతిపదికన ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఎక్కువ ఉన్నత విద్యా సంస్థలు ఉండడం, యూపీ/బీహార్/ ఏపీ/ చత్తీస్‌ఘడ్‌లలో అధిక జనాభా ఉన్నప్ప టికీ దానికి తగినట్లుగా కాకుండా తక్కువ విద్యా సంస్థలు ఉండడం గమనార్హం. దేశవ్యాప్తంగా జిల్లాల వివరాలను గమనిస్తే అత్యధికంగా జైపూర్ జిల్లాలో 35, బెంగుళూరు లో 25, అహ్మదాబాదు జిల్లాలో 21 యూనివర్సిటీలు ఉన్నాయి. మన దేశంలోని 160 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండగా, దాదాపు 380 జిల్లాల్లో (ముఖ్యంగా యూపీ, ఎంపీ, ఈశాన్య రాష్ట్రాల్లో) ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. నగరాల వారిగా కాలేజీల్లో బెంగుళూరు అర్బన్‌లో 1,118 కాలేజీలు, జైపూర్‌లో 740, పూనెలో 628 కాలేజీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 29 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం, 85 జిల్లాల్లో ఐదు కన్న తక్కువ కాలేజీలు ఉండడం గమనించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 60 యూనివర్సిటీలు/కేంద్రీయ స్వయం ప్రతిపత్తి ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. అదే విధంగా తెలంగాణలో 28 యూనివర్సిటీలు /ఉన్నత విద్యా సంస్థలున్నాయి. హిమాలయన్, ఈశాన్య ప్రాంతాలకు చెందిన 14 యూటీ/రాష్ట్రాలకు చెందిన 169 జిల్లాల్లో యూనివర్సిటీలు, ఉన్నత విద్య



బోధించే కళాశాలలు ఏర్పాటు చేయవలసిన అగత్యం ఏర్పడింది. ఈ ప్రాంతాల్లో 167 యూనివర్సిటీలు, 2,293 కాలేజీలు ఉన్నాయి. ఈ మారుమూల ప్రాంతాల్లో కెల్లా అత్యధికంగా డెహ్రాడూన్‌లో 19 యూనివర్సిటీలు, 132 కాలేజీలు ఉన్నాయి. ఇలాంటి మారుమూల ప్రాంతాలకు చెందిన 116 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం, 23 జిల్లాల్లో ఒక్క కాలేజీ కూడా లేకపోవడం గమనార్హం. భారత ప్రభుత్వం గుర్తించిన ఆస్పిరేషనల్ జిల్లాలు లేదా ఆకాంక్ష కలిగిన 112 జిల్లాల్లో 74 జిల్లాల్లో యూనివర్సిటీలు లేకపోవడం, 43 జిల్లాల్లో ఒక్క యూనివర్సిటీ మాత్రమే ఉండడం గమనించారు. ఈ వర్గంలో కేవలం రాంచీలో మాత్రమే 18 యూనివర్సిటీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 2015-16లో 755 యూనివర్సిటీలుండగా, 2022 నాటికి వాటి సంఖ్య 1,160కి పెరగడం జరిగింది. ప్రస్తుతం ఒక లక్ష (18-23 ఏండ్ల) యువతకు 0.8యూనివర్సిటీలు ఉండగా, 33 కళాశాలలు ఉన్నాయి. చండీఘర్‌లో ఒక లక్ష యువతకు 17 యూనివర్సిటీలు ఉండగా, యూపీ/బీహార్/ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఒకటి కన్న తక్కువగా నమోదు అయ్యాయి. లక్ష యువ జనాభాకు అరుణాచల్‌లో 1,692 కాలేజీలు ఉండగా, ఛత్తీస్‌ఘడ్/ ఏపీల్లో ఒక్క కాలేజీ మాత్రమే ఉన్నది. ఉన్నత విద్యలో జీఈఆర్ 28.4 శాతం ఉండగా, ఇందులో మహిళ లకు 28.5 శాతం, పురుషులకు 28.3 శాతంగా నమోదు అయ్యింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలు/యూటీల్లో జీఈఆర్ దేశ సగటు కన్న తక్కువగా ఉండగా, తమిళనాడులో అత్యధికంగా 47 శాతం ఉన్నది. మొత్తంగా 10 రాష్ట్రాల్లో జీఈఆర్ ఒకటి కన్న తక్కువగా నమోదు కావడం విచార కరం. ఇప్పటికీ ఒక్క యూనివర్సిటీ కూడా లేని మూడు యూటీల్లో యూనివర్సిటీలను నెలకొల్పడం లేదా ప్రస్తుత కళాశాలలకు స్వయం ప్రతిపత్తి కలిపించడం లేదా డీమ్డ్ యూనివర్సిటీలుగా మార్చడం జరగాలి. ఒక్క యూనివర్సి టీ కూడా లేని 380 జిల్లాల్లో నెలకొల్పిన కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడం లేదా క్లస్టర్ యూనివర్సిటీలుగా మార్చడం సత్వరమే జరగాలి. నేడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పడం, మహిళా విద్యకు పెద్దపీట వేయడం సత్వర అవసరంగా తోస్తున్నది. నేడు సేవలు అందిస్తున్న యూనివర్సిటీ/ కాలేజీలతో పాటు నూతనంగా నెలకొల్పే యూనివర్సిటీలు లేదా కాలేజీల్లో అన్ని రకాలైన వసతులను కల్పించడం, విద్యతో పాటు నైపుణ్యాలను పెంచిపోషించడం జరగాలి. యువభారతాన్ని నైపుణ్య భారతం"గా మార్చితేనే 2035 నాటికి 50 శాతానికి జిఈఆర్ చేరడంతో పాటు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యసాధన కూడా సుసాధ్యం అవుతుంది. మన దేశంలో 34 యూనివర్సిటీలు, 113 ఉన్నత విద్యాసంస్థలు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నాయి. మన దేశంలో 18-35 ఏండ్ల వయస్సు ఉన్న యువత 60 కోట్లు ఉన్నారు. వారందరికీ ఉన్నత విద్య అందితే రానున్న రోజుల్లో భారత భవిష్యత్తు ఘనంగా వెలుగొందుతుందని నమ్ముదాం. ముఖ్యంగా ఉన్నత విద్యా సంస్థలు లేని లేదా తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాల విశిష్టత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సాంస్కృతిక వారసత్వాలను కాపాడుకుంటూ ఉన్నత విద్యలో మన యువభారతం రాణిస్తూ, దేశ సుస్థిరాభివృద్ధికి బాటలు వేయాలి. ప్రపంచానికే మన నైపుణ్య యువ భారతం" దారి దీపం కావాలని ఆకాంక్షిద్దాం. ●

# గుంటూరు వార్త

## అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం



**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్‌గార్డన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ సమేత మహాకుంభాభిషేక మహోత్సవా సందర్భంగా శ్రీపద్మావతి శ్రీగోదాదేవి శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం భక్తి శ్రద్దలతో నిర్వహించారు .మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, ప్రత్యేకపూజలు,అలంకరణ జరిగాయి.ముఖ్యఅతిథులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య మాదల రత్నగిరిబాబు,కొర్రపాటి రామా రావు,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ప్రదాన కార్యదర్శి బొర్రా ఉమామహేవ్వరరావులు, ఉపాధ్యక్షులు లంకా విజయ బాబు,సూర్యదేవర వెంకటేవ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నృసింహుని రాజాధిరాజా వాహన సేవ

**మంగళగిరి,మార్చి8,ప్రభాతవార్త** మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన శనివారం స్వామివారు రాజాది రాజా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూల మాలు, విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలం కరించారు. విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలు గొందు తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, మాల్య వంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. 14 లోకములకు అధిపతి లోక నాథుడని ఆయన సార్వభౌమత్వాన్ని అంగీకరించి శిరస్సు వంచి వినమ్రత దాసోహం సమర్పించిన వారి అందరిని కరుణించేటటు వంటి భక్త సంరక్షకుడు స్వామి అన్నారు. దీనజన బంధువు భక్తజన సంరక్షణ కంకణ బద్ధుడై రాజాది రాజ వాహనారూడుడై దర్శనం ఇస్తారన్నారు. ఉత్సవాన్ని దర్శించిన వారందరూ సుఖసంతోషాలతో వెలుగొందుతారన్నారు. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమై మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్ మీదుగా మిద్దె సెంటర్ వరకు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణా సంచా పేలుళ్ళ, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించు కుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పెదపాలెంకు చెంది న పెమ్మసాని శైలేంద్ర కైంకర్య పరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపు రెడ్డి రామకోటి రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.



## ప్రారంభమైన 3వంతెనల రాకపోకలు

**గుంటూరు కార్పొరేషన్,మార్చి8 ప్రభాతవార్త :** శంకర్ విలాస్ ఆర్.ఓ.బి నిర్మాణ పనులు ఏప్రిల్ లో ప్రారంభం కానున్నందున ప్రధాన ప్రత్యామ్నాయ మార్గమైన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చామని, నగరంలో ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారానికి మతపెద్దలు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. శనివారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి లతో కలిసి మూడు వంతెనల దగ్గర రైల్వే శాఖ చేపట్టిన ట్రాక్ విస్తరణ అనంతరం ప్రజలకు రాకపోకలకు వీలుగా రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, మూడు వంతెనల దగ్గర గతంలో ఉన్న రెండు ట్రాక్ లను నాలుగు ట్రాకులుగా రూ. 5.50 కోట్ల తో రైల్వే శాఖ చేపట్టిన పనులు నిర్దేశిత గడువుకు కొంత జాప్యంగా జరిగిన రాకపోకలకు వీలుగా సుందరంగా తీర్చిదిద్దారన్నారు. సదరు ప్రాంతంలో గతంలో ఉండే డ్రైనేజి సమస్యం ప్రస్తుతం లేకుండా చేశామని అధికారులు తెలిపారన్నారు. ఏప్రిల్ లో శంకర్ విలాస్ ఆర్.ఓ.బి పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కానున్నాయని, ఆ సమయంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మూడు వంతెనల ప్రాంతం చాలా కీలకమన్నారు. మూడు వంతెనల ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులు రోడ్డు విస్తరణకు స్థానిక ప్రార్థన మందిరాల మతపెద్దలు, ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికే నగరంలో పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులు, విగ్రహాల వలన తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కారం జరుగు తుందన్నారు. నగరంలో ప్లాస్టిక్ వ్యర్థాల వలన అనేక సమస్యలు తలెత్తుతు న్నాయని, నగర్ కమిషనర్ నేతృత్వంలో త్వరలో పటిష్ట పరష్కార చర్యలు చేపడతామన్నారు.కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సహకారం, గుంటూరు యం.పి కేంద్రమంత్రి తోడ్పాటుతో రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. కేంద్రమంత్రి చొరవతో ఇప్పటికే శంకర్ విలాస్, పెద పలకలూరు, గడ్డిపాడుల వద్ద ఆర్.ఓ.బి లు మంజూరయ్యయని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న నందివెలుగు రోడ్డు ఆర్.ఓ.బి కి కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గుంటూరు నగరాన్ని రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, త్రాగు నీరు వంటి మోలిక వసతుల్లో పెనుమార్పుల ద్వారా కార్పోరేట్ నగరంగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రస్తుతం ప్రధాన డ్రైన్లలో పూడిక తీత, కల్వర్టుల దగ్గర మెష్ ల ఏర్పాటు ద్వారా డ్రైన్ల ఓవర్ ఫ్లో కాకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపు చేపడుతున్నామని, ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. గుంటూరు తూర్పు యం.యల్.ఎ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు ప్రధానమైన వారధి అయిన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరణ చేసుకొని, అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న మూడు వంతెనల దగ్గర ట్రాక్ విస్తరణ పనులు రైల్వే అధికారులు చేపట్టారని, పెండింగ్ పనులు కూడా యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ యం.యల్.ఎ గల్లా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గుంటూరులో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని ఆధ్వర్యంలో నగరాన్ని ఆదర్శవంతమైన నగరంగ అభివృద్ధి చేసుకుంటామన్నారు. నగరాభివృద్దిలో రోడ్ల విస్తరణ చాలా కీలకమని, విస్తరణకు నగర ప్రజలు సహకరించాలన్నారు.జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, దీర్ఘకాలంగా నగరంలో పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో కృషి చేస్తుందని, నగర ప్రజలు కూడా సహకరించాలన్నారు. ముందు మనిషి తరువాతే మతమని ప్రజల అవసరాలకనుగుణంగా చేపట్టే రోడ్ల విస్తరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతూరాజు సమత, ఏ.పి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, ఏ.పి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర రావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జి.యం.సి యస్.ఈ నాగమల్లేశ్వర రావు, ఈ.ఈ సుందర రామి రెడ్డీ, సి.పి రాంబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, రైల్వే నుండి ఏ.డి.ఆర్.యం, డి.సి.ఈ, ఏ.డి.ఈ.యన్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి చెప్పిందంటే చేసినట్టే

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు కార్పొరేషన్,మార్చి8 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిందంటే అది అమలై తీరుతుందని చెప్పడానికి నందివెలుగు ఆర్వోబీ నిర్మాణమే నిదర్శనమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. నందివెలుగు ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఒప్పించిన స్థానిక ఎంపీ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో తొలుత గుంటూరు రూరల్ లోని మానస సరోవరం నుంచి భారీ ర్యాలీగా స్వాగతం పలికారు. కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరాగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్ నందివెలుగు ఆర్వోబీ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పెమ్మసాని సహకారంతో గుంటూరు జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోందని తెలిపారు. 50 ఏళ్లుగా గుంటూరు, తెనాలి ప్రజల కల నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి 2014 సంవత్సరంలో సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ కేవలం రూ.8 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అలా వదిలేసిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. గత ఎన్నికల సందర్భంగా నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చామని, చెప్పిన మాట చెప్పినట్లు కేవలం ఎనిమిది నెలల కాలంలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గుంటూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 30 మందికి రూ.37,48000 వేల చెక్కులను లబ్దిదారులకు అందజేశామని తెలియజేశారు. ఆరోగ్యం సహకరించక పోవడం, శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పరిధిలో లేకపోవడంతో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయన్నారు. వారు అప్పులపాలు కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద మనస్సుతో ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని కూలీల ఆటో బోల్తా

### -ఒకరి పరిస్థితి విషమం -12మందికి గాయాలు



యడ్లపాడు, మార్చి 8, ప్రభాతవార్త : గుర్తుతెలియని వాహనం ఢీకొని కూలీలలో వెళ్తున్న ఆటో ఢీకున్న సంఘటన శనివారం ఉదయం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు గ్రామం నుండి ప్యాసింజర్ ఆటోలో కూలీలు 12మంది వరకు వెళుతున్న సమయంలో జాతీయ రహదారి ఉప్పువాగు సమీపంలో వెనుక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో వాహనం బోల్తా పడిందని, ఇందులో ఉన్న కూలీలలో యడ్లపాడు గ్రామానికి చెందిన రహమతుల్లా అనే మహిళకు తీవ్రగాయాలు అవ్వగా అమెను గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించటం జరిగిందని, మిగిలిన అయిదుగురిని జిజిహెచ్ గుంటూరు, మిగిలిన కొంత మంది చిలకలూరిపేట, నర్సరావుపేట వైద్యశాలలకు వెళ్లటం జరిగిందన్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం గుర్తించే ప్రయత్నంలో నిమగ్నమైనామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## మహిళలు సమానం కాదు.. ఒక మెట్టు ఎక్కువే..

### -మహిళా దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,మార్చి 8,ప్రభాతవార్త :** మహిళలు ఇప్పుడు మగవారితో సమానం మాత్రమే కాదని, ఒక మెట్టు ఎక్కువగానే ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక చైతన్యం పెరిగిందని, వారు సాధికారత వైపు అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఒక మహిళ తన శక్తిసామర్థ్యాలను గుర్తించి, బయట ప్రపంచానికి తెలియజేసినప్పుడే గొప్ప సమాజం నిర్మితమవుతుందని అన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, బడ్జెట్ రూపకల్పనలోనూ వారి హస్తవాసి బాగా పని చేస్తోందని చెప్పారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన తీసుకొచ్చింది సీఎం చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. దీపం పథకం ద్వారా మహిళామణులకు కానుక అందించారన్నారు. మహిళల కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారని, తద్వారా మహిళలను మహరాణులుగా మార్చబోతున్నారని చెప్పారు. ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళల పాత్ర గణనీయంగా పెరిగిందని, గుంటూరు కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. గతంలో 50లోపు ఉన్న మహిళల అక్షరాస్యత ఇప్పుడు 70 శాతం వరకు వెళ్లిందని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనమని చెప్పారు. భయాన్ని వీడి తమలోని శక్తిని, యుక్తిని ఉపయోగించి ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం వివిధ శాఖల్లో పని చేస్తోన్న మహిళా ఉద్యోగినులకు పెమ్మసానితో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.





## మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి : మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 8, ప్రభాతవార్తః** మహిళల సంక్షేమానికి అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎంసిఎ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళాభ్యున్నతికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత తెదెపాదేనని ఆయన తెలియజేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాలలో పోటీపడి రాణిస్తున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలల్లో పురుషులకన్నా మహిళలే ముందంజలో ఉంటున్నారని తెలిపారు. మహిళల కోసం రాజ్యాంగం అనేక చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. పూర్వకాలంలో మహిళలు వంటికే పరిమితమైపోయేవారని నేటి సమాజంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలపై వివక్ష చూపకుండా ఆడ, మగ విభేదం లేకుండా ఇరువురికి సమానంగా విద్యాబుద్దులు నేర్పించాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాల న్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగన్నారు. రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని మహిళలకు ఎలాంటి గౌరవం ఇస్తారో బయటకు వెళ్ళినపుడు మనకు కనపడిన మహిళలకు అంతే గౌరవం ఇవ్వాలన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం త్వరలో అమలు చేయనున్నామన్నారు. మహిళలకు ఆస్థి హక్కు కల్పించిన ఘనత తెదెపాదేనని చెప్పారు. ఉద్యోగాలలో, రాజ్యాంగబద్ద పదవులలో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత తెదెపాదేనని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వస్తువులను, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంఎల్ఏ వేగేశన నరేంద్రవర్మ, ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి, జిల్లా ఎస్‌పి తుషార్ డూడి, ఆర్‌డిఓ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## 15న అమరావతి వెంకటపాలెంలో శ్రీనివాస కళ్యాణోత్సవం

**గుంటూరు,మార్చి 8,ప్రభాతవార్త :** లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణోత్సవం మార్చి 15న గుంటూరు జిల్లా అమరావతి వెంకటపాలెం గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణంలో నిర్వహిసు న్నట్లు తితిదే కార్యనిర్వాహణాధికారి శ్యామలరావు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో తితిదే కార్యనిర్వాహణాధికారి శ్యామలరావు,సిఆర్‌డిఏ కమీషనర్ కన్నబాబు,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వినయ్ చంద్,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ లతో కలసి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో దేవస్థానం ఏర్పాటుకు 2018లో వెంకటపాలెంలో 25ఎకరాల భూమిని కేటాయించగా,నిర్మాణానికి 2019లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని,2022నుండి స్వామి పూజలు అందుకుంటున్నారన్నారు.జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,సీఆర్‌డిఏ కమీషనర్ కన్నబాబు,జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌లను సమన్వయం చేసుకుంటూ కళ్యాణోత్స వానికి పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని తెలిపారు. కళ్యాణో త్సవం మార్చి 15వ తేది సాయంత్రం 6నుంచి 8గంటల వరకు జరుగుతుందని,కార్యక్రమాన్ని ఎస్వీబిసి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుందని కార్యక్రమానికి దాదాపు 20వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు."శ్రీనివాస కళ్యాణోత్సవం "ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు,తితిదే అధికారులు పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 33490 విద్యార్థులు హాజరు

**గుంటూరు విద్య,మార్చి 8,ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 34 282 మందికిగాను 334 90మంది హాజరయ్యారు. 792మంది గైర్హాజరయ్యారు. జనరల్ కోర్సులకు 32924మందికి గాను 32276మంది హాజరయ్యారు.,648మంది గైర్హాజరయ్యారు.ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1358మందికిగా ను 1214 మంది హాజరయ్యారు. 144మంది గైర్హాజరయ్యారు.మొత్తంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఒ జికె జుబేర్ తెలిపారు. 5వ రీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## సమాజానికి వెన్నుముక మహిళలు

**బాపట్ల,మార్చి08,ప్రభాతవార్త:** మహిళలు సమాజానికి వెన్నుముక లాంటి వారని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మాట్లాడుతూ అమెరికాలో 15వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మహిళలలు మార్చి 8వ తేదీని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మహిళలు పురుషుల కంటే దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని బాగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. మహిళలు పొలంపనులు చేసుకునే స్థాయి నుండి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసు కుంటున్నారన్నారు. రాష్ట్రంలో నవంబర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం అహర్నిశలు కృషిచేస్తానన్నారు. శనివారం రేపల్లె మెడికల్ కల్చరల్ అసోసియేషన్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధ శాఖ మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి,రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజశేఖర్ బాబు, నెట్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి 8 అనేది ఒక ప్రత్యేకమైన దినోత్సవం అని ఆయన అన్నారు. ఇది ఒక పండుగ రోజుని అన్నారు. మహిళ సమాజంలో అపారమైన సేవ చేస్తుందని అన్నారు. ఒక తల్లిగా, చెల్లిగా, బిడ్డగా, స్నేహితురాలిగా ఎన్నో పాత్రలు పోషిస్తుందన్నారు. తన కుటుంబానికి కాకుండా సమాజానికి కూడా మంచి జరిగే విధంగా స్త్రీ మూర్తి ఉంటుందన్నారు. స్త్రీ మూర్తిని కేవలం ఎనిమిదో తేదీన గుర్తుంచుకోవడమే కాకుండా ప్రతిరోజు గౌరవించాలన్నారు. ప్రతిరోజు వారికి సహకరిస్తూ మహిళాభివృద్ధికి కృషి చేయాలన్నారు. మహిళల కృషి వలనే ఏ ప్రాంతమైన, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందన్నారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉండటానికి దానికి తన తల్లి కారణమని వారి తల్లి పడ్డ కష్టం గురించి గుర్తు చేసుకున్నారు. ఈనాడు మహిళలు వంటింటి నుండి సమాజంలోనికి ఒక శక్తిగా ఎదిగారన్నారు. మహిళా సాధికారత, చైతన్యం కొరకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు. మహిళల అభివృద్ధి కోసం గతంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా మహిళల ఎదుగుదల, చేయూత కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలను శక్తివంతులుగా చేసి వారిని ఆదుకోవాలన్నారు. మహిళలు సురక్షితంగా ఉంటేనే ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. మహిళలను ప్రోత్సహించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, మహిళల సమస్యలను తొలగించడానికి సఖి యాప్ ఏర్పాటు చేయడమైనదని అన్నారు. మహిళలు స్వచ్చందంగా వచ్చి వారి సమస్యలను స్వేచ్ఛ తెల్పవచ్చునన్నారు. పోలీస్ యంత్రాంగం మీకోసం, మీకు సహాయం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాను సురక్షితంగా ఉంచుతూ మహిళలకు తగిన భద్రత కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రేపల్లె నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






**శ్రీ సహస్ర లింగేశ్వర స్వామివారి దేవస్థానము**
పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా, ఫోన్: 08643-247099

స్థలము : పొన్నూరు | ఇ- టెండరు కమ్ సీల్డు టెండరు ప్రకటన | తేది : 09.03.2025

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణములో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవస్థానం వినియోగార్థం 2025-26 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన ఐటమ్‌ల సప్లైకి గాను ప్రభుత్వ రంగ సంస్థలు, హోల్‌సేల్ వర్తకులు, సూపర్ బజారుల వారల నుండి ఇ- టెండరు లేదా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 'ఇ' టెండరు దాఖలు చేయువారు ది. 08.03.2025 నుండి http://tender.eprocurement.gov.in ద్వారా వివరములు తెలుసుకొనవచ్చును. టెండర్లు దాఖలు చేయవచ్చును. సీల్డు టెండర్లు దాఖలు చేయు వారు దేవాలయ కార్యాలయము నందు టెండరు షెడ్యూలు ది.18.03.2025 సాయంత్రం గం.4.00ల లోపు కొనుగోలు చేసి పూర్తి చేసిన టెండర్లు ది.18.03.2025 సాయంత్రం గం.05.00ల లోపు దేవస్థాన కార్యాలయము నందు గల టెండరు బాక్సు నందు దాఖలు చేయవలెను. ది.19.03.2025 ఉదయం గం. 11.00లకు టెండర్లు తెరువబడును. 1.షెడ్యూలు దాఖల సరుకులు సప్లై చేయుటకు టెండరు షెడ్యూలు రేటు రూ.2000/-లు. డిపాజిట్టు రూ.1,00,000/-లు, 2. పూలదండలు సప్లై చేయుటకు, 3. ఎలక్ట్రికల్ సామానులు సప్లై చేయుటకు, 4.నూతన వస్త్రములు సప్లై చేయుటకు, 5.పుస్తకములు వగైరాలు ప్రింట్ చేయుట టెండర్లకు టెండరు షెడ్యూలు రేటు రూ.500/-లు డిపాజిట్టు రూ.1,000/-లు చొప్పున చెల్లించవలెను. టెండరు షరతులు ఇతర వివరముల కొరకు పై దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

**జి.వి. అమర్‌నాథ్, కార్యనిర్వహణాధికారి.**

## మహిళలను పురుషులతో సమానంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి 8,ప్రభాతవార్త:** డ్వాక్రా సంఘంలు ఏర్పాటుతో తెలుగు మహిళలను పురుషులతో సమానంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి దక్కుతుందని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పురపాలక సంఘం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్లుగా అధిక సంఖ్యలో మహిళలు గెలిచి వారుకూడా గొప్ప పోరాటపటిమ చూపించేవారు అవడం సంతోషించదగిన విషయమని అన్నారు. పురుషులతో సమానంగా అన్ని సాధించాలనే సత్సంకల్పంతో రాష్ట్ర మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఆలోచించి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి కుటుంబానికే మహిళలను ఆధారంగా పరిస్థితికి తీసుకువచ్చారని, దేశం గర్వించదగిన స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళలు తమ పనితీరుతో ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తెలుగుయువతులు ఐటితో సహ అన్నిరంగాలలో ప్రపంచస్థాయిలో రాణించడానికి చంద్రబాబు దూరదృష్టి అని అన్నారు. డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయించే కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించడం అభినందించదగిన విషయమని అన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెట్టుబడి అని ఆయన పాలనకు ప్రధాని నరేంద్రమోడీ సహాయసహకారాలు లభించడం, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేదోడుగా నిలబడటం రాష్ట్రానికి శుభసూచకం అన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా బజారులో ఏర్పాటుచేసిన వివిధరకాల వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జంగా కృష్ణమూర్తి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం కౌలును త్వరగా చెల్లించాలి

**రెంటచింతల, మార్చి 8 (ప్రభాతవార్త):** సత్రశాల మల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన పొలం సాగు చేసే కౌలు రైతులు సాధ్యమైనంత త్వరగా డబ్బులు చెల్లించి రసీదులు పొందాలని దేవస్థాన ఈవో రామిరెడ్డి కోరారు.



ఈవో రామిరెడ్డి కోరారు. ఈ దేవస్థానానికి 92 ఎకరాల పొలం ఉంది. ఈ పొలానికి చెందిన పాత బకాయిలు 2,05,600 రూపాయలు రావాల్సి ఉందని ఈవో తెలిపారు. ఈ ఏడాదికి చెందిన కౌలు డబ్బులు 3,22,200 రావాలన్నారు. పాత బకాయిలతో రావాల్సిన మొత్తం 5,27,800 రూపాయలు ఎండోమెంట్ కార్యాలయంలో చెల్లించాలని ఈఓ రామిరెడ్డి కోరారు.

## పేదల ఆదాయం పెంచేందుకు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ ప్రోగ్రాం

**రేపల్లె(నిజాంపట్నం), మార్చి 8, ప్రభాతవార్త:** పేదలను గుర్తించి వారి ఆదాయ మార్గాలను పెంచేందుకు ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ ప్రోగ్రాంను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. శనివారం పట్టణంలోని నెహ్రూబొమ్మ సెంటర్‌లోని ఫ్యాన్సీ దుకాణంలో ఆయన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్‌షిప్ ప్రోగ్రాం సర్వేను స్వయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది రోజున కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారన్నారు. ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించే, ఉద్యోగాలు, ప్రాపర్టీ ఉన్నవారు, టాక్స్ పేయర్స్ వారిని తొలగించి మిగిలినవారిని సర్వే చేస్తారన్నారు. సర్వే అనంతరం అత్యల్ప ఆదాయం కలిగిన 20 శాతం మంది ఆదాయం పెంచేందుకు, జీవన ప్రమాణాలు పెంచేందుకు వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నిజాంపట్నం, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఎంపిపి విజయనిర్మలను, ఎంపిడిఓ నాగలక్ష్మిని, మాజీ ఎంపిపి నాగమణిని, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను, రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉద్యోగులు, రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న పలువురు, సచివాలయ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మార్చి 8,ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకు ప్రభుత్వం కూడా విశేషంగా కృషి చేస్తోందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్



రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, తద్వారా వారి కుటుంబాన్ని సజావుగా నడుపుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్వాక్రా సంఘాల ద్వారా ఇప్పటికే ఎంతో మంది ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడేవిధంగా జరిగిందన్నారు. ఇంకా మరింత ఆర్థికంగా బలపడినప్పుడే పూర్తిస్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించినట్లవుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. సమైక్య సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మరికొంత మందికి ఆర్థిక వెసులుబాటు కల్పించవచ్చున్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో తనదైన బాణిలో సత్ఫలితాలను సాధిస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను దుశ్శాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిటి మిషన్ మేనేజర్ హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

**మహిళా సాధికారిత అత్యవసరం :ఎద్దు శామ్యూల్‌రాజ్**

దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ సమాన పనికి సమానవేతనం, పనిగంటలు కుదింపు, పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాల కల్పన, మహిళలకు ఓటు హక్కు ప్రధాన డిమాండ్లతో 1908లో చికాగోలో సుమారు 15వేల మంది మహిళలు చేసిన పోరాటంతో మొదలు అనేక దేశాల్లో జరిగిన మహిళా పోరాటాలకు నిదర్శనంగా 1914 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో అవే మహిళా హక్కుల కోసం ఎవరూ పోరాటాలు చేయకుండా, మహిళలందరి తరపున పోరాడి శ్రామిక చట్టాలు, సమాన పనికి సమానవేతనం, పనిగంటలు తగ్గింపు, మహిళా ఓటు హక్కు కల్పించిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌దేనన్నారు. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా లింగ బేధాలు ర్యాంకింగ్‌లో 139 దేశాల్లో భారత్ 137వ స్థానంలో ఉండడం సిగ్గు చేటన్నారు.ప్రపంచ ఆర్థిక ఫోరమ్ నివేదిక ప్రకారం రోజు రోజుకి మహిళా సమానత్వం కోసం సంపూర్ణ చర్యలు తీసుకున్నా లింగ సమానత్వాన్ని సాధించడానికి 2158వరకు సాధించలేమని చెప్తుందన్నారు. నాటి గుజరాత్ నుంచి నేటి మణిపూర్ వరకు ఏ అల్లర్లు జరిగినా మొదట దాడికి గురవుతుంది మహిళలేనన్నారు. నాటి గుజరాత్ అల్లర్ల సమయంలో పాలకుడు మోడి, నేటి మణిపూర్ దాడుల సమయంలో పాలకుడు మోడినే కావడం బిజెపి మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరు ప్రజలు అర్ధంచేసుకోవాలన్నారు. మహిళా సాధికారతకు రాజ్యాంగంలో హక్కులు కల్పించినా అమలులో తీసికట్టుగా ఉందని ప్రముఖ న్యాయవాది పెదపూడి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి నాయకుడు మన్నెం కిషోర్, తోడేటి శ్రీనివాస్, కోట కిషోర్, వి.రాంబాబు, బి.ప్రకాష్, బి.వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, రాజేంద్ర, మేరుగ రాజు విజయ్‌కుమార్, ఎడ్లవందనం, సన్నీ, మున్నీ, అబ్రహం లింకన్ తదితరులున్నారు.

**పిబియన్ కళాశాలలో :** నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ డిఎస్ తేజ మాట్లాడుతూ మహిళలు ఎప్పుడయితే ఫిజికల్‌గా, మెంటల్‌గా, ఎమోషనల్‌గా బలంగా ఉంటారో వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శికుమారి మాట్లాడుతూ అన్ని రంగాలలో స్త్రీలు ఉన్నత స్థానాలను అధిరోహించినా ఇంకా నిర్భయ, బొంబాయి వైద్యురాలి ఉదంతాలు కలిచివేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను దుశ్శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల 40వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,మార్చి 8,ప్రభాతవార్త :** పోటీ ప్రపంచంలో నైపుణ్యాలే విజయానికి మూలాధారమని భవిష్యత్తు సాంకేతికతను రూపుదిద్దుతూ నూతన ఆవిష్కరణలతో సాంకేతిక విప్లవానికి విద్యార్థులు నాంది పలకాలని ఇనోఫసిస్ డి.ఎమ్ సురేష్ నర్రా పేర్కొన్నారు.కళాశాల



వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ సినీ గేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ కె,.చంద్రబోస్,ఇన్ఫోసిస్ డిఎమ్ సురేష్ నర్రా ముఖ్యఅతిధులుగా హాజరై,జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరంజరిగిన సభలో కళాశాల్లో అరు హ్లైన 317మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మొత్తం రూ.63.40లక్షల పూర్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్‌లను వివిధ కోరు స్లల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 19మంది విద్యారు ్థలను ఎంపికచేసి ఎండోమెంట్ క్యాష్ అవార్డులను అతిధుల చేతులమీదుగా ప్రధానం చేశారు. 2006-07వార్షిక విద్యాసంత్సరం నుంచి ఇప్పటి వరకు భారీ సంఖ్యలో 2,711మంది విద్యారి ్థని,విద్యార్థులకు మొత్తం రూ.4,45,03,000ల నగదు స్కాలర్‌షిప్‌లను అందజేసినట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న డాక్టర్ కె.చంద్రబోస్ మాట్లాడుతూ ఉన్నత శిఖరాల చేరువకు ప్రతిభే ప్రదాన మార్గమని,చదువు మరియు కళ ప్రతిభ రెండింటికి సమానప్రాధాన్యతను అందించాలని,తన పాటకు లభించిన ఆస్కార్ అవార్డు 140కోట్ల భారతీయలకు దక్కిన గౌరవంతోపాటు,ఈ ఘనత ద్వారా తెలుగు భాషకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించడం అదృష్టకరమని,వినూత్న ఆలోచనలు వ్యక్తిని ఆసాధారణ స్థాయికి తీసుకెళ్ళగలవని పేర్కొన్నారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిదులను కళాశాల పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,కల్చరల్ కమిటీ ఇన్‌చార్జి కన్వీనర్ రంగరాయ చౌదరి,కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు,కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పి-4 సర్వేకు వివరాలు అందించాలి

**చెరుకుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం శనివారం నుంచి ప్రారంభించిన పిఫోర్ సర్వేలో కుటుంబ సభ్యులు వారి వివరాలను సర్వే



అధికారులకు విధిగా తెలియజేయాలని చెరుకుపల్లి మండల ప్రత్యేక అధికారి పి ప్రణయ్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ సర్వేలో సర్వే అధికారులకు కుటుంబ సభ్యులు వారి యొక్క సమాచారాన్ని తెలియజేయటంద్వారా ప్రభుత్వం నుంచి రాబోవు కాలంలో లబ్ది పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న యవతకు ఉద్యోగావకాశాలు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం ఉన్నత కుటుంబాల నుంచి తగిన సహాయ సహకారాలను అందించ టమే ఈ సర్వే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టర్నర్ షిప్ ప్రధానలక్ష్యమని ఆయన తెలిపారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి శివారు శ్రీ చెన్నకేశవస్వామి నగర్‌లో సర్వే తీరును ఆయన శనివారం పాల్గొని పర్యవేక్షించారు. పేదరికంలేని సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే ప్రారంభించిందన్నారు. సమాజంలోని పేదల అవసరాలను గుర్తించి వారిని ఆదుకునేందుకు ఆయా కుటుంబ సభ్యులకు ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిఓ కెజె శ్రీనివాసన్, కార్యదర్శి గడ్డం మహేష్, స్థానికులు ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఆటంకం కలిగిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

**చెరుకుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:** అర్థరాత్రి సమయాల్లో గ్రామం, గ్రామ శివారుల్లో మద్యం సేవిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు ప్రాంతాల గ్రామస్థులు మహిళలు, విజ్ఞప్తి చేస్తున్నారు. సాయంత్రం 7 దాటిన తర్వాత నుంచి రాత్రి 12 గంటల సమయం మధ్యలో ప్రధాన రహదారుల వెంట , గ్రామ శివారుల్లో మద్యం సేవిస్తూ అజ్ఞాత వ్యక్తులు సంచరిస్తున్నారని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం సేవించేవారు ఆయా ప్రాంతాల్లో తాగిన బాటిళ్ళను దారిలోపగలకొట్టటమేకాక ప్రజలు, వాహనదారుల రాకపోకలకు సైతం ఆటంకాలు కలిగిస్తున్నారని, అదేవిధంగా వారి ప్రవర్తన కారణంగా చీకటిపడినతర్వాత గ్రామం బయటకు వెళ్ళాలన్నా, బయట నుంచి గ్రామంలోకి రావాలన్నా మందుబాబుల కారణంగా కొంత భయాందోళనకు గురవ్వాల్సిన పరిస్తితిని ఎదుర్కొంటున్నామని చెరుకుపల్లి, గుళ్ళపల్లి, ఆరుంబాక, కావూరు, రాంభొట్లపాలెం ప్రాంతాల్లో ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి చర్యలపై దృష్టిసారించి ఇటువంటి మద్యం సేవించేవారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పట్టణంలో విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** విద్యుత్ విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో చిలకలూరిపేట డి2 సెక్షన్, పురుషోత్తమపట్నంనందు విస్తృత తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఆపరేషన్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ బి విజయకృష్ణ, సిఆర్‌డిఎ పర్యవేక్షక ఇంజనీర్ పి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వర రావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరావు ఆధ్వర్యంలో అధికారులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ బృందంలో 105మంది సిబ్బంది 35 బృందాలుగా ఏర్పడి 2,074 సర్వీస్‌లను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ మీటర్ ఉన్నప్పటికి ఒకరికి 0.10లక్షలు, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఒకరికి 0.10లక్షలు, అనుమతించిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 2.86లక్షలు, అసలైన వాడకం కంటే బిల్లు తక్కువగా ఇవ్వబడిన ఒక సర్వీసున గుర్తించి రూ0.02లక్షలు మొత్తం రూ3.08 లక్షలు అపరాధ రుసుము విధించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ అధికారులు ఎన్‌యం ప్రసాద్, డిఈఈ ఆర్ అశోక్‌కుమార్, ఎఈ యం సతీష్‌కుమార్, ఎఈ శివశంకర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలే సమాజ ప్రగతికి చోదకశక్తి

### -కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కన్నా మాస్టారు

**గుంటూరు విద్య,మార్చి 8,ప్రభాతవార్త :** నేటి ఆధునిక మానవజాతి అభివృద్ధిలో మహిళలుపూర్తిస్థాయిలో భాగస్వాములు కావడం ద్వారానే సమాజ ప్రగతి అభివృద్ధి చెందుతుందని,తమ పిల్లలను జాతి గర్వించదగ్గ పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో పాఠశాలలతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతతో మెలగాలని కన్నావిద్యాసంస్థల డైరెక్టర్ కన్నా మాస్టారు పేర్కొన్నారు.ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రైలుపేటలోని కన్నా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో,ఆర్టీసీ కాలనీ,పాతగుంటూరు,గుంటూరు వారితో,వల్లూరి వారితో,రైలు పేటలకు చెందిన కన్నా విదాృసంస్థల విద్యార్థుల తల్లులకు క్విజ్,మహిళల అభివృద్ధిపై సినిమా పాటలు,వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించి,విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కన్నా విద్యాసంస్థల ముఖ్యసలహాదారు వి.రాజేశ్వరీదేవి,ప్రిన్సిపల్ మక్కెన శ్రీదేవి,ఎన్.హామీనా,వి.తనూజ,పి.వాణి,బాంధవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మంగళగిరి,మార్చి 8,ప్రభాతవార్త :** టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీచేశారు.మహిళలకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తరుపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.



నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాల్లో, కళాశాలల్లోయువతులకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసనేని శ్రీఅనిత,వింజమూరు ఆషాబాల,ముంచికలపూడి వైష్ణవి,వాసా పద్మ,సారమేకల మాధవి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 76కేసులకు పరిష్కారం

**పొన్నూరు, మార్చి 8,ప్రభాతవార్త:** పట్టణంలోని సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల 76కేసులకు పరిష్కారం లభించిందని తెనాలి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)కోర్టు, ఇన్‌చార్జి మండల న్యాయసేవాధికార సంస్థ, పొన్నూరు ఛైర్మన్ ఎం.శ్రీధర్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సివిల్ కేసులు-2, ఈపి-1, క్రిమినల్ కేసులు(ఐపిసి)-33, ఎక్సైజ్ కేసులు-29, జివిసి-1, బిఎస్‌యల్‌యల్ పియల్‌సి కేసులు-9, చెక్‌బౌన్స్ కేసు-1 పరిష్కరించినట్లు చెప్పారు. ఈ పరిష్కారం ద్వారా కక్షిదారులకు మొత్తం రూ.8,74,167 ఇప్పించినట్లు చెప్పారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ న్యాయమూర్తి ఎం.శ్రీధర్‌తో పాటు లోక్ అదాలత్ సభ్యుడుగా మగ్బుల్‌బేగ్ వ్యవహరించారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేసిన న్యాయవాదులను, పోలీసులను, కోర్టు సిబ్బందిని జడ్జి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, న్యాయవాదులు కె.సుబ్బారావు, సి.విజయ్‌కుమార్, యన్.శ్రీనివాసరావు, చిల్లర నాగరాజు, అంకమ్మరావు, షేక్ బాజిసాహెబ్, బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.




## ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఏడుకొండలు

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** చిలకలూరిపేట విద్యుత్‌శాఖ ఎడిగా గతంలో విధులు నిర్వహించిన వై ఎడుకొండలు పదోన్నతిపై గుంటూరు టౌన్2 ఎగ్జిక్యూటివ్ టిడ్కో గృహ సముదాయం వద్ద ఉన్న డివిజన్ ఆఫీస్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శనివారం పదవీభాధ్యతలు స్వీకరించారు. చిలకలూరిపేటలో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించి నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఎక్కడికక్కడ ఏర్పాటుచేశారు. పట్టణంలోని ఇండోర్ సబ్‌స్టేషన్‌లు సుబ్బయ్యతోట, కృష్ణనగర్, తిమ్మాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం సబ్‌స్టేషన్లు ఏర్పాటులో నాటి మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేత మంజూరయ్యేవిధంగా కృషి చేశారు. కాగా వీరి పరిధిలో రూరల్1 సబ్‌డివిజన్ ప్రత్తిపాడు,వట్టిచెరుకూరు, ఫిరంగిపరం, మేడికొండూరు, చిలకలూరిపేట డివిజన్‌లో చిలకలూరిపేట పట్టణం, రూరల్ మండలాలు, నాదెండ్ల, యడ్లపాడు ఉన్నాయి.



## నిషేదిత ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు : మునిసిపల్ కమిషనరు

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలో ఈనెల 15వ తారీఖునుంచి పూర్తిగా ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేదించటమైనదని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. శనివారం మున్సిపల్ ఛాంబర్‌లో ఛాంబర్‌ఆఫ్ కామర్స్ సభ్యులు, ప్లాస్టిక్ హోల్‌సేల్, రిటైల్, వర్తకసంఘాలు, వివిధరకాల వర్తక సంఘాల వారితో సమావేశం నిర్వహించారు. పట్టణంలో పూర్తిగా ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేదింటమైనదని, దీనికి బదులుగా ప్రజలు క్లాత్, నూలు, జనపనారతో తయారుచేసి బ్యాగ్‌లను వాడవలెనని తెలిపారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించానా, లేదా అమ్మినా రూ 2500 నుండి రూ 5వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు రమణారావు, సిహెచ్ సునీత, వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు

### -ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి

**చేబ్రోలు(పొన్నూరు), మార్చి 8,ప్రభాతవార్త:** మహిళల్లోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయని ఇస్రో హెచ్‌క్యూ డెప్యూటీ డైరెక్టర్ నిరుపమ తివారి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం జరిగిన ఉమన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని యాక్సలరేట్ యాక్షన్ అనే ఇతి వృత్తంలో నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న నిరుపమ తివారి మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలు నడుపుతున్న విప్లవాత్మక మార్పులు, వారి ప్రతిభను ప్రజలకు తెలియజేయడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యమన్నారు. విద్య, ఆరోగ్యం, విజ్ఞానం, అన్ని రంగాలలో మహిళలకు అవగాహన పెంచడానికి అంకితమైన ఈ కార్యక్రమాలు మహిళల ప్రతిభను ప్రపంచానికి అందించడం లక్ష్యంగా ఉంటాయన్నారు. మరో అతిథి రిపబ్లిక్ ఆఫ్ జింబాబ్వే ప్రెసిడెన్షియల్ అండ్ నేషనల్ స్కాలర్‌సిప్స్ డిపార్టుమెంట్ ఆఫీస్ ప్రెసిడెంట్ అండ్ కేబినెట్ చీఫ్ డైరెక్టర్ డాక్టర్ వాడ్జనాని కచేరే మాట్లాడుతూ మహిళలు తమ గమ్యాలను చేరుకోవడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపాదనలలో మహిళలు ముందంజలో ఉన్నారని, అనేక విభాగాలలో మహిళలు, ఆంగ్ల విద్య, శాస్త్ర సాంకేతికత, ఆరోగ్యం, సామాజిక సేవ, కళలు, ఇతర రంగాలలో తమ సత్తా చాటుతున్నారన్నారు. మరో అతిథి నవభారత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ యార్లగడ్డ త్రిపురాంబ మాట్లాడుతూ మహిళలు అవకాశాల కోసం ఎవరి కోసమో ఎదురుచూడొద్దని, విజ్ఞానం, నైపుణ్యం పెంచుకుంటే స్త్రీలు ఏదైనా సాధించొచ్చని చెప్పారు. ఎందరో మహిళలు దేశ నాయకులుగా చరిత్ర సృష్టిస్తూ, జాతి దశను, దిశను మార్చేస్తున్నారన్నారు. స్త్రీలు స్వతహాగా శక్తి స్వరూపులని తెలియజేశారు. మరో అతిథి ఎన్‌జీవో సోషల్ యాక్టివిస్ట్ రంగనాయకమ్మ మాట్లాడుతూ మహిళలు జీవితంలోనూ, సమాజంలోనూ సమస్యలపై గట్టిగా పోరాడాలని తెలిపారు. మహిళలు ఎప్పుడూ కూడా తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలన్నారు. తమ బలాలను పెంచుకొంటూ బలహీనతలను అధిగమించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన సురభి వేడుకలు

**తాడేపల్లి,మార్చి 8,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో గత రెండు రోజులుగా జరుగుతున్న సురభి-2025 వేడుకలు శనివారం ఘనంగా ముగిసాయి.తొలుత జరిగిన కార్యక్రమంలో భాగంగా మ్యాడ్ స్క్వేర్ చిత్ర బృందం,లైఫ్ చిత్రాల బృందాలు సందడి చేశాయి.మ్యాడ్ స్క్వేర్ సినిమా హీరో నరేన్ నితిన్,హీరోయిన్ ప్రియాంకా జ్వాలాకర్, సినిమా నిర్మాత హారిక,లైఫ్ సినియా హీరో శ్రీహర్ష,తండ్రి పాత్ర చేసిన ఎస్పీ చరణ్,సినిమా డైరెక్టర్ పవన్‌లు విద్యారు ్థలతో ముచ్చటించి అలరించారు.ప్రముఖ సినీ గాయకుడు,లైఫ్ సినిమా లో తండ్రిపాత్ర చేసిన ఎస్పి చరణ్ మాట్లాడుతూ కుటుంబ కథతో చిత్రంగా తెరకెక్కిన లైఫ్ సినిమా ఏప్రిల్ మొదటి వారంలో విడుదల



కానుందని, కుటుంబంతో కలసి చూడవచ్చున్నారు. మ్యాడ్ స్క్వేర్ సినిమా హీరోలు రామ్,నరేన్ నితిన్,హీరోయిన్ ప్రియాంకా జ్వాలాకర్ లు మాట్లాడుతూ తాము నటించిన మొదటి సినిమా మ్యాడ్-1 ప్రేక్షకులు ఆదరించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.ఈనెల 28న విడుదల కానున్న మ్యాడ్ స్క్వేర్-2 సినిమాను అందరూ ఆదరించాలని కోరారు.సినిమా నిర్మాత హారిక మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల కారణంగా సినిమా విడుదలను ఈనెల 28 వరకు ఆపినట్లు తెలపారు.మ్యాడ్ స్క్వేర్ -2 సినిమా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యఅతిధి మిస్సెస్ ఆసియా రితికవినయ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాదిస్తున్నారన్నారు. మహిళలందరికి ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మరో ముఖ్యఅతిధి ఇన్ఫోసిస్ ప్రాజెక్టు మేనేజర్ సురేష నర్రా మాట్లాడుతూ కెఎల్ వర్సిటీలో వందశాతం ఉద్యోగాల కల్పన విద్యార్థినీ, విద్యార్థులను ప్రయోజకులను చేయడమేన న్నారు.తెలుగు చలన చిత్ర దర్శకులు కరుణకుమార్ మాట్లాడుతూ ఏ విద్యార్థి అయినా పదివేల గంటల పాటు నిర్విరామంగా ఒకేకళపైన సాధన చేస్తే ఆ కళలో వారు నిపుణులవుతారన్నారు.వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో శు క్ర,శని వారాలు జరుగుతున్న జాతీయస్థాయి సురభీ వేడుకలకు దేశవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీలు,కళాశాలలకు చెందిన విద్యార్తిని విద్యార్థులు తమ పేర్లు నమోదచేసుకొని ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. 2023-24మ విదాృసంవత్సరంలో చదువులో క్రీడల్లో ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉత్తమ అధ్యాపకులకు అవార్డులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్థసారధి వర్మ,డాక్టర్ కెఎస్ జగన్నాథరావు,డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎస్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,సురభి చైర్ పర్సన్ డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్,డాక్టర్ హబీబుల్లా ఖాన్,కన్వీనర్లు పి.సాయి విజయ్,డాక్టర్ ఎం.సుమన్,డాక్టర్ వి.కృష్ణారెడ్డి అన్ని విభాగాల డీన్లు,డైరెక్టర్లు ,విభాగాధిపతులు,అద్యాపకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీధాన్యలక్ష్మీ కళ్యాణం



**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్‌శర్మ,ధర్మకర్త మర్రిపాటి పార్థసారధి ఆధ్వర్యంలో జరుగుతున్న 30వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం గణపతిపూజ,గోపూజ,శ్రీచక్రమేరకు విశేషాభిషేకాలు,అర్చనలు జరిగాయి.కళ్యాణాల్లో భాగంగా 8కాలాల్లోని రెండవ కళ శ్రీధాన్యలక్ష్మీ అమ్మవారి కళ్యాణం కనుల పండువగా జరిగింది.ధాన్యసమృద్ధి,రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ఈ విశేష కళ్యాణం నిర్వహించారు.మహాహారతి,మంత్రపుష్పం అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు,భక్తులకు తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం శ్రీధైర్యలక్ష్మీ కళ్యాణం జరుగుతుందని తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం కుంకుమార్చనలు,పారాయణాలు విశేషంగా జరుగుతాయన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**బాపట్ల,మార్చి08,ప్రభాతవార్త:** జిల్లాను సురక్షితంగా ఉంచుతూ మహిళలకు పటిష్ట భద్రత కల్పిస్తున్నామని, మహిళల పిర్యాదులు స్వీకరించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ లో "మహిళా హెల్ప్ డెస్క్" ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ, గృహ నిర్మాణ మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి , జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మహిళామణులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పోలీస్ శాఖ మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలలో ప్రతి సబ్ డివిజన్ నుండి ప్రథమ బహుమతి పొందిన 10 మంది విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలు, మెమొంటో లను అందించడం జరిగిందన్నారు. బాపట్ల పోలీస్ సబ్ డివిజన్ నుండి బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో గల కస్తూరిబా గురుకుల పాఠశాలకు చెందిన యు.గాయత్రీ, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఎమ్.విద్యాకుసుమ, చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టలవానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.మేరీ జెస్సి లు రేపల్లె సబ్ డివిజన్ నుండి అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవులదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.గీతిక, రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఎన్.బి.టి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పి.అమూల్య, బి.లిఖిత యామిని లు, చీరాల సబ్ డివిజన్ నుండి చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్, వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.ఎన్ కళాశాల విద్యార్థినిలు జి.మానస, షేక్.రుక్సానా, చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య విద్యార్థిని ఎమ్.ప్రణవిలు, బాపట్ల ఐటి కోర్ విభాగంలో విధులు నిర్వహించే మహిళా కానిస్టేబుల్ కీర్తి వర్మ తదితరులు ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. మహిళా కానిస్టేబుల్ కీర్తి వర్మ మహిళల అభ్యున్నతి, సాధికారిత గురించి ఇచ్చిన ప్రసంగం అందర్నీ ఆకట్టుకుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సభావేదిక పై మహిళలు తమ అనుభవాలను స్ఫూర్తిదాయకంగా ఉపన్యసించారన్నారు. ఇదే నిజమైన మహిళా దినోత్సవమన్నారు. మహిళలకు తగిన భద్రత రక్షణ కల్పిస్తే వారు ముందుకు సాగుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తారన్నారు. మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యలను స్వేచ్ఛగా వ్యక్త పరిచేందుకు వీలుగా జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ లలో "మహిళా హెల్ప్ డెస్క్" ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 1 నుండి 7 వ తేది వరకు జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు, ఓపెన్ హౌస్, వైద్య శిబిరాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. "మహిళా సాధికారత వారోత్సవం" కార్యక్రమాలకు విస్తృత స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం పట్ల బలమైన నిబద్ధతను పోలీసు శాఖ ప్రదర్శించిందన్నారు. మహిళల భద్రత, సాధికారత, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకిత భావంతో విధులు నిర్వహిస్తుందని పునరుద్ఘాటించారు. మహిళలకు సురక్షితమైన, సమ్మిళిత సమాజాన్ని పెంపొందించడంలో పోలీసు శాఖ యొక్క దృఢ సంకల్పానికి ఈ కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి తగిన భద్రతను పెంపొందించడానికి బాపట్ల జిల్లా అంతటా మొత్తం 135 మంది మహిళా పోలీసు సిబ్బందిని వ్యూహాత్మకంగా నియమించామన్నారు. జిల్లా అంతటా ఉన్న అన్ని మహిళా, బాలికల వసతి గృహాలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయించామన్నారు. ఫోక్సో కేసులలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వేచ్ఛగా తెల్పవచ్చునన్నారు. పోలీస్ యంత్రాంగం మీకోసం, మీకు సహాయం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళలు దేనిలోనూ తీసిపోరని, అన్ని రంగాల్లో ముందుంటారని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన నలుగురు మహిళలు జి.కోటేశ్వరి, వై.స్వాతి, ఎస్.కృష్ణవేణి, బి.లలితాబాయిలను సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, మహిళా అధ్యాపకులు సన్మానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.మహేశ్వరరెడ్డి, లయన్స్ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ చుండూరి వెంకటేశ్వర్లు, కొమెర నాగేశ్వరరావులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకురాళ్లు ఎన్ఎఫ్ఎస్ రాణి అధ్యక్షత వహించగా, జి.విజయకుమారి, కె.జ్యోతి, ఎం.ఎల్.ప్రసన్న, నాగవేణి, దుర్గా, విజయలక్ష్మి, సారిక తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథులు ప్రసంగించారు. ప్రతి ఒక్క మాతృమూర్తికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషి తన జీవితంలో తల్లిని పూజించడం, భార్యను ప్రేమించడం, సోదరిని దీవించడం, ప్రతి మహిళను గౌరవించడం రోజువారీ దినచర్యలో భాగం కావాలన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను, విద్యాధరణి వాణి, పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, రామకృష్ణ, శ్రీధర్‌గుప్తాం, సదాశివరాజు, హరీష్‌చంద్ర, పాఠశాల ఇన్‌ఛార్జిలు గౌరీ, నాగజ్యోతి, శ్రీలక్ష్మీరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాఉలు అంజయనాయక్ తదితర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వైద్యులు డాక్టర్ ప్రసన్న, ఎక్సైజ్ సీఐ వెంకటరమణలను ఘనంగా సన్మానించారు. అనంతరంర కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు.

## ఉసూరుమన్న సచివాలయ మహిళా ఉద్యోగులు



**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. అయితే మాచర్ల పురపాలక సంఘ పరిధిలో మాత్రం సచివాలయ మహిళా ఉద్యోగులకు మాత్రం నిరాశ మిగిలింది. రెండో శనివారం సెలవు లేదని మహిళా దినోత్సవం అయినప్పటికీ విధుల్లో పాల్గొని సర్వే పూర్తి చేయాల్సిందేనని అధికారులు ఆదేశాలివ్వడంతో మహిళా ఉద్యోగులు ఉసూరుమంటూ పట్టణంలో సర్వే చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : జడ్జి ప్రశాంత్

**మాచర్ల, మార్చి 8 ప్రభాతవార్త:** మాచర్ల మండల న్యా సేవా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక



బీసీ బాలికల కళాశాల హాస్టల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల సివిల్ జడ్జి ప్రశాంత్ హాజరై మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. నైతికంగా, ఆధ్యాత్మికంగా ఎదిగి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలన్నారు. మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, దేశభక్తితో ఎదగాలన్నారు. ఒక డాక్టర్‌గా, ఇంజినీరుగా, కలెక్టరుగా, పైలట్‌గా నేటి మహిళలు సైన్యంలో కూడా చక్కగా పనిచేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బృంగ రమణ, బాదంబాయి, కృష్ణవేణి, కళాశాల హాస్టల్ ఇన్‌ఛార్జి సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీల్లో ఫాతిమా విద్యానికేతన్ విద్యార్థినికి ప్రథమస్థానం

**రెంటచింతల, మార్చి 8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బహుమతులను శనివారం అందజేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు తదితర ప్రముఖుల సమక్షంలో జరిగిన బహుమతి కార్యక్రమంలో ఉపన్యాస పోటీల్లో అనర్గళంగా మాట్లాడి ప్రతిభాపాటవాలు ప్రదర్శించి విజేతగా నిలిచిన ఫాతిమా విద్యానికేతన్ 9వ తరగతి విద్యార్థిని ఎస్.అమృత వైశాలి ప్రథమ విజేతగా నిలిచి పాఠశాలకు పేరు తెచ్చింది. విద్యార్థిని అమృతవైశాలిని పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎ.స్టెఫీస్టార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. ఈ

## యువత ఆధ్యాత్మిక భావాలను పెంచుకోవాలి



**వెల్దుర్తి, మార్చి 8 ప్రభాతవార్త:** యువత ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ జీవితాలను ఉన్నతంగా పెంపొందించుకోవాలని కస్సీనరు, పాస్టర్ శంకర్ అన్నారు. పల్నాడు బైబిల్ కాలేజ్ ఆధ్వర్యంలో వెల్దుర్తిలో నిర్వహించిన బైబిల్ క్విజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యవ్వన కాలంలోనే ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకుని సన్మార్గంలో నడవాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువతను ప్రోత్సహించేందుకు బైబిల్ క్విజ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలానికి చెందిన పలువురు యువతీ యువకులు బైబిల్ క్విజ్‌లో పాల్గొన్నారు. వెల్దుర్తికి చెందిన కుమ్మరి మరియమ్మ జట్టు మొదటి బహుమతి, ఆదిరాల వ్రజాల జట్టు ద్వితీయ బహుమతి, యర్రం నల్లవరి జట్టు తృతీయ బహుమతి గెలుపొందారు. క్విజ్ అనంతరం విజేతలకు స్థానిక సంఘ కాపరి దేవదాసు, సంఘ పెద్దల చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమానికి రావినూతల శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్యతోపాటు పలువురు పెద్దలు, సంఘస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపిఎస్ ఆర్టీసీ పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి జి.ఎస్.వి.వి.కుమార్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన పలువురు మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. వారి ప్రతిభకు సర్టిఫికెట్లను, మెమెంటోలను అందజేశారు. ట్రాన్స్‌పోర్ట్ శాఖ నుండి హాజరైన ఏఎంవిఐ సి.హెచ్.మనీష ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల హక్కులను, బాధ్యతలను వివరించారు. డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు, డిపిటిఓ ఏఎంఎఫ్ ప్రసాద్, వివిధ యూనియన్ల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పిడుగురాళ్ల, మార్చి 8 ప్రభాతావర్త:** పిడుగురాళ్ల పట్టణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బోధి పాఠశాలలో పలు వృద్ధాశ్రమంలోని మహిళా వృద్ధులను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. వృద్ధులు తమ జీవితంలో ఎదుర్కొన్న కష్టసుఖాలు, కుటుంబ విలువలను వివరించారు. కరస్పాండెంట్ సునీతారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వృద్ధులను గౌరవించడమే కాకుండా వారి ఆర్థిక స్వావలంబనకు దోహద పడ్డారని అన్నారు. చిన్న చిన్న సహాయాలకు పెద్దలు ఎంతో సంతోషపడతారన్నారు. ఈ




కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే లెనిన్ నగర్‌లోని కార్డ్స్ స్కూల్‌లో మహిళా దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ డిప్యూటి డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్, హెచ్ఎం లత, దయామణి తదితరులు పాల్గొన్నారు. తిరుమల ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల్లో కూడా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా టీచర్లను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఆసరా వే టు న్యూలైఫ్ ఆసరా చారిటబుల్ ట్రస్ట్, ది హెల్ప్ ట హోస్టస్ రవి ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ సైదాబి, పుష్ప, మౌనిక, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి సాగరమాత

### -పీఠాధిపతి పిల్లి ఆంథోని

**విజయపురిసౌత్, మార్చి 8 ప్రభాతవార్త:** భక్తులకు దర్శనమిస్తూ కోరిన కోరికలు తీర్చే తల్లి సాగరమాత అని నెల్లూరు సహవారస పీఠాధిపతులు పిల్లి ఆంథోని అన్నారు. సాగరమాత మహోత్సవాలు రెండో రోజైన శనివారం ఆలయంలోని జపమాల క్షేత్రంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో జరిగిన సమిష్టి దివ్యబలిపూజలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రైస్తవ భక్తులంతా సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సాటివారిని ఆదరించడం, ప్రేమను పంచిపెట్టడం క్రైస్తవ్యంలో ప్రధానమన్నారు. సృష్టికర్త సైతం అమ్మ ద్వారానే ఈ లోకానికి వచ్చాడన్నారు. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనంతకరమైన విషయమన్నారు. గురువులు చిన్నాబత్తిని కిరణ్‌కుమార్, తుమ్మా కరుణాకరరెడ్డి, పామిశెట్టి బాలస్వామి, ఆర్.రాజు, అల్లం చిన్న శౌర్రెడ్డిలు దివ్యబలిపూజ కార్యక్రమాలు చేపట్టారు. గురుశ్రీ రవికుమార్ భక్తులకు ఆహ్వానం, జపమాల, స్తుతి ఆరాధన, వాక్య పరిచర్య చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. సాయంత్రం కోలాటం ప్రదర్శించారు. రాత్రి 7.30 గంటలకు కొవ్వొత్తులతో తేరు ప్రదక్షిణ, రాత్రి 8 గంటలకు సాగరమాత బృందం చే సాగరమాత మహిమలు బుర్రకథ ప్రదర్శించారు. ఆర్సీఎం, మాచర్ల సెయింటాన్స్, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాత్రి 9 గంటలకు సిలువధారి బైబిల్ నాటకం ప్రదర్శించారు. భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.



## ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు


**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలను శనివారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ఎంపికలను పర్యవేక్షించారు. దివీస్ ఫార్మా ల్యాబొరేటరీస్ ప్రాంగణ ఎంపికలను నిర్వహించడం సంతోషమన్నారు. బి ఫార్మసీ, ఎంఫార్మసీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 20 మంది విద్యార్థులు వివిధశాఖల ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఫార్మసీ పరిశ్రమల నుండి ప్రాంగణ ఎంపికలను నిర్వహించడం జరుగుతుందని, నూటికి నూరుశాతం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవభూషణ్‌రావు, డి.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఎన్ఈసి విద్యార్థుల రక్తదానం

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ సృజన, వైస్ ఛైర్మన్ శరత్‌బాబు, కోశాధికారి జి.మురళీకృష్ణ, రెహంతుల్లా, డాక్టర్ మురళీధర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సతీమణి డాక్టర్ అదితి డాకు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రక్తం సకాలంలో అందకపోవడం వలన కొందరు ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలలో అరుదైన రక్త గ్రూపులు గుర్తించి వారి వివరాలను రికార్డు చేయాలని, అత్యవసర సమయాలలో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమానికి సహకరించిన కళాశాల యాజమాన్యం, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపోలో శనివార ం నూతన బస్ సర్వీసును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారంభించారు. గుంటూరు - నరసరావుపేట మధ్య ప్రయాణికుల కొరకు నాన్‌స్టాప్ బస్సును ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించి పచ్చజెండా ఊపి బస్సులో కొద్దిదూరం ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల పనులను పున:ప్రారంభించాలి

**బాపట్ల,మార్చి08,ప్రభాతవార్త:** బాపట్లలో నిర్మాణ దశలో ఆగిపోయిన మెడికల్ కళాశాల పనులను తిరిగి మరలా పున:నిర్మించాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి అన్నారు.శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల విషయంలో మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి ఆవేదన చెందారు.ఇది పేద బడుగు వర్గాల కోసం ఆవేదనని మెడికల్ కళాశాల అనేటువంటిది రెండు శాఖల మధ్య జరిగిన ఒప్పందం. రెవిన్యూ వారు స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్మించేలాగా చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వం నిర్మిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందిని ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామితో మెడికల్ కళాశాల నిర్మాణం జరిగితే అది ఒక ప్రైవేటు కళాశాల గానే అయిపోతుంది కాని ప్రజల భాగస్వామ్యం ఉండదన్నారు. ప్రజలకు మేలు జరగదు. అంత పెద్ద ఆలోచనతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే పూర్తి చేయాలి అనే ఉద్దేశంతో ఆయన 17 మెడికల్ కళాశాలను ప్రారంభించారన్నారు. మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మిస్తే ప్రజలకు మేలు జరుగుతుందిని ఆరోగ్యపరంగా ప్రజలకు అన్ని విధాలుగా ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేద మధ్యతరగతి వారు సైతం మెడికల్ విద్యను అభ్యసించవచ్చు అనే గొప్ప ఆలోచనతో మెడికల్ కళాశాలలను ప్రారంభించారన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాపట్లకు వచ్చిన మెడికల్ కళాశాల కూడా మరో ప్రాంతానికి వెళ్లాల్సింది అప్పట్లోతాను కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఏర్పాటు చేయటం వలన జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి బాపట్లలోని జమ్ములపాలెం ప్రాంతం వైపు ఏర్పాటు చేయటానికి కృషి చేశానన్నారు.జమ్ములపాలెం ప్రాంతానికి మేలు జరగటంతో పాటు గుంటూరు బాపట్ల రోడ్లో నుంచి కూడా ఒక 80 అడుగుల రోడ్డును మెడికల్ కళాశాలకు అనుసంధానం చేయాలని ఒక గొప్ప ఆలోచన చేయటంజరిగిందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాల నిర్మాణాలు జరిగితే పేద ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుందని ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి ఈ కళాశాలల యాజమాన్యాలు వెళ్ళిపోతాయి. అలా జరగకుండా ఉండాలి అంటే దీనిపైన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలి. ప్రజల్లో వ్యతిరేకత రావాలన్నారు.మెడికల్ కళాశాల ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం జరిగితే నష్టం తనకు కాదని బాపట్ల ప్రాంతానికి పేద ప్రజలకని ఈ విషయాన్ని అర్థం చేసుకుని పార్టీలకు అతీతంగా దీనిని ఒక ఉద్యమంగా మలచి మెడికల్ కళాశాలను కచ్చితంగా ప్రభుత్వమే నిర్మించాలని నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు..



## పి4 సర్వేను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాసరావు



**కర్లపాలెం,మార్చి08,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలను ఎంపీడీవో అద్దూరి శ్రీనివాస్రావు పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న పి4 సర్వే మార్చి 8వ తేదీ నుండి మార్చి 18 వరకు జరుగుతుందని ఈ సర్వే లో భాగంగా పెద్ద గొల్లపాలెం సచివాలయం పరిధిలో ఉన్నటువంటి సర్వేలను పరిశీలించారు.ఆయన వెంట కార్యాలయ సిబ్బంది శ్రీనివాస రావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలి

**బాపట్ల,మార్చి08,ప్రభాతవార్త:** మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ పాలపర్తి మీనా మనోజ్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలపర్తి మీనా మనోజ్ మాట్లాడుతూ మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు .బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. మహిళలు చదువుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థానంలో తన కాళ్లపై తానే నిలబడుతారని పేర్కొన్నారు. అనంతరం నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఎన్ సి సి డే వేడుకలలలో పాల్గొని టగ్ అఫ్ వార్ 8మంది క్యాడెట్స్, డ్రిల్ లో 22మంది బహుమతులు గెలుచుకున్న ఎన్సిసి క్యాడెట్స్ ను మరియు స్పోర్ట్స్ లో పాల్గొని బహుమతులు సాధించిన సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని అభినందించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస రావు,ఎన్.సి.సి కేర్టేకర్ నవబాను, హెచ్.ఓ.డి మహాలక్ష్మి, కోఆర్డినేటర్ ఏ.వి ముత్యాలమ్మ, కళాశాల విద్యార్థినీలు ఎన్సి.సి క్యాడేట్స్ పాల్గొన్నారు.



## గొట్టిపాటి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేటటౌన్, మార్చి8, ప్రభాతవార్త:** పట్టణంలోని సాదినేని చౌదరయ్య క్రీడా ప్రాంగణం నందు ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరక్టర్ గొట్టిపాటి ప్రసాదరావు కుమారుడు గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శనివారం మాజీమంత్రి,నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్యచౌదరి, సాదినేని హనుమంతురావు, గంగా శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో రంజాన్‌మాసం పురస్కరించుకొని నిత్యావసర సరుకులు పంపిణీ



**చిలకలూరిపేట, మార్చి8, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్, కెఎన్ఎ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని సుభానినగర్‌లోని 300 మంది మహిళలకు రంజాన్‌మాసం ప్రారంభమైన సందర్భంగా ఒక్కొక్కరికి రూ3వేలు విలువచేసే 13రకాల సరుకులను ఉచితంగా అందచేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఒంటరి మహిళలకు షుమారు రూ 9లక్షలు విలువచేసే సరుకులను అందచేసినట్లు అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్ జె విష్ణుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాష్టి రంగారావు, ఆస్మా, మేలుకొలుపు, అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జిజిహెచ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు తూర్పు,మార్చి8,ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి మరియు రోటరీ క్లబ్ గుంటూరు సెంటెనియల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిజిహెచ్ లోని సుశ్రుతా హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కించుకుని నారీ




నీకు నీరాజనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ఆసుపత్రి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న మహిళా డాక్టర్లను, నర్సింగ్ సిబ్బందిని, శానిటేషన్ సిబ్బంది నీ రోటరీ క్లబ్ స్టార్ మహిళా పురస్కారాన్ని రోటరీ క్లబ్ పెద్దలు, సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ అందించి సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రమణ మాట్లాడుతూ ఎంతో కాలంగా మహిళలు వారి పరిసరాల్లో అసమానతలకు గురి కాబడుతున్నారు అని ఎన్ని చట్టాలు వచ్చినా ఈ అసమానతలు ఇంకా సమాజంలో ఉండటం చాలా బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు రోటరీ క్లబ్ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక మాతృ మూర్తి గా, ఓ అక్కగా, చెల్లిగా, భార్యగా తన బాధ్యతను నిర్వహిస్తూ పురుషునికి చేదోడు వాదోడుగా ఉండే మహిళలను ఈ విధముగా సత్కరించుకోవడం చాలా ఆనందముగా ఉంది అనీ తెలియజేసారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెన్టేనియల్ అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు వీర రాఘవ, కార్యదర్శి నవీన్ చక్రవర్తి, సభ్యులు కందిమల్ల స్వప్న, హారీషా సరిపూడి, పేరవల్లి కీర్తి, వైద్య, నర్సింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## మిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ కందిమళ్ల జయమ్మకు సన్మానం

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సేవా రంగాలలో విశేష కృషి సల్పిన ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మను మిత్ర సర్వీస్ సొసైటీ సభ్యులు శనివారం స్థానిక



కెజె ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ సేవలకు సత్కారం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నెలకొల్పి ఎందరో మహిళలకు కుట్టుమిషన్లు నేర్పించి మహిళలు స్వశక్తితో ఎదిగే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. వృద్ధుల కోసం మండలంలోని మురికిపూడి గ్రామంలో 3 ఎకరాల విస్తీర్ణంలో వృద్ధాశ్రమం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరణం విజయలక్ష్మి, కందిమళ్ల నారాయణమూర్తి, బి శ్రీనునాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఎస్ నాగరాజు తదితర మిత్ర సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిఆర్‌ఎన్‌ఎస్‌సివిఎస్ కళాశాల క్యాంపస్ సెలక్షన్స్‌లో 22మంది ఎంపిక

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** పట్టణంలోని డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో ప్రతిభ కనపరిచిన 22మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు. మల్టి నేషనల్ కంపెనీలైన కనెక్ట్ సొల్యూషన్స్, ఆల్డీజి కంపెనీలచే




విద్యార్థులకు ఉపాధి అవకాశాల కోసం కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, యంవిఎస్ కుమార్, బేతంచర్ల రామకోటేశ్వరరావు, బచ్చు రామలింగేశ్వరరావు, ఎట చుండి వెంకన్నరావు, అజయ్ గోవిందరాజు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త: పవిత్ర రంజాన్‌మాసాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పట్టణంలోని స్థానిక విశ్వనాథ్ థియేటర్ ఆవరణలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొని ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ రంజాన్‌మాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు ఉండి సమాజంలో ప్రతి ఒక్కరిని సుఖసంతోషాలతో జీవించాలని, అందరూ ఐకమత్యంతో మెలగాలని ఆ అల్లాను వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, ఏవియం సుభాని పలువురు ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## భాజపా కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు తూర్పు,మార్చి8,ప్రభాతవార్త :** శనివారం గుంటూరు మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బిజెపి జిల్లా కార్యాలయం నందు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.



మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమల్లేశ్వర్ మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళా పక్షపాతిగా మహిళలకి ఉన్నతమైన స్థానాన్ని కల్పించి మహిళా సాధికారత ఏర్పడే దానికి అనేక రకాల పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది పథకాలను ప్రతి ఒక్కరూ కూడా ఉపయోగించుకొని మహిళా సాధికారత పొందాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యామినిశర్మ మాట్లాడుతూ ఎప్పుడైతే పథకాలు మహిళల కోసం ఏర్పాటు చేశారు 8 పథకాల గురించి మహిళలకు ఉపయోగ పడేటట్టు అవగాహనపరిచారు. డాక్టర్ శనక్కాయల రాజకుమారి మాట్లాడుతూ అవయవ దానాలు గురించి మహిళలకి అవగాహన పరుస్తూ మహిళలు ఆరోగ్యంగా ఆర్థికంగా ఎదగాలని విద్య పరంగా అన్ని రంగాల్లో కూడా ముందుకు ఎదగాలని మాట్లాడడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యామిని శర్మ ముఖ్యులుగా డాక్టర్ రాజకుమారి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపాటి స్వరూపరాణి పార్టీ ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, గాన కళావతి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వాణి వెంకట మహిళా మోర్చా సెక్రెటరీ మహాలక్ష్మి పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు అందరు ఈ పాల్గొనడం జరిగింది

## పేదలకు కార్పొరేట్ వైద్యం చేరువ కావాలి

### కేర్ డెంటల్ కాలేజీలో అధునాతన పరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,మార్చి8,ప్రభాతవార్త :** పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. కేర్ డెంటల్ కాలేజీలోని రేడియాలజీ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్/త్రిడీ పరికరాలను ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అధునాతన వైద్య సేవలను అందించడంలో కేర్ డెంటల్ హాస్పిటల్ పాత్ర చెప్పుకోదగినదని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పేద ప్రజలకు వైద్యానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. ఆపదలో ఉన్న రోగులను ఆదుకోవడం దేవునితో సమానమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## మహిళల భాగస్వామ్యం పెరిగితేనే దేశ రాజకీయాల్లో మార్పుసాధ్యం

**గుంటూరు కల్చరల్, మార్చి 8,ప్రభాతవార్త :** ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ మాటల్లో మాత్రమే మహిళలను అందలం ఎక్కించడం కాకుండా రాజకీయాల్లో, చట్టసభల్లో సముచిత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అవగాహన సంస్థసభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన మాట-పాట కార్యక్రమంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, కవి విజయశ్రీ మాట్లాడుతూ మహిళల శక్తి సామర్ధ్యాలను అన్ని రంగాల్లో సమానప్రాతినిధ్యంలో ఉపయోగించుకోగలిగితేనే సమాజం మరింత అభివృద్ధి చెందగలుగుతుందనేది వాస్తవమన్నారు. 2047నాటికి అన్ని రంగాల్లో మహిళలకు ఉపయోగించుకోవడం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవయిత్రులు వై.పద్మావతి, పింగళి భాగ్యలక్ష్మి, విశ్రాంత ప్రిన్సిపాల్ సిహెచ్ సుశీల, మహిళా నాయకురాలు మాధవిలు ప్రసంగించారు.



## సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి8,ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యచికిత్స కోసం తగిన సహాయం అందించాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్న పేదలకు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం



రూ40లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 45మంది పేద లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవటానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ముఖ్యంగా వివిధరకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించుతున్నట్లు తెలిపారు. రూ 25లక్షలు ప్రతి కుటుంబానికి ఆరోగ్యభీమా అందించేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, కార్యదర్శి మద్దుమాల రవి, కుర్రా రత్తయ్య, దండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**మంగళగిరి,మార్చి 8,ప్రభాతవార్త :** మంగళగిరి బైపాస్ రోడ్డులోని వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ కూడా ఈ రోజుని ఒక పండుగ రోజులా జరుపుకుంటారని ,ఈ భూమ్మీద ఉన్న జీవరాసులనీ ంటికి కూడా మాతృమూర్తి తల్లి చాలా గొప్ప ప్రాధాన్యత ఉందన్నారు.అంతర్జాతీయ మహిళా



దినోత్సవం సందర్భంగా తాడేపల్లి పట్టణ మహానాడు ప్రాంతానికి చెందిన గొర్రెల శ్రీనివాస్ శ్రీదేవి దంపతుల కుమార్తె గొర్రెల ప్రణీత నేషనల్ టీం నెట్‌బాల్ కి ఒకసారి, జోన్ ఇంటర్ యూనివర్సిటీ లో 2 సార్లు,ఆలిండియా ఇంటర్‌యూనివర్సిటీ నెట్‌బాల్ 2సార్లు ఎంపికై ఆడినందుకు ప్రణీతకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు,గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు పచ్చల రత్నకుమారి,మల్లవరపు సుధారాణి,మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి,మంగళగిరి మండలం అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ,దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళాల హక్కులు కాపాడాటం ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే

**నరసరావుపేట , మార్చి 8 ప్రభాతవార్త :** సమాజంలో మహిళాల హక్కులు కాపాడాటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు అన్నారు. శనివారం స్దానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ ఎన్జీవో సంస్ద అధ్యక్షులు ఆర్‌కె దుర్గ పద్మజను ఘనంగా సత్కారించారు. పారిశుద్య మహిళా కార్మికులను పలువురికి సత్కారంచేసారు. వారికి ప్రత్యేకమైన రిప్లేకర్టర్ జాకెట్లు పంపిణి చేసారు. జాకెట్లను అందించిన రోడ్‌సేప్టి సంస్ద అధ్యక్షులు, సభ్యులను అభినందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించే ప్రోత్సాహంతో మహిళాలు పారిశ్రామిక రంగంలో రాణించాలని ఎమ్మెల్యే




అకాంక్షించారు.స్దానిక నియోజకవర్గంలో మహిళాలకు అవసరమైన కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సైతంభేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, బంగారయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌లో పలు కేసులు రాజీ

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** లోక్‌అదాలత్‌లో పలు కేసులను న్యాయమూర్తులు శనివారం రాజీ చేశారు. మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మొదటి బెంచ్ సబ్ కోర్టు పరిధిలో ఉన్న కేసులు, పిఎల్‌సిలు పరిష్కరించబడ్డాయి. న్యాయమూర్తి విజయ్‌కుమార్ రెడ్డి, అదాలత్‌సభ్యులు దివ్వెల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



రెండవ బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు, రెండవ అదనపు సివిల్ కోర్టు పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించారు. ప్రధాన సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ న్యాయమూర్తిగా, సభ్యులుగా గంటా వెంకటశివ లు పాల్గొన్నారు.

## ఇర్మియా మరణం వామపక్షాలకు తీరని లోటు

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** ఇర్మియా మరణం వామపక్షాలకు తీరని లోటని సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో గుర్రం జాషువా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇర్మియా సంస్మరణ సభను నిర్వహించారు. వారు ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్‌గా చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, గణిత మహాసభ రాష్ట్ర నాయకులు కె.ఆంథోని, టీచర్ మాతంగి సాంబశివరావు, నాయకులు ఎస్.ఎం.సుభాని, న్యాయవాది బత్తిన శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌షెఫర్డ్ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు, మార్చి 8 ప్రభాతవార్త :** గుడ్‌షెఫర్డ్ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లలితకుమారి అధ్యక్షత వహించారు. పల్లోటి విచారణ గురువులు ఫాదర్ భాస్కర్ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు విద్యావంతులు అయినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మాజీ ఏఈ రవిశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఎంతో మంది నాయకులు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఇందిరాగాంధీ, సరోజినినాయుడు, సావిత్రిబాయి పూలే వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సిస్టర్ విన్నరసి మాట్లాడుతూ ఆడపిల్లల చదువు ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు రాజకుమారి మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన 112, 181, 1098 నెంబర్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అనిల్, డాక్టర్ బుల్లయ్య, సిస్టర్ డియానా, సిస్టర్ గ్రేసి, సంస్థ సిబ్బంది, అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మగువలే సృష్టికి మూలం : గాదె

**గుంటూరు తూర్పు,మార్చి8,ప్రభాతవార్త :** మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి, టైమ్స్ ఆఫ్ ఇండియా వారిచే బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం కవిత, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు ఎదుగుదలకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం లాంటి కార్యక్రమాలతోపాటు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి సబ్సిడీలను కూడా ఈ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. అలాగే టైమ్స్ ఆఫ్ ఇండియా బెస్ట్ సర్వీస్ అవార్డు గ్రహీత ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం. కవిత మాట్లాడుతూ ఇంటితోపాటు సమాజాన్ని కూడా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మగువల దేనని, ఇంట్లో మన పిల్లల్ని సరైన పద్ధతిలో పెంచితే సమాజం కూడా మంచి పద్ధతుల నడుస్తుందని తెలియజేశారు. మన ఇంట్లో ఉన్న మగ పిల్లలకు స్త్రీల పట్ల ప్రవర్తించాల్సిన తీరును చెప్పాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాదె వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మగువలే సృష్టికి మూలమని, ఈ సృష్టి కేవలం వారి వలనే నడుస్తుందని అన్నారు. అలాగ్నే మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం ఏర్పాటు చేయడం కేవలం నామ మాత్రమేనని, ప్రతిరోజు మహిళలదే నని, వారు లేకుండా రోజు గడిచే పరిస్థితి లేదని అన్నారు. అలాగే మగువలు ప్రతి రంగంలో రాణించాలని, మహిళా పారిశ్రామికవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఎదగాలని ఆశించారు. అలాగే జనసేన పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని, జనసేన పార్టీ మహిళా విభాగానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంత ఇష్టంగా వీర మహిళా విభాగం అని పేరు పెట్టుకోవడం లోనే పవన్ కళ్యాణ్ కి మహిళల పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. అందులో భాగంగానే ఇటీవల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గని జనసేన పార్టీ తరపున స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ గా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అలాగే కష్టపడిన ప్రతి వీర మహిళకి పార్టీలో పవన్ కళ్యాణ్ గారు సముచిత స్థానం కల్పిస్తారని, ఎవరో కూడా కంగారు పడొద్దు అని, నాయకుడు మీద నమ్మకంతో ముందుకు సాగాలని తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి వీర మహిళను శాలువాతో, పూలతో సత్కరించారు. అలాగే మహిళా నాయకులు మరియు వీర మహిళలందరూ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం తనకు ఎంతో ఇష్టంగా ఉందని, అలాగే గుంటూరు జిల్లాలో గాదె నాయకత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ మహిళలందరూ పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని, జనసేన పార్టీలో మహిళలందరికీ ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అలాగే మన సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందు తరంలో ఉన్న మహిళలను, అలాగే నేటి తరం మహిళలను మరి రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరం మహిళా నాయకుల మీద ఉందని తెలియజేశారు. మంచి సమాజాన్ని సృష్టించడంలో మహిళల పాత్ర చాలా కీలకమైందని అన్నారు. ఇప్పటికే మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని, రాబోయే రోజులలో పురుషుల కంటే ఎక్కువగా శ్రీను అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పెన్న రీజినల్ మహిళా కోఆర్డినేటర్ బోనీ పార్వతి నాయుడు, కోఆర్డినేషన్ కమిటీ నెంబర్ పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, మహిళా కార్పొరేటర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా మరియు పట్టణ విభాగాల మహిళా నాయకులు, వీర మహిళలు మరియు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కొల్లిపర,మార్చి 8 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా శనివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు విష్వక్షేన,పుణ్యాహవచన వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించటంవతో భక్తులు హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.



కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి,ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది.నూతక్కి వారిచే శ్రీరామాంజనేయ భక్తి సమాజం ఆద్వర్యంలో మహిళలు కోలాటం నిర్వహించారు.కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు,పోగుల రామలింగేశ్వశర్మ,కలువకొల్లు వీరభద్రయ్య,భక్తులు పాల్గొన్నారు.

## బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలు పాటించాలి

### -మండల వైద్యాధికారి సుమంత్

**కొల్లిపర,మార్చి 8 ప్రభాతవార్త:** బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలని మండల వైద్యాధికారి సుమంత్ అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపరలో వైద్యాధికారులు ఫ్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్‌ఎల్‌హెచ్‌సీ కళ్యాణి,ఎఎన్‌ఎం మణెమ్మ,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరులో జరిగే దర్నాను జయప్రదం చేయాలి

### -ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి

కొల్లిపర,మార్చి 8 ప్రభాతవార్త: ఈ నెల 10 వ తేదీన గుంటూరులో వ్యవసాయ కమీషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివసాంబిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని మున్నంగి,వల్లభాపురం,



అన్నవరం గ్రామాల్లో రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు పూర్తిగా ధరలు పడిపోయాయన్నారు.కార్యక్రమంలో లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి,అచ్యుత సురేష్,మాధవరెడ్డి,బొట్టు కోటిరెడ్డి,అవుతు రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోడా బండి తిరగబడి వ్యక్తి మృతి

**రాజుపాలెం, మార్చి 8 ప్రభాతవార్త :** సోడా బండి తిరగబడి యువకుడు మృతిచెందిన సంఘటన దేవరంపాడు గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గుళ్ళాపల్లి గ్రామానికి చెందిన షేక్.సలాం సోలా బండి పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. దేవరంపాడులో వేంచేసియున్న నేతి వెంకన్నస్వామి తిరునాళ్ళలో సోడాలు అమ్ముకోవాలని ఉదయాన్నే 7 గంటలకు దేవరంపాడుకు బయల్దేరాడు. గ్రామ సమీపంలోకి చేరుకునే సమయంలో సోడా బండి అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్ళింది. అతనిపై బండి పడటంతో సలాం అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు తెలియజేశారు. ఎస్.ఐ. వేణుగోపాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మహిళలు సమాజానికి వెన్నెముక

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలు సమాజానికి వెన్నెముక అని గంగాధర్ జానకిరామయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సుజాతను, ఆర్‌ఎంఒ శోభారాణిని ప్రజాచైతన్యభారతీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొన్నారు.



సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళలకు వారు శుభాకాంక్షలను తెలియజేశారు. తల్లిగా, సోదరిగా, కూతురుగా, భార్యగా, స్నేహితురాలుగా, అధ్యాపకురాలుగా, శాస్త్రవేత్తగా ప్రత్యేక ముద్ర వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ప్రేమ్‌కుమార్, ఆంజనేయులు, మల్లేశ్వరరావు, ప్రసాద్, నాసరయ్య, హరిబాబు, రామకోటయ్య పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**పెదకూరపాడు, మార్చి 8 ప్రభాతవార్త :** సృష్టికి ప్రతి రూపం మహిళ అని సమాజానికి మార్గ నిర్దేశాలు సూచించే మహోన్నత వ్యక్తి అయిన మహిళకు వందనం అంటూ సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వేలంగిని జో ్యతి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కాంక్షించారు. ఆత్మీయతతో అనురాగాన్ని పంచే అమృతమూర్తి మహిళ అని ఆమె కొనియాడారు. మహిళ దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళకు తన తరపున శుభాకాంక్షలను తెలియజేశారు.



## గుండెపోటుతో ఒకరు మృతి

**రాజుపాలెం, మార్చి 8 ప్రభాతవార్త :** గుండెపోటుతో మండలంలోని దేవరంపాడు కొండపై కాసుల సుబ్బారావు (53) కనుమూశారు. నేతివెంకన్నస్వామి ఆలయానికి వచ్చిన సుబ్బారావు దుర్గి మండలం, ఓబులేసునిపల్లి గ్రామానికి చెందినవారు. రెండవ శనివారం తిరునాళ్ళను పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చారు. గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు 108 వాహనంతో పిడుగురాళ్ళ హాస్పటల్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నందిగామలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని నందిగామ గ్రామ పంచాయితీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ శిక్షణా కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా పంచాయితీ కార్యదర్శి భాస్కరరెడ్డి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డు జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. తొలుత నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో మహిళా ఉదో ్యగులను, సిబ్బందిని సత్కరించారు. హాకీ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన ధరణిని సన్మానించారు. గ్రామంలోని మహిళలు, ఉద్యోగిణులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## మహిళలు ఆర్ధికంగా, రాజకీయంగా ఎదగాలి : ముంతాజ్

**పెదకూరపాడు, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ మహిళలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలన్నారు. సమాజంలో గౌరవంగా బ్రతకాలి, మహిళలందరి ముఖంలో చిరునవ్వు వుండాలి అనేది నాకాంక్ష అని ఆమె అన్నారు. మహిళా సాధికారత కోసం అహర్నిశలు కష్టపడదాం. ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. అమ్మగా, చెల్లిగా, అక్కగా, భార్యగా అన్ని పాత్రలు ఒక ఆడది పోషిస్తూ ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉండి నడిపిస్తుందని ఆమె అన్నారు. మహిళ అంటే ఒక ఆదిశక్తి కాదు ప్రేమ స్వరూపిని అని ఆమె అన్నారు.



9-3Pg5.qxd:9-3Pg5.qxd 01/01/01 9:11 AM Page 1



# మహిళా శక్తితోనే మరింత అభివృద్ధి

## నారీశక్తిసే వికసిత్‌భారత్‌సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, మార్చి 8:** స్వయంసాధికారత సాధించిన మహిళాశక్తితోనే భారత్ మరింత అభివృద్ధివైపు దూసుకు వెళుతుందని నవీనభారత్ వృద్ధిలో ఆత్మనిర్భరత, స్వయంసమృద్ధి, స్వతంత్ర సాధికారత కలిగిన మహిళాశక్తితోనే సాధ్యం అవుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలకు తోడుగా పురుషుల మద్దతు లభిస్తే మరింత శ్రేయోదాయకంగా స్వయంసమృద్ధిని సాధించగలుగుతారని రాష్ట్రపతి అన్నారు. నారీశక్తిసే వికసిత్‌భారత్ పేరిట నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, అంకితభావం, కఠోరశ్రమతో ముందుకువెళ్లాలని, సమాజానికి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో రాష్ట్రపతి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతోందని, అందుకు అనుగుణంగానే కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా మరింతపెరగాలని సూచించారు. అభివృద్ధి చెందిన భారత్‌గా నిలదొక్కుకునేందుకు బాలికలకు, మహిళలకు సమున్నత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగినపుడే వారి జీవితంలో ఉత్సాహం, భయాలు ఉండవని రాష్ట్రపతి అన్నారు. దేశంలో ఏ ఒక్క కూతురు, సోదరి ఎక్కడికైనాసరే నిర్భయంగా వెళ్లగలిగే వాతావరణం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలపట్ల గౌరవం పెరిగితేనే సామాజిక వాతావరణంలో భయాలకు తావుండదని, ఇలాంటి వాతావరణం మనం కల్పించినపుడే దేశం సరికొత్త ఉన్నత శిఖరాలకు చేరుతుందని అన్నారు. కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉండకూడదని అన్నారు. తనవరకు తాను ఒక చిన్న కుటుంబంనుంచి ఒడిశాలోని పూర్తిగా వెనుకబడిన ప్రాంతంనుంచి వచ్చానన్నారు. మహిళల భాగస్వామ్యంతో సాధించిన విజయాలు మరిన్ని పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మనం 50 సంవత్సరాల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ కాలంలోనే మహిళాశక్తి అనుభూతిని ప్రగతిని సాధించిందని రాష్ట్రపతి ముర్ము హర్షం ప్రకటించారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖమంత్రి అన్నపూర్ణదేవి సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్, సీనియర్ అధికారులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయుధదళాలు, పారామిలిటరీ విభాగాల్లోని మహిళలు, అంగన్‌వాడి, ఆశా, స్వయంసహాయక బృందాల మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.



## కోట్లాదిమంది ఆశీస్సులున్న నేనే
# అందరికంటే రిచ్..
## నవ్‌సారిలో మహిళా సదస్సులో ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, మార్చి 8:** పదేళ్ల ఎన్డీయే పాలనలో మహిళాభద్రతకోసం తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని ప్రధానిమోదీ అన్నారు. అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవ్‌సారిలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడిన ఆయన మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ఒక అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ఆమెను ప్రశ్నిస్తారని, కానీ అబ్బాయిల విషయంలో అలా ఉండదని కానీ వారినికూడా ప్రశ్నించాలని, గడిచిన దశాబ్దంలో మహిళల భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు అత్యధికప్రాధాన్యం ఇచ్చామని నిబంధనలు చట్టాలు కూడా మార్చామన్నారు. అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో మరణశిక్ష విధించేలా చట్టాలు సవరించామన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని ప్రధాని అన్నారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని గాంధీజీ చెప్పిన మాటను గుర్తుచేసిన ఆయన మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా ఉండి జాతీయాభివృద్ధికి దోహదం చేస్తున్నారని అన్నారు. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలమంది ముస్లిం మహిళల జీవితాలు నాశనం కాకుండా కాపాడామన్నారు. మహిళల సారథ్యంలోని ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. కోట్లమంది తల్లులు సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తానుప్రపంచంలోనే అత్యంత సంపన్నుడినని కార్యక్రమంలో ప్రధాని అన్నారు.

# నారీ శక్తికి వందనం

## ప్రధాని ఖాతానుంచే మహిళల అనుభవాలతో పోస్టులు



**న్యూఢిల్లీ, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారీశక్తి వందనం అంటూ దేశంలోని మహిళలకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ అభివృద్ధి పథకాలద్వారా ఎన్డీయే ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషిచేస్తోందని చెప్పారు. తన సోషల్‌మీడియా ఖాతాలను మహిళలే ఈరోజు నిర్వహించారన్నారు. అందుకు తగ్గట్లుగానే మోడి ఎక్స్‌ఖాతానుంచి చెస్‌క్రీడాకారిణి ఆర్ వైశాలి వరుస పోస్టులుపెట్టారు. నేను వైశాలి. మహిళా దినోత్సవం రోజున ప్రధానిమోదీ సోషల్‌మీడియా ఖాతానుంచి పోస్టుచేయడం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. నేనొక చెస్‌ప్లేయర్. ఎన్నో టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంటుంది. ఆరో ఏటనుంచే నేను చెస్ ఆడుతున్నా. మీరు ఎంచుకున్న మార్గంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా మీకలలు సాకారంచేసుకోవడానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు అండగా నిలవాలని తల్లిదండ్రులను తోబుట్టువులను ఈసందర్భంగా కోరుకున్నట్లు తెలిపారు. నా అద్భుత కోచ్‌లు, నా తల్లిదండ్రులు అండగా ఉన్నారు. నా సోదరుడితోప్రత్యేక అనుబంధం ఉందని ఆమె పోస్టుచేశారు. ఆ తర్వాత న్యూక్లియర్ సైంటిస్టులైన ఎలినా మిశ్రా, శిల్పిసోని, మోడి ఖాతానుంచి పోస్టులుపెట్టారు. భారత దేశం సైన్స్‌పరిశోధనలకు అత్యంత అనుకూలమైన ప్రదేశం అన్నారు. మరింత ఎక్కువమంది మహిళలు ఈ రంగాన్ని ఎంచుకోవాలనికోరారు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన అనితాదేవి ప్రధాని ఖాతానుంచి తన విజయాలు తెలిపారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నానని, నాకాళ్లపై నిలబడం సొంతంగా సాధించాలన్న తపన ఉండేదన్నారు. 2016లో ఆదిశగా అడుగులువేసానని, అప్పుడే స్టార్టప్‌లపై క్రేజ్‌పెరుగుతోందని, తాను కూడా మాధోపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నాతో కలిసి పనిచేసిన మహిళలు స్వయం సమృద్ధి సాధించడం నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వారి కుటుంబాలు బాగుపడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు గౌరవాన్ని ఇస్తుందని నానమ్మకమని మీరు అంకితభావం కృషితో ముందుకు సాగాలని బలంగా అనుకుంటే ఏశక్తి మిమ్మల్ని ఆపలేదనంటూ తన స్టోరీ వెల్లడించారు. తర్వాత ఫ్రాంటియర్ మార్కెట్ సిఇఒ అజైతాషా, డాక్టర్ అంజలీ అగర్వాల్‌లు కూడా తమ ప్రయాణం గురించి వెల్లడించారని తెలిపారు.



## చైనా, పాకిస్థాన్‌ల మధ్య కుట్రపూరిత సంబంధాలు
### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, మార్చి 8:** చైనా, పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈ మేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధం ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్న కొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యాటకం పెరిగిందన్నారు.

## నటి రన్యారావు శరీరంపై పలు చోట్ల గాయాలు..
# వెల్లడించిన డిఆర్ఐ



**బెంగళూరు, మార్చి 8:** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. కేసు విచారణలో భాగంగా నిందితురాలు గురించి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సంచలన విషయాలు బయటపెట్టింది. రన్యారావు శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. రన్యారావు విఐపి ప్రోటోకాల్స్‌ను దుర్వినియోగం చేస్తూ ఓ సిండికేట్ ముఠా బంగారం దందాలో భాగమైనట్లు గుర్తించామని డిఆర్ఐ తెలిపింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలాకాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి ఏజెన్సీకి తెలిపింది. దీంతో అవసరమైన వైద్య సహాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. నిందితురాలు దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించడం లేదని డిఆర్ఐ కోర్టుకు తెలిపింది. కోర్టులో ప్రవేశపెట్టగానే న్యాయమూర్తి ముందు నటి కంటతడి పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఈ కేసుకు సంబంధించి మూడు రోజులపాటు విచారించేందుకు డిఆర్ఐకు అనుమతిస్తూ సంబంధిత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. రన్యారావు నుంచి డిఆర్ఐ అధికారులు ఇప్పటికే 14.2 కిలోల బంగారు బిస్కెట్లు, సుమారు రూ.2.06 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.2.67 కోట్ల నగదు జప్తు చేసుకున్నారు. గత ఆరునెలల్లో ఆమె 27 సార్లు దుబాయ్‌కు వెళ్లి వచ్చిందని, దాంతో పాటు సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకు ఆమె ప్రయాణించినట్లు డిఆర్ఐ అధికారులు తాజా విచారణలో గుర్తించారు. మరోవైపు సంఘవిద్రోహ శక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక విచారణలో గుర్తించిన అధికారులు ఆ దిశగా విచారిస్తున్నారు.కాగా బెయిల్ కోసం ప్రత్యేక న్యాయస్థానంలో రన్యారావు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

# ‘మహిళా సమృద్ధియోజన‘ ప్రారంభించిన ఢిల్లీ సర్కారు

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా బిజెపి ఢిల్లీప్రభుత్వం మహిళా సమృద్ధియోజన పథకాన్ని ప్రారంబిస్తున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు శనివారం నుంచే ఈపథకం ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని జెఎల్ఎన్‌స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఈ ప్రకటనచేసారు. అంతకుముందే ఢిల్లీకేబినెట్ ఈ పథకాన్ని ఆమోదించింది. ఢిల్లీసీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ మహిళా సమృద్ధియోజన మహిళల ఆర్థికాభివృద్ధికి నిర్దేశించిందన్నారు. ఢిల్లీ మహిళలు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారికి నెలనెలా రూ.2500 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు. ఈపథకానికి రిజిస్ట్రేషన్ కూడా వెంటనే ప్రారంభిస్తున్నట్లు రేఖాగుప్తా



తెలిపారు. రిజిస్ట్రేషన్ల కోసం ఢిల్లీ ప్రభుత్వం ఒక ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించనున్నది. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించారు. లబ్ధిదరుల పరిశీలన, అర్హత ప్రమాణాల తనిఖీలను కూడా ఈ వెబ్‌సైట్‌ద్వారానే నిర్వహిస్తారు. ప్రభుత్వంలోని ఐటి విభాగం ఇందుకు సంబందించి వివిధ శాఖలనుంచి డేటాను కూడా సమీకరిస్తోంది. ఇతర శాఖల్లోని మహిళా లబ్ధిదారుల వివరాలను కూడాసేకరిస్తోంది. అర్హులైన లబ్ధిదారులు ఢిల్లీ నివాసితులయి ఉండాలని, 18 నుంచి 60 ఏళ్లలోపు వారయి, మూడులక్షల సాలీనా ఆదాయం కలిగి ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారయి ఉండాలని నిబంధనలు విధించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఇప్పటికే ఆరినతక సాయం పొందుతున్నవారు కూడా అనర్హులని తేల్చింది. వితంతు పింఛన్, వృద్ధాప్యపింఛన్‌పొందేవారు కూడా ఈ పథకానికి అర్హులు కాదు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, అడ్రస్‌ప్రూఫ్, రిజిస్టరు అయిన మొబైల్‌నంబరులు ఈ ప్రక్రియకు మూలంగా ఢిల్లీసర్కారు ప్రకటించింది. సుమారు 15నుంచి 20 లక్షలమంది మహిళలు ఈ పథకం కింద లబ్దిపొందగలరని తేలింది. ఈపథకం అమలుతో ప్రభుత్వంపై సాలీనా సుమారు ఐదువేల కోట్ల భారం పడుతోంది.

# ఎన్టీపీసి డిజిఎం కాల్చివేత
### హజారిబాగ్‌లో
## దుండగుల ఘాతుకం

**రాంచి, మార్చి 8:** ఎన్టీపీసికి చెందిన డిప్యూటి జనరల్‌మేనేజర్ కుమార్ గౌరవ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. హజారిబాగ్‌లో జరిగిన ఈ సంఘటనలో గౌరవ్‌ను అతి సమీపంనుంచే కాల్పులుజరపడంతో లోతైన బుల్లెట్‌గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. హజారిబాగ్ ఎస్పీ అరవింద్ కుమార్‌సింగ్ మాట్లాడుతూ డిజిఎంను తుపాకితో కాల్చిచంపారని ధృవీకరించారు. పోలీసులు ఇందుకోసం ప్రత్యేకబృందాలు ఏర్పాటుచేసి గాలింపుచర్యలు ముమ్మరం చేసామన్నారు. హజారిబాగ్‌లోని కట్కామ్‌డాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతాహా ప్రాంతంలో ఈసంఘటన జరిగినట్లు తేలింది. కుమార్‌గౌరవ్ ఎన్టీపీసి కెరెడారి ఆఫీసులో డిజిఎంగా డిస్పాచ్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు. శనివారం ఉదయం ఆయన డ్యూటీకి వెళుతుండగానే నేరగాళ్లు ఆయనపై కాల్పులుజరిపారు. తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే మరోటి జరిగింది. నేరగాళ్లు రిత్విక్ కంపెనీకి చెందిన జీఎంను కాల్చి చంపారు. కాగా శనివారం నాటి కాల్పులసంఘటనతో ఎన్టీపీసి అధికారులు,సిబ్బందిలో భయాందోళనలు పెరిగాయి. హజారిబాగ్‌లోని బార్కగాంవ్‌లో అనేక ఎన్టీపీసి ప్రాజెక్టులు అమలవుతున్నాయి. కెరేదారి ప్రాంతంలో కూడాప్రాజెక్టులున్నాయి.

# కాలిఫోర్నియా గవర్నర్‌గా కమలాహారిస్ పోటీ!




**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిస్తోంది. ఈ మేరకు పాలు వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దైరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ,న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపు నిచ్చారు.

# ఇజ్రాయెల్ టూరిస్టు, మహిళా ఆపరేటర్‌లపై గ్యాంగ్‌రేప్

## నిందితుల్లో ఇద్దరు అరెస్టు, మరొకరికోసం ముమ్మరగాలింపు

**కొప్పల్, మార్చి 8:** హంపి ప్రాంతంలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారంజరిగిన సంఘటన కర్ణాటకలో వెలుగులోకి వచ్చింది. ఇద్దరు మహిళల్లో ఒకరు ఇజ్రాయెల్ మహిళ కావడంతో ఇపుడు ఈ అంశం అంతర్జాతీయస్థాయికి వెళుతుందన్న ఆందోళన పెరిగింది. వారితో వచ్చిన ముగ్గురు పురుష పర్యాటకులను తీవ్రంగా హింసించి సమీపంలోని కాలువలోకి తోసవేసారు. ఈసంఘటనకు సంబంధించి మల్లేష్ అలియాస్ హండిమల్ల(22), చేతన్‌సాయి(21) అనే ఇద్దరు యువకులను అరెస్టుచేసినట్లు తెలిపారు. మూడో నిందితుడికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు హంపి పోలీసులు తెలిపారు.రాత్రి 11 గంటల సమయంలో ఈ సంఘటన జరిగిందని గుర్తించారు. ఇజ్రాయెల్ టూరిస్టుతో పాటు హోంస్టే ఆపరేటర్, మరో ముగ్గురు పురుష టూరిస్టులు తుంగభద్ర కాలువ ఎడమగట్టువైపు కూర్చుని సేద తీరుతున్నారు. సానాపూర్ సరస్సు ప్రాంతంలో వారు గిటార్ వాయిస్తూ సంగీతాన్ని ఆస్వాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురు టూరిస్టుల్లో ఒకరు అమెరికా నుంచి కాగా మరో ఇద్దరు ఒడిశా, మహారాష్ట్రకు చెందినవారని తేలింది. మోటారుసైకిల్‌పై వచ్చిన ముగ్గురు యువకులు తమవైపు దూసుకువచ్చి పెట్రోలు ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారని, అయితే సమీపంలో ఎక్కడా పెట్రోలు బంకులు లేవని చెప్పానని నిందితులు రూ.100 కావాలని డిమాండ్ చేసారని హోమ్‌స్టే ఆపరేటర్ తెలిపింది. పదేపదే ఒత్తిడిచేస్తుండటంతో ఒడిశా పర్యాటకుడు 20 రూపాయలు ఇచ్చాడని, ఆ తర్వాత ముగ్గురు నిందితులు వాదనకు దిగి రాళ్లతో తలలు పగులగొడతామని బెదిరించారన్నారు. కన్నడం, తెలుగులో మాట్లాడిన నిందితులు పర్యాటకులను అసభ్యంగా దూషించడం ప్రారంభించారు. ముందు హోంస్టే ఆపరేటర్‌ను, ఇజ్రాయెల్ పర్యాటకురాలిపైనా అత్యాచారం చేసారని, ముగ్గురు పురుష పర్యాటకులను కాలువలోకి తోసివేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. ముగ్గురిలో ఇద్దరు నిందితులు హోమ్‌స్టే ఆపరేటర్‌ను తీవ్రంగా కొట్టాడని, మూడో వ్యక్తి పురుష పర్యాటకులను కాలువలోకి తోసివేసాడని ఫిర్యాదులో వెల్లడించారు. నిందితుడు ఆమెను కాలువ ఒడ్డుకు లాక్కునిపోయి చేతులు కట్టివేసి ఆమె దుస్తులు తొలగించారని, ఇద్దరు నిందితులు ఆమెను కొడుతూ హింసించి అత్యాచారంచేసారని ఆమె



బ్యాగ్‌ను కూడా దొంగిలించి ఇద్దరు మొబైల్ ఫోన్లను 9,500 నగదును దొంగిలించినట్లు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించారు. మరో నిందితుడు ఇజ్రాయెల్ టూరిస్టును కాలువ ఒడ్డుకు లాక్కునిపోయి ఆమెపైనా లైంగిక హింసకు పాల్పడ్డాడని, ఆతర్వాత మోటారుసైకిల్‌పై వెళ్లిపోయారని తెలిపారు. ముగ్గురుపురుష పర్యాటకుల్లో ఇద్దరు తీవ్రగాయాలతో బయటపడగా మరొకరు మృతిచెందారు. ఆతని మృతదేహం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గంగావతి రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో ఈసంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు మహిళలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# గుజరాత్‌లో బిజెపి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించాలి: రాహుల్‌గాంధీ



**గాంధీనగర్, మార్చి 8:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఉంటూ బిజెపి కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మన బాధ్యతలు నెరవేర్చేంతవరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు. తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా బిజెపి అందించిన పాలన విఫలమైందని, గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడంలేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైనా మార్గాన్ని చూపించలేకపో తోందని అభిప్రాయపడ్డారు. ‘గుజరాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో రెండు రకాలున్నారు. నిజాయతీగా పనిచేస్తూ ప్రజలను గౌరవిస్తూ, వారికోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకునేవారు ఒకరు. రెండో రకానికి వస్తే ప్రజలతో సంబంధాలు కొనసాగించకుండా వారితో దూరంగా ఉండటమే కాకుండా గౌరవం కూడా ఇవ్వరు. ఇందులో సగంమంది బిజెపితో ఉన్నారు’ కీలక వ్యాఖ్యలు చేశారు.



## బలవంతపు మతమార్పిడికి పాల్పడితే మరణశిక్ష
### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హెచ్చరిక

**భోపాల్, మార్చి 8:** బలవంతపు మత మార్పిడిని సహించబోమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ అన్నారు. నిందితులకు మరణశిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. దీని కోసం తమ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువస్తుందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో సిఎం మోహన్‌యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులను అనుమతించబోమని స్పష్టంచేశారు. ‘మా అమాయక కుమార్తెలపై దారుణాలకు పాల్పడే వారిపై మా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ కేబినెట్ సమావేశంలో
# మార్కోరూబియో, ఎలాన్ మస్క్ మధ్య వాగ్వాదం

**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ గొడవ పడినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డిఒజిఇ) శాఖను ట్రంప్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ శాఖ వృథా ఖర్చులను తగ్గించేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా భారీగా ఉద్యోగులను తొలగిస్తుంది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై చర్చించేందుకు ట్రంప్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. అందులో డోజ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్, విదేశాంగ మంత్రి రూబియోలు సైతం పాల్గొన్నారు. ఆ సమయంలో మస్క్ మాట్లాడుతూ రూబియో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదని, తాను మాత్రం పనిచేయని వారిని తొలగిస్తున్నానన్నారు. దీనిపై రూబియో మాట్లాడుతూ ‘ఇప్పటికే 1500 మంది ఉద్యోగులు ముందే పదవీవిరమణ చేశారు. నేను తొలగించాలంటే వారిని మళ్లీ విధులోకి తీసుకొని తొలగించాల్సి వస్తుంది’ అని వ్యంగ్యంగా సమాధానమిచ్చినట్లు సమాచారం.

**స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్:** ఇక, ఈ కథనాలపై ఓవల్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ స్పందించారు. ‘ఘర్షణ లాంటిది ఏమిలేదు. నేను అక్కడే ఉన్నా. మస్క్ రూబియోతో కలిసిపోయాడు. వారిద్దరూ అద్భుతంగా పనిచేస్తున్నారు’ అని ట్రంప్ బదులిచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్)ను ఏర్పాటు చేశారు. దీని పగ్గాలను మస్క్‌కు



అప్పగించారు. ఇందులో భాగంగా వేల మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేందుకు మస్క్ సిఫారసు చేస్తున్నారు. తాను సిబ్బందిని తగ్గించడం తోపాటు బాగా పని చేసే వారిని ఉన్నత స్థానాలకు తీసుకొస్తానని చెప్పారు. పలువురు నిపుణులు, డెమోక్రాట్లు మస్క్ చర్యలు సరైనవి కావని విమర్శలు గుప్పిస్తుండగా ట్రంప్ వాటిని ఖండిస్తూ వస్తున్నారు.

# 36 మందికి వలపు వల విసిరిన చైనా కిలేడీ!
## ఫ్లాట్ల పేరిట యువకులకు కుచ్చుటోపీ

**బీజింగ్, మార్చి 8:** ప్రేమ పేరిట వలపు వల విసిరి 36 మంది యువకులను బురిడీ కొట్టించిన కిలాడీ లేడీ ఉదంతమిది. బ్యాంకుల్లో లోన్ పెట్టించి మరి, వారితో ఫ్లాట్లు కొనిపించి ఆ తర్వాత పత్తా లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ రంగంలోని ఈ తరహా మోసం చైనాలో వెలుగుచూసింది. మీడియా కథనాల ప్రకారం లియుజియా అనే మహిళ డేటింగ్ పేరిట పలువురు యువకులను ముగ్గులోకి దింపింది. తనది హునాన్ ప్రావిన్స్ అని, షెన్‌జెన్‌లోని ఎలక్ట్రిక్ కామర్స్ కంపెనీలో పనిచేస్తున్నానని నమ్మబలికింది. ఆ మాటలు నమ్మిన యువకులు ఒకరి తెలియకుండా మరొకరు ఆమెతో ప్రేమలో పడ్డారు. అప్పుడే ఆమె వారికి ఓ షరతు పెట్టింది. రిలేషన్ మొదలెట్టాలన్నా, యువకుడి తల్లిదండ్రులను కలవాలన్నా ముందు ఒక ఇల్లు కొనాలని చెప్పింది. అందుకు తాను కూడా ఆర్థిక సాయం చేస్తానని నమ్మబలికింది. ఆమె బాధ్యతాయుత ప్రవర్తనకు ముగ్ధులై యువకులు ఆమె చెప్పినట్టుగా హుయ్‌జౌ, గాంగ్‌డాంగ్ ప్రాంతాల్లో ఇళ్లు కొనుగోలు చేశారు.



ఇక ఆ తర్వాత నుంచి ఆమె అసలు స్వరూపం బయటపడింది. పొడిపొడిగా మాట్లాడటం మొదలుపెట్టి తర్వాత ఫోన్‌లో అందుబాటులోకి రావడమే మానేసింది. ఇలా ఆమె చేతిలో 36 మంది మోసపోయారు. తాము ప్రేమించింది ఒకే అమ్మాయినని తెలిసి కంగుతిన్నారు. కొద్ది రోజుల ప్రేమతోనే అప్పులపాలై చివరకు ఇఎంఐలు కట్టలేక వాపోతున్నారు. ఫ్లాట్లు అమ్మడం కోసం రియల్ ఎస్టేట్‌కు చెందిన సంస్థ వేసిన కుట్రలో తాము బలైపోయామని లబోదిబోమంటున్నారు.

09-03pg6exHMNWJQE.qxd:09-03pg6exHMNWJQE.qxd 01/01/01 10:14 AM Page 1



# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : వైఎస్ షర్మిల

## - ఉచిత బస్సు పథకాన్ని జిల్లాల పరిధిలోకే పరిమితం చేస్తామని చెప్పడం మహిళలను మోసం చేయడమే

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు.ఓటు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్ట్‌ట్రాక్ చట్టాలు ఉన్నా..



ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు , నెలకు రూ.15 వందల ఆర్థిక సహాయం, సున్నా వడ్డీకే రుణాలు, తల్లికి వందనం అమలుపై కథలు చెబుతున్నారన్నారు.మహిళలకు ఉచిత బస్సు పథకంలో రాష్ట్రమంతటా పర్యటించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు.ఈ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయడంలో తిరకాసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రాల పర్యటన పేరుతో మంత్రులు విహారయాత్రలు చేశారని విమర్శించారు. అమలు నాటికి నియోజకవర్గ పరిధి, మండల పరిధికే పరిమితం చేస్తారేమోనని ఆమె సందేహాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రం అంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని తెలిపారు. మహిళల కోసం నెలకు రూ.350 కోట్లు ఆర్టీసికి ఇవ్వడానికి ప్రభుత్వానికి మనస్కరించడం లేదన్నారు. తక్షణమే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, దీని పరిధి రాష్ట్ర వ్యాప్తంగా ఉండాలని షర్మిల డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకాన్ని జిల్లాల పరిధిలోకే పరిమితం చేస్తామడం మహిళలను మోసం చేయడమే.



# మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

**- మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్**

**- కస్తూర్భాకళాక్షేత్రంలో ఘనంగా మహిళా దినోత్సవం**

**నెల్లూరు,కలెక్టరేట్, మార్చి 8, ప్రభాతవార్త** మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చెర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చెర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 198687లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ 2చెర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు.

తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధైర్యం, ఆత్మ గౌరవంతో ఏక్కడైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామన్నారు.



# దుర్గమ్మకు నృత్య, కోలాట నీరాజనాలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 8, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను శనివారం విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు రాయన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూషికవాహన, ముద్దుగారే యశోద, అలరింపు, దశావతారములు, కైలాసవాసా తదితర కీర్తనలకు అనుగుణంగా 17 మంది కళాకారుల బృందం ఆంధ్రనాట్య నీరాజనాలందించి భక్తుల మన్ననలందుకున్నారు.

అలాగే పశ్చిమగోదావరి జిల్లా గోపన్నపాలెంకు చెందిన శ్రీ భరత మాత కోలాట భజన బృందం కోలాట ప్రదర్శనలతో అలరించారు. ఆయా కళాకారులకు దుర్గమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. దుర్గమ్మ వారి ఆలయంలో శనివారం నిత్యపూజాదికాలు, సేవలు వేదోక్తంగా నిర్వహించగా విశేషంగా భక్తులు పాల్గొన్నారు. లక్షకుంకుమపూజ, చండీహోమం, శ్రీచక్రనవణార్చన, శాంతి కళ్యాణం తదితర సేవలలో ఉభయ దాతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భద్రతలేని మహిళలు

## గత ప్రభుత్వంలో వారికి పూర్తి భద్రత లభించేది

**- వైఎస్సార్సీసీరాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల**



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** సమాన హక్కులు, అవకాశాలు, అధికారాల కోసం మహిళలంతా గొంతెత్తి ప్రశ్నిస్తున్న రోజుల్లో ఏపీలో భద్రత కోసం మహిళలు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల అన్నారు. తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. సగర్వంగా తలెత్తుకుని ఆనందంగా జీవించడమే కాకుండా నవరత్నాల ద్వారా 90 శాతం పథకాల లబ్ధిదారులు మహిళలే ఉన్నారని తెలిపారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... మహిళా సాధికారతే లక్ష్యంగా అడుగులు పడిన ఆ రోజుల్లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ. 2.75 లక్షల కోట్లు ప్రజలకు అందజేస్తే దానిలో మూడొంతులు మహిళలే లబ్ధిదారులు.

వైయస్ జగన్ సీఎంగా దార్శనికతో వేసిన అడుగులు ఎందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయి. దిశ యాప్ ద్వారా మహిళల రక్షణకు అన్నగా నిలబడ్డారు. నిందితులను కఠినంగా శిక్షించి బాధితుల పక్షాన ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు. ఇలాంటి గొప్ప యాప్‌ను కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసింది. దిశ ప్రతులను తగలబెట్టి మహిళల రక్షణ పట్ల తమకు బాధ్యత లేదన్నట్టు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పకనే చెప్పారు. కాబట్టే ఈ 9 నెలల్లో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా నిందితులను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా అంగీకరించారు. గతేడాది జూన్ నుంచి జనవరి వరకు రాష్ట్రంలో 16,809 కేసులు నమోదైనట్లు హోంమంత్రి అనిత శాసనసభ సాక్షిగా సమాధానం ఇచ్చారు. ఒక్క కేసులోనైనా నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేశామని చెప్పలేకపోతున్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో ఒక ప్రేమోన్మాది 9వ తరగతి బాలికను నరికి చంపాడు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో అత్యాచారానికి గురై చంపేసిన బాలిక శవాన్ని నేటికీ పోలీసులు కనుగొనలేకపోయారు.

# భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు**

**చిల్లకూరు, మార్చి 8, ప్రభాతవార్త** చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను దౌర్జన్యంగా దాడులు చేసి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం గూడూరు రెండో పట్టణంలో ఉన్న బిజెపి కార్యాలయంలో గిరిజన బాధితులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ చిల్లకూరు మండలం రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను తారుమారు చేస్తూ, భూ అక్రమాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేకసార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అనేక మంది బాధితులు వాపోతున్నారన్నారు. గిరిజన బాధిత మహిళ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం మంది పాటి చంద్రశేఖర్ రెడ్డి అనే భూస్వామి ప్రభుత్వానికి వదిలిన సీలింగ్ భూములను జీవనాధారం లేని గిరిజనులమైన తమకు ప్రభుత్వము పట్టాలు మంజూరు చేసిందని అయినా కూడా కొందరు దౌర్జన్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని వారి నుండి మాకు రక్షణ కల్పించి మా భూములు మేము సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ ,పోలీస్ అధికారులను కోరుతున్నామన్నారు. రెండు రోజుల క్రితం సాగు చేస్తుండగా వెంకట రమణారెడ్డి గిరిజన మహిళనైన తనపై దాడి చేశాడని ఆయనపై చిల్లకూరు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ చిల్లకూరు మండలం చేడుమాల పంచాయతీలో ఉన్న సర్వేనెంబర్ 950, 948, లో ఆరికట్ల రమాదేవి పేరుతో కొనుగోలు చేసిన భూమిని కూడా అక్రమంగా ఆక్రమించుకొని ఉన్నాడని ఆయనపై చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సాగరమాల రోడ్డును ఆక్రమించుకున్నాడని రెవెన్యూ అధికారులు కూడా కేసు పెట్టారని తెలిపారు. ఇంకనైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించి భూఆక్రమణదారుడైన రమణారెడ్డి ఆయన బంధువులు కరుణాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు కె దయాకర్, మాజీ టౌన్ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ మా సెటిల్మెంట్ పట్టాలో మధ్యలో డొంక ఉందని మెటల్ రోడ్డు వేయడం జరిగినది, అది కాకుండా, నాలుగు ఎకరాల పొలమును దున్నివేసి, మా పొలములో మట్టిని, సుమారు 100 ట్రక్కులు వారి పొలంలో కి తరలించడం జరిగినది,

ఇది కాకుండా గత ఐదు సంవత్సరముల నుండి నా పొలమును వీరి ఆగడాలకు పైరు పెట్టుకోకుండా వదిలి వేయడం జరిగినది. అప్పటి పోలీసు రెవెన్యూ వారు కి ఎన్ని పర్యాయములు వెళ్లి చెప్పుకున్న ఫలితం లేకపోయింది ప్రభుత్వ మారిన తర్వాత పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించే విధానాన్ని బట్టి న్యాయం జరుగుతుందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ టి మోర్చా నాయకులు శ్రీనివాసులు, యువ నాయకులు సిహెచ్ నిరంజన్, శివ, తిక్కవరం గిరిజన బాధితులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 23 సఖీ నివాస్ వసతి గృహాల ఏర్పాటు

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 23 సఖీ నివాస్‌వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభం అయ్యాయి, మహిళలు, యువతుల భద్రతకు భరోసా ఇస్తూ, వసతిని కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి నివాస్ పేరిట వసతి గృహాలను నిర్మిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే ఉద్యోగినులకు తక్కువ ధరతో వసతి, భోజన సదుపాయం కల్పించడం సఖి నివాస్ ఉద్దేశం,సఖి నివాస్‌లో డార్మెటరీతో పాటు సింగిల్, డబుల్ గదులు ఏసీ నాన్ ఏసీ విభాగంలో సిద్ధంగా ఉన్నాయి. రిక్రియేషన్ హాలు, ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే సిక్ రూం అందుబాటులో ఉన్నాయి. వసతి గృహానికి అవసరమైన సామగ్రిని సిద్ధం చేసి ఉంచారు. మహిళా ఉద్యోగులకు చిన్న పిల్లలు ఉంటే వారి కోసం బేబీ కేర్ సెంటర్ ఇక్కడ ఏర్పాటు చేశారు.ఇక్కడకి మహిళలు ఎవరైనా రావచ్చు. ఉద్యోగం చేసేవారు అయినా, చదువుతున్న వారు అయినా రావచ్చు. అందరికీ కూడా వారికి తగ్గట్టు వసతి ఇస్తాం. బయట కూడా ఇలాంటి హాస్టల్స్ ఉంటాయి కానీ బయట ఇలాంటి సౌకర్యాలు ఉండవు. తక్కువ ధరకే అనేక సౌకర్యాలు ఇస్తున్నాము. బయోమెట్రిక్ కూడా ఉంటుంది దీనికోసం కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల 27 లక్షల రూపాయలను మంజూరు చేయగా మిగిలిన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం భరించింది. 2021 ఆగస్టులో పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులకు వివిధ దశల్లో బిల్లులు చెల్లించాల్సి ఉండగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో చాలా కాలంపాటు పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెండింగ్ పనులు పూర్తి చేశారు. సీఎం చంద్రబాబు సూచనతో ఇలాంటి మరిన్ని అందుబాటులోకి తేవాలన్నారు.



# అదుపుతప్పిన కారు : నలుగురికి గాయాలు

**మర్రిపాడు (నెల్లూరు), మార్చి8, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై శనివారం పొంగూరు కండ్రిక వద్ద అదుపుతప్పిన ఓ కారు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలైనాయి. క్షతగాత్రులను 108వాహనంలో ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

# మహిళలు దృఢంగా ఉంటేనే సమకాలీన పరిస్థితులను ఎదుర్కోగలరు :కవయిత్రి ఇందిరరాణి

## వాసవ్యలో ఘనంగా మహిళా దినోత్సవం

**విజయవాడ,మార్చి 8,ప్రభాతవార్త ప్రతినిధి:**మహిళలు మానసికంగా ,శారీరకంగా దృఢంగా ఉంటేనే సమకాలీన సామాజిక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొగలుగుతారని ప్రఖ్యాత కవయిత్రి పాలపర్తి ఇందిరరాణి,(హోస్టన్,యు.యస్ ) వ్యాఖ్యానించారు.విజయవాడ నాస్తిక కేంద్రంలో శనివారం వాసవ్య మహిళా మండలి,హెచ్‌సియల్ ఫౌండేషన్ సంయుక్త అధ్వర యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన.ఇందిరా రాణి మాట్లాడుతూ మహిళలు కుటుంబ. సమాజం వ్యవస్థలో విజయపథం లోకి వెళ్ళాలంటే కీలకంగా మనోస్థయిర్యంతో ఉండాలన్నారు.శారీరకంగా సమర్ధవంతంగా ఉండాలన్నారు. మన దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఆ సమయంలో కృంగిపోకుండా మానసిక స్థిరత్వాన్ని కల్గి ఉండాలన్నారు. ఆత్మ విశ్వాసాన్ని ఎన్నడూ కోల్పోకూడదని ఆమె అన్నారు. దాని కోసం ఆధ్యాత్మికత లేదా ఏ ఇతర అంశాలపై గాని మనసుని లగ్నం చేయాలన్నారు. మానసిక ఒత్తిడిని జయించడానికి పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని హితవు పలికారు. ఇప్పుడు ఎక్కువగా కావాందేశాలోని బాలికలు,యువతులు విదేశీయతపై అధికంగా తమ ఇష్టతను చూపించడం , దానిని అనుసరించడం చేస్తున్నారు. మన దేశ సంస్కృతి అన్ని దేశాల సంస్కృతి కన్నా అద్వితీయమైనదన్న విషయం మర్చిపోకూడదన్నారు ప్రతి మహిళకు ఏదో ఒక కళ ఉంటుంది,దానిని వెలికి తీస్తే గుర్తింపుతో పాటు ఆదరణ,ఆర్థిక సహకారం వస్తుందన్నారు.తద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఏ కళలో మనకు ప్రావీణ్యత ఉందో గుర్తించాలని ఆమె అన్నారు. మహిళలు ఖాళీ సమయాల్లో టివి సీరియల్లో,యు ట్యూబ్,ఫేస్ బుక్‌ల్లో సమయం వృధా చేసుకోకుండా వారికి ఏ రంగంపై పట్టు ఉందో దానిపై పట్టు సాధిస్తే కుటుంబానికి ఆర్థికంగా సహకారాన్ని అందించవచ్చని తెలిపారు.కార్యదర్శి,వాసవ్య మహిళా మండలి గోపరాజు రశ్మి సమరం మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి,వెన్నెముకలాంటి వారన్నారు.మహిళ అవకాశాలను అంఅదిపుచ్చుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వాసవ్య మహిళా మండలి ఎన్నో వృత్తి శిక్షణను కలి ్పంచిందన్నారు.తద్వారా ఆర్థికంగా వారు నిలదొక్కువడమే కాకుండా ఇతరులకు ఒక రోల్‌మోడల్‌గా ఉంటున్నారని ఆమె అన్నారు. హెచ్‌పియల్ ఫౌండేషన్‌తో గన్నవరం మండలం లోని దావాజీగూడె,వాసవ్య క్యాంపస్‌లో టైలరింగ్‌పై శిక్షణ పొందిన వంద మందికి ఈ రోజు సర్టిఫికెట్లను అందచేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.



వాసవ్యమహిళ మండలిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో ప్రసంగిస్తున్నప్రఖ్యాత కవయిత్రి ఇందిరాణి

# మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

**హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్**

**పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ తదితరులు**

**హనుమకొండ బ్యూరో, మార్చి 8, ప్రభాతవార్త:** సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ అన్నారు. శనివారం హను మకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యం లో జాతీయ లోక్‌అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, వివి నిర్మలాగీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజం లో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తి త్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొ న్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామా జిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమం లో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ హాజరై మాట్లా డుతూ 'కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోద యోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించు కోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది.

దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్య వర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయ బద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు.కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభ వస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్ని రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోన్న మహిళలు

## మంత్రి దామోదర రాజనర్సింహ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళలకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. కుటుంబాన్ని, సమాజాన్ని తీర్చి దిద్దుతున్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు కీలకపాత్ర పోషించి, సమాజ గుణాత్మక పురోగాభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి కొనియాడారు. లింగ సమానత్వాన్ని సాధించడానికి, మహిళలకు సమాన అవకాశాలను కల్పించడానికి అందరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

MN 11PAGE-GNTvFFF:MN 11PAGE-GNTv 01/01/01 10:36 AM Page 1



# మహిళల పాత్ర అనిర్వచనీయం

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు,మార్చి8,ప్రభాతవార్త :** సమాజంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, ఇల్లాలుగా, ఉద్యోగినిగా, తల్లిగా, చెల్లిగా అనేక రూపాల్లో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించే శక్తి అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ



సందర్భంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో డ్వాక్రా, అంగన్వాడీ మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరి సామర్థ్యంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు సత్వరంగా అందుతున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత, స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్తగా, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు తోడ్పాటు అందించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఇన్‌ఛార్జిమంత్రి, ఎం.పి, ఎమ్మెల్యేలు



**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన పట్టణంలో శనివారం భారీ ర్యాలీని నిర్వహించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, పెద్ద సంఖ్యలో ప్రభుత్వశాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉంటున్నారని తెలిపారు. బాల్య వివాహాలు, అత్యాచారాలు, మహిళలపై అఘాయిత్యాలు, ఈవ్‌టీజింగ్ వంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ధైర్యంగా ఆయా రంగాలలో విజయాలను అందుకుంటున్నారన్నారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఆయన తీసుకువచ్చిన ఐటి విప్లవంతో ఎంతో మంది మహిళలు పురుషులతో సమానంగా సంపాదిస్తున్నారని, కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం మహిళలకు ఇచ్చిన హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆస్థిలో సమాన హక్కులను ఇచ్చారని గుర్తు చేశారు. అదే విధంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన పలు చేతి వృత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు. లబ్దిదారులైన మహిళలకు కుట్టుమిషన్‌లు, ఆటోలు, స్వయం ఉపాధి పరికరాలను అందజేశారు. అదే విధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలను తెలియజేశారు.

# విఐటీ ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**తుళ్లూరు, మార్చి8, ప్రభాతవార్త:** విఐటీఏపి విశ్వవిద్యాలయంలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్జున



అవార్డు (షూటింగ్) గ్రహీత ఇషా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇషా సింగ్ మాట్లాడుతూ.. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయాలని సూచించారు. విద్యార్థులు తక్కువ మార్కులు వచ్చాయని బాధపడకుండా చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. వైస్ ఛాన్సలర్ డా.ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు విఐటీ ఏపి విశ్వవిద్యాలయ అడ్మిషన్లలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తొలుత విటోపియా 2025 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవ మారథాన్ ను గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విఐటీ ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.జగదీశ్ చంద్ర ముదిగంటి, డా.కృష్ణ సామి (విటోపియా కన్వీనర్), డా.ఖాదీర్ పాషా (స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్) పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్, మార్చి 8 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో శంకర కంటి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కళాశాల కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్తా శిబిరాన్ని ప్రారంభించారు. టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. కంటి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలను చేశామన్నారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా శస్త్ర చికిత్సలను ఉచితంగా చేయడం



జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి భువనేశ్వరి మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, కంటి చూపు ఎలా మెరుగుపరచుకోవాలో తెలియజేశారు. ఈ శిబిరం ద్వారా ఎంతో మందికి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కార ్యక్రమం జరిగిందని కళాశాల సెక్రటరీ నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు. శంకర కంటి ఆసుపత్రి బృందానికి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.ఎస్.సుధీర్, కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు, డాక్టర్ శ్యామ్, గంగాధర్ పాల్గొన్నారు.

# ఎంపిడివో కృష్ణకుమారికి సత్కారం

**నరసరావుపేట, మార్చి 8 ప్రభాతవార్త :** నరసరావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వి.కృష్ణకుమారిని శనివారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఘనంగా సత్కరించారు. కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో



పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో విజేతలైన వారికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బహుమతులను అందజేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఎంపిడిఓ టి.వి.కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు.

# విశిష్ట మహిళలకు విశిష్ట సత్కారాలు

**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాయం అన్నమయ్య కళావేదికపై శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన మహిళామూర్తులకు విశిష్ట సత్కారాల కార్యక్రమం కనుల పండువగా జరిగింది.గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్త




తరపున గుంటుపల్లి అరుణకుమారి,సత్కార గ్రహీతు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు.గుళ్లపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ది సాంబశివరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో 70వసంతాల వయస్సు నిండిన వివిధ రంగాల్లో నిష్ణాతులైన 5గురు మహిళలు సత్కారాలు స్వీకరించారు.అంపెరాయిని భారతీదేవి,(వీణ,సంగీతం), డాక్టర్ జి.వైదేహీ (విద్య,ఆధ్యాత్మిక రంగం), డాక్టర్ జంధ్యాల కనకదుర్గ (రచయిత్రి విద్యారంగం),ఎం రాజ్యలక్ష్మి (క్రీడారంగం),పత్రి నిర్మల (సంగీత రంగం) సత్కారాలు పొందిన మహిళామూర్తులను ఘనంగా సత్కరించారు.అనంతరం డాక్టర్ జంధ్యాల కనకదుర్గ రచించిన విశ్లేషణ గ్రంథం గత శతాబ్ధపు సాహితీ స్రవంతి శతాబ్ది సూరీడు పుస్తకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమానికి కుందుర్తి స్వరాజ్య పద్మజ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ పురుచూరి విజయలక్ష్మి సభా నిర్వహణ గావించారు.కార్యక్రమంలో గుళ్లపల్లి స్వాతి,శాన్వి,గుళ్లపల్లి రాఘవరావు,తదితరులు పాల్గొన్నారు.తొలుత చిన్నారి శాన్వి చక్కటి నృత య్రప్రదర్శన ప్రదరి ్శంచింది.

# నేటితో ముగియనున్న గుడారాల పండుగ

**గుంటూరు విద్య,మార్చి 8,ప్రభాతవార్త :** దైవారాధన తోనే దేవుని యొక్క కృపా కటాక్షాలతో అద్భుతమైన ఆశీర్వాదాలు అందుతాయని హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్లు రమేష్,రాజు, జాన్‌వెస్లీ,అబ్రహాములు తెలిపారు.లేమల్లె లోని దయాక్షేత్రంలో గుడారాల పండుగ మూడవరోజు చివరి రాత్రి ఆరాధనలో దైవ సందేశాలను అందించి క్రైస్తవ విశ్వాసులను అద్భుతమైన ఆధ్యాత్మిక లోకంలోనికి నడిపించి దిశా నిర్ధేశం చేశారు.హోసన్నా మినిస్ట్రీస్ చీఫ్ పాస్టర్ జాన్‌వెస్లీ,యేసుక్రీస్తు చేసిన ఉపకారాలను గురించి వాక్యోపదేశం అందించగా పాస్టర్ రమేష్,పాస్టర్ రాజులు యదార్థంగా ఆరాధించాలని తెలిపారు.ఉదయ ఆరాధనలో పాస్టర్ అనిల్ మాట్లాడుతూ యేసుక్రీస్తు మన పక్షంగా ఉంటారని ఆయన మన కోరికలను తృప్తి పరుస్తారని సహాయకారిగా ఉంటారని మన శ్రమల నుంచి విడిపించి మనకు సహాయం చేస్తారని ఆ మేరకు మన ప్రార్ధనలు ఉండాలని తెలిపారు,పాస్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ చెడు వ్యసనాలతో జీవితాలను పాడు చేసుకోవద్దని సాతాను కు బానిసలు కావద్దని,ఆత్మీయంగా బలపడి దేవుని నామానికి మహిమ పరిచే విధంగా జీవన విధానాన్నిమార్చుకోవాలని దైవసందేశాన్ని అందించారు.క్రైస్తవులందరూ ఆత్మీయంగా బలపడాలని బలంగా ఉండాలని కోరారు.గుడారాల పండుగ మూడో రాత్రి ఆరాధనకు అసంఖ్యాక రీతిలో క్రైస ్తవ విశ్వాసులు హాజరు కావడంతో దయాక్షేత్రం ప్రాంగణం కిక్కిరిసి పోయింది.

# ప్రమాదాల నివారణపై అవగాహనా సదస్సు

**గుంటూరు,మార్చి 8, ప్రభాతవార్త :** తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు లఘు ఉద్యోగ్ భారతి వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్, నల్లపాడు ఆవరణలో శుక్రవారం నాడు జాతీయ భద్రతా వారోత్సవంలో భాగంగా ప్రమాద నివారణ అవగాహనా సదస్సు జరిగినది.ఈ కార్యక్రమానికి తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తులసి యోగీష్ చంద్ర గారు హజరయ్యారు.ఈ సందర్భంగా యోగిష్ చంద్ర ప్రమాదాలు సంభవించకుండా ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు .ఉదాహరణకు భవన నిర్మనాణికి సంబంధించి రోడ్లపై ఇసుక, కంకర లాంటివి నిరక్ష్యంగా వదిలివేసినపుడు అటుగపోయే ద్విచ్రవాహనదారులు గమనించక జారిపడి, తలకు బలమైన గాయాలయ్యి ప్రాణాలు కోల్పోవడం,




కోమాలోకి వెళ్ళడం, ఎముకలు విరిగిపోవడం మనం రోజు టీవీలలో, పేపర్లలో చూస్తూనే ఉన్నాం.అలాగే ఇండ్లలో నేలపై కొంచెం నీరు పడిన నిరక్ష్యంగా తుడవక పోవడం వలన జారిపడి కాళ్లు చేతులు విరగడం నిత్యం చూస్తూనే ఉన్నాం.మరి ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిబంధనలు పాటించకపోవడం వలన ఏటువంటి దుష్పరిణామాలు జరుగుతున్నాయో మనం గమనిస్తూనే వున్నాం.కాబట్టి మనం ఏ పని చేస్తున్న దాని ద్వారా ఏ ప్రమాదాలు సంభవించకుండా మన ఆలోచనలు ముందుచూపు తో ఉండాలన్నారు.ఇటువంటి అనేక ఉదాహరణలు చెప్పి ఈ కార్యక్రమాన్ని ముగించారుఈ కార్యక్రమంలో లఘు ఉద్యోగ్ భారతి గుంటూరు డివిజన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. శ్రీధర్ గారు, హైస్కూల్ హెచ్. ఎం. శ్రీమతి జ్ఞాన ప్రసున గారు , 8వ,9వ తరగతుల 200మంది విద్యార్థిని విద్యార్థులు మరియు తులసి సీడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఈడి పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**గుంటూరు,మార్చి 8,ప్రభాతవార్త :** బిఈడి ప్రశ్నాపత్రం లీకేజి సంఘటనలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం పెదకాకాని సిఐ నారాయణస్వామి ని కలసి ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్ మాట్లాడుతూ ఒరిసా ్ర రాష్ట్రానికి చెందిన వారిగా ఇప్పటికే పోలీసులు గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్ ్తంచే వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా వేడుకుంటున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# 10నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక పున:ప్రారంభం

**గుంటూరు,మార్చి 8,ప్రభాతవార్త :** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్చి 4వ తేదితో ముగిసినందును,జిల్లా లో ప్రతిసోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మార్చి 10నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుపబడుతుందని కలక్టర్ కార్యాలయం తెలియజేస్తుంది.కావున జిల్లా వాసులు తమ వినతులను జిల్లాస్థాయిలో,డివిజన్,మున్సిపాలిటీ,మండల స్థాయిలో సమర్పించాల్సిందిగా తెలియజేశారు.

# అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్న డీలిమిటేషన్ ప్రక్రియ

**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** భారతదేశంలో రాజకీయాలు,ప్రజాస్వామ్యం సమతుల్యతపై డీలిమిటేషన్ ప్రక్రియ అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డీలిమిటేషన్-అసమానతలు అన్న అంశంపై పలువురు సభ్యులు ప్రసంగించారు.ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు ఏ.వి.రామారావు మాట్లాడుతూ అనేక సంస్కృతులు,భాషలు,మతాలు కలిపిన మిశ్రమదేశంగా కొనసాగుతున్న భారతదేశంలో ఉత్తరాది,దక్షిణాది రాష్ట్రాల మధ్య వివక్ష పెరిగిపోతుందన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు ఎల్.మురళీకృష్ణ మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ,వాజ్‌పేయి లు డీలిమిటేషన్ ప్రక్రియవల్ల దక్షిణాది రాష్ట్రాలు బలహీన పడతాయనే ఉద్దేశ్యంతో దాన్ని అడ్డుకునా ్నరన్నారు.డీలిమిటేషన్ వల్ల బిజేపికి లాభం సమకూరుతుందని ఉత్తరాధిరాష్ట్రాలకు అధిక లోక్‌సభ సీట్లు వస్తాయన్నారు.చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,సాంబశివరావు,మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# అవగాహనలో మహిళామణులకు సత్కారం


**గుంటూరు కల్చరల్,మార్చి 8,ప్రభాతవార్త :** అంతరా ్జతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సంస్థ ఆధ్వర ్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 5గురు మహిళా మణులను ఘనంగా సత్కరించారు. శనివారం సంస ్థ కార్యాలయంలో ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు సిహెచ్ సుశీలమ్మ



అధ్యక్షతన జరిగిన ఈ మహిళా దినోత్సవ వేడుకల్లోపలువురు రచయిత్రులు,కళాకారుణిలు పాల్గొనగా,ప్రముఖ రచయిత్రి, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పింగళి భాగ్యలక్ష్మి సమన్వయం చేశారు.సాహితీవేత్త డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ మాట్లాడుతూ అవగాహన సంస్థ మహిళల అభ్యున్నతికి కోసం వారి సమస్యల పరిష్కారం కొరకు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.పరుగులరాణిగా పేరొంది 12బంగారుపతకాలు,8వెండి పతకాలు సొంతం చేసుకున్న మట్టిలో మాణిక్యం విజయను,విశిష్ట లైబ్రేరియన్‌గా ఎన్నో పురస్కారాలు అందుకున్న రచయిత్రి,మహిళా సీనియర్ సిటిజన్ ్స,ఉద ్యమ నిర్మాత పోగులు విజయశ్రీ,కవి,రచయిత్రి టి.పద్మావతి,మహిళా నాయకురాలు లంకా మాధవి,సాంస్క ృతిక కార్యక్రమాల పోషకురాలు వెంకాయమ్మ లను మహిళా సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా సభ్యులు కుసుమ పద్మావతి,మాధవి,కవి జమదగ్ని తదితరులు ప్రసంగించారు.

# నేషనల్ యూత్ ఫెస్టివల్‌లో నాగార్జున యూనివర్సిటీకి 3పతకాలు

**గుంటూరు,మార్చి 8,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నేషనల్ యూత్ ఫెస్టివల్లో మెరిసింది.నోయిడాలోని అమిటి యూనివర్సిటీలో జరిగిన 38వ అంతర్ విశ్వవిద్యాలయాల నేషనల్ యూత్ ఫెస్టివల్ పోటీల్లో 3పతకాలు సాధించి వర్సిటీ కీర్తిని రెట్టింపు చేసింది.అందులో మెహందీలో మొదటి బహుమతి,మైమ్‌లో మూడో బహుమతి స్పాట్ ఫోటోగ్రఫీలో మూడవ బహుమతి సాధించాయని యూనివర్సిటీ యూత్ పెస్టివల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి విసి ఆచార్య కె.గంగాధరరావు,ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ జి.సింహాచలం లు వర్సిటీ యూత్ ఫెస్టివల్ జట్టును అభినందించారు.అలాగే జట్టు జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా తర్ఫీదు ఇప్పించి కృషి చేసినందుకు కోఆర్డినేటర్ మురళీమోహన్ ను అభినందించారు.





అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025కార ్యక్రమంలో పాల్గొన్న కేంద్ర గ్రామీణాభివృద్ది మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ (గుంటూరు ,మార్చి 8,ప్రభాతవార్త )



ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దుర్‌శెట్టి

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), మార్చి 8, ప్రభాతవార్త:** ప్రపంచమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దుర్‌శెట్టితోపాటు ఆర్‌టిసి అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్‌శెట్టి, ఆర్‌టిసి అధికారులతో కలిసి బస్సులో ప్రయాణించారు. అంతకుముందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్‌టిసి ఉద్యోగులను సన్మానించారు. బస్సులో ప్రయా ణిస్తూ ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంజిబిఎస్ బస్‌స్టేషన్‌లో మహిళా ప్రయాణికులకు గులాబీలు, స్వీట్లు ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఆర్‌టిసి బస్సులో ఉచితం గా మహిళలు ప్రయాణం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 150 కోట్ల మంది ప్రయాణికులు బస్సులో ప్రయాణించినట్లు చెప్పారు. ఎంజిబిఎస్ బస్‌స్టేషన్ నుండి ఫలక్‌నుమా వరకు మహిళా ప్రయాణికులు, ఆర్‌టిసి మహిళా ఉద్యోగులతో కలిసి బస్సులో ప్రయా ణం చేశారు. నిన్నే(శుక్రవారం) ఆర్‌టిసి ఉద్యోగులకు 2.5 శాతం డిఎ ప్రకటిం చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. కార్యక్రమంలో ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఇడి రాజశేఖర్, ఆర్ఎం శ్రీలత, ఆర్‌టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# కరీంనగర్-తిరుపతి రైలును ప్రతిరోజూ నడపాలి

## రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌కు మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రైల్వే శాఖ మంత్రి అశ్వీశీవైష్ణవ్‌కు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లే రైలును ప్రతిరోజూ నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరా రు. కరీంనగర్ టు తిరుపతి.. తిరుపతి టు కరీంనగర్‌కి తిరిగే రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుందని తెలిపారు. ఈ రైలును తాను ఎంపీగా ఉన్న ప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభిం చినట్టు మంత్రి పొన్నం తెలిపారు. ఆ తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కోరుతు న్నామని తెలి పారు. గత పదేళ్లుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు, స్థానిక ఎంపీ బండి సంజ య్‌కి విజ్ఞప్తి చేయడం జరిగిందని పొన్నం కేంద్ర మంత్రికి రాసిన లేఖలో గుర్తు చేశారు. తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు ఉత్తర తెలంగాణ నుండి తిరుపతి వెళ్లే వారి ప్రయాణికుల సమస్యలు తొలగించి.. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

# మహిళ బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం విద్యానగర్ బి.సి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బి.సి మహిళ నాయకురాలు జాతీయ కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగిస్తూ పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్‌కోటా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికీ మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి. లంటే చిన్న చూపా? బి.సి. సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగం ఉన్న బి.సి. మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు. రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారన్నారు. కార్యక్రమంలో లక్ష్మీ, లతా, మంజువాణి, విజయలక్ష్మీ, రేణుకా, జయంతి తదితరులు పాల్గొన్నారు.


# నీరాకేఫ్, భవనాన్ని తక్షణమే గీత కార్పొరేషన్‌కు అప్పజెప్పాలి

## గౌడజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** నీరా కేఫ్ ఆనవాళ్లు లేకుండా టూరిజం శాఖ కుట్రలు చేస్తుందని నీరా కేఫ్‌తో పాటు భవనాన్ని వెంటనే కల్లుగీత కార్పొరేషన్‌కు అప్ప జెప్పాలని గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యెలికట్టే విజయ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ భవనంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ సమావేశంలో విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. గౌడ్‌ల ఆత్మ గౌరవంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు ఉండే విధంగా గత ప్రభుత్వం నీరా కేఫ్‌ను ఏర్పాటు చేసిందని దాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఇటీవల కేఫ్ విషయంపై గౌడ సంఘాలు ఆందోళన చేస్తున్న సందర్భంలో నీరా కేఫ్ విషయంలో ఆందోళన చెంద వద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినా టూరిజం శాఖ దూకుడుగా వ్యవహరించడం సరికాదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ టూరిజం శాఖ ఉన్నతాధికారి బినామీకి లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని భవనాన్ని అప్పజెప్తున్నారని ఆరోపించారు. బహిరంగ టెండర్లకు పిలవకుండా రహస్యంగా ఒప్పందాలు లావా దేవీలు అక్రమార్గంలో డబ్బులు దండు కోవడం కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నారని విమర్శించారు. నీరాకేఫ్ భవనంలో గౌడ కులస్తుల ప్రతిమలు తీసివేయడం చెట్లను నరికి వేయడం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించిన శంకర్‌రెడ్డి టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# 33 సెలక్షన్ గ్రేడ్ కలెక్టర్ పోస్టులకు త్వరలో జిఓ జారీ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ పోస్టులకు త్వరలో ప్రభుత్వం జీవో జారీ కానుంది. సుదీర్ఘ కాలంగా నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ మొదలు పెట్టేందుకు మార్గం సుగమం అయింది. సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ 33 పోస్టులను ఆమో దిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రెవెన్యూ శాఖలో ఒక కొత్త అధ్యాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారం భించారని ఆయన కొనియాడారు. చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ దశాబ్ధాలుగాగా డిమాండ్ చేస్తున్న ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిష్కరించారని కృతజ్ఞతలు తెలిపారు.



# జూ. చెస్ వరల్డ్ ఛాంపియన్‌గా ప్రణవ్

**న్యూఢిల్లీ:** ఇండియా యంగ్‌స్టర్ ప్రణవ్ వెంకటేశ్ వరల్డ్ జూనియర్ చెస్ చాంపియన్ (అండర్ 20)గా నిలిచాడు. ఈ ఘనత సాధించిన నాలుగో ఇండియన్‌గా రికార్డుకెక్కాడు. మోంటెనెగ్రో దేశంలోని పెట్రోవాక్‌లో జరిగిన చివరి, 11వ రౌండ్‌లో స్లొవేనియాకు చెందిన మాటిక్ లావ్రెన్సిక్‌తో గేమ్‌ను 18 ఎత్తుల్లోనే డ్రా చేసుకొని టైటిల్ నెగ్గాడు. టోర్నీలో మొత్తంగా ఏడు విజయాలు, నాలుగు డ్రాలతో 11 పాయింట్లకు గాను అత్యధికంగా 9 పాయింట్లు కైవసం చేసుకున్నాడు. గతేడాది చెన్నై ఇంటర్నేషనల్ టోర్నీలో విజేతగా నిలిచిన 17 ఏండ్ల ప్రణవ్ ఇండియా చెస్ లెజెండ్ విశ్వనాథన్ ఆనంద్‌కు చెందిన వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాడు. 1987లో ఇదే టోర్నీలో టైటిల్ నెగ్గిన ఆనంద్ తన రాకను ఘనంగా చాటుకున్నాడు. ఆ తర్వాత హరికృష్ణ (2004), అభిజీత్ గుప్తా (2008) కూడా వరల్డ్ జూనియర్ చాంపియన్లుగా నిలిచారు. ఇప్పుడు 17 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రణవ్ ఈ టైటిల్ గెలిచాడు.

ఆట



# మాస్టర్స్ చెస్ ఛాంపియన్‌గా అరవింద్

**న్యూఢిల్లీ:** చెక్ రిపబ్లిక్ వేదికగా జరిగిన ప్రేగ్ మాస్టర్స్ చెస్ చాంపియన్‌షిప్‌ను భారత యువ గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం గెలుచుకున్నాడు. 25 ఏళ్ల ఈ యువకుడు తొమ్మిది రౌండ్లలో ఆరు పాయింట్లు సాధించి స్వదేశీయుడు ఆర్ ప్రజ్ఞానందతో సహా ఎలైట్ ఆటగాళ్లను అధిగమించాడు. చివరి రౌండ్‌లో, అరవింద్ టర్కీకి చెందిన గురెల్ ఎడిజ్‌ను డ్రాగా ముగించాడు, వ్యూహాత్మకంగా కారోకాన్ డిఫెన్స్‌ను ఎంచుకున్నాడు. ప్రారంభంలో ఒక బంటును త్యాగం చేసినప్పటికీ, అతను సంక్లిష్టతలను బాగా నావిగేట్ చేశాడు. తొమ్మిదో రౌండ్ పోరులో ఈ చెన్నై కుర్రాడు చెక్‌కే చెందిన డేవిడ్ నవారాతో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. 9 రౌండ్లు ఉన్న ఈ టోర్నీలో అద్భుతంగా రాణించిన అరవింద్ 6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి చాంపియన్‌గా అవతరించాడు. ఆడిన రెండు క్లాసికల్ సూపర్ టోర్నమెంట్‌లలో అరవింద్ రెండింట్లోనూ విజేతగా నిలవడం విశేషం. ఈ టోర్నీలో ఫేవరేట్‌గా బరిలోకి దిగి ఏడో రౌండ్ వరకూ అరవింద్‌తో సమానంగా నిలిచిన మరో యువ భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 5 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అయితే ఏడవ రౌండ్‌లో ఆధిక్యంలోకి వచ్చిన తర్వాత అరవింద్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు.

## మాస్టర్స్ లీగ్‌లో.. ఆస్ట్రేలియా దూకుడు

### సౌతాఫ్రికాపై 137 పరుగుల భారీ తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్-2025లో ఆస్ట్రేలియామాస్టర్స్ జట్టు తమ దూకుడును కొన సాగిస్తోంది. వడోదరగా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో137 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టానికి 260 పరుగుల భారీస్కోర్ సాధించింది. ఆసీస్ కెప్టెన్ షేన్ వాట్సన్ మరో సారి సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా బౌలర్లను



వాట్సన్ ఊచకోత కోశాడు. వాట్సన్ కేవలం 61 బంతుల్లోనే 9 ఫోర్లు, 9 సిక్సర్లతో 122 పరుగులు చేసిఅజేయంగా నిలిచాడు. ఈ టోర్నీ లో వాట్సన్‌కు ఇది మూడో సెంచరీ కావడం విశేషం. అంతకు ముందు వెస్టిండీస్, బారత్‌పై వాట్సన్ శతకొట్టాడు. ఈమ్యాచ్‌లో షేన్‌తో పాటు, కల్లమ్ ఫెర్గూసన్ (43 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 85), బెన్ డంక్ (16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 34) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. ప్రోటీస్ బౌలర్లలో పీటర్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 17ఓవర్లలో 123 పరుగులకే ఆలౌటైంది. హషీమ్ ఆమ్లా (30) టాప్ స్కోరర్గా నిలవగా, రిచర్డ్ లివి (22), పీటర్సన్ పర్వాలేదని పించారు. మిగితా ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో బెన్ లాఫ్లిన్ 3 వికెట్లు పడగొట్టగా, దొహర్టీ, మెక్‌గైన్ తలా రెండు వికెట్లు సాధించారు. వీరితో పాటు కౌల్టర్ నైల్, నాథన్ రియర్డన్ చెరో వికెట్ పడగొట్టారు.



# నేడే హోరాహోరీ పోరు

## ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజీలాండ్‌తో భారత్ ఢీ

### టీమిండియాలో వ్యూహాత్మక మార్పు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తుది పోరుకు టీమిండియా సిద్ధమవుతోంది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా 4 మ్యాచ్‌లు గెలిచి ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన టీమిండియా మంచి జోష్‌లో ఉంది. అదే జోరులో న్యూజిలాండ్‌ను మట్టికరిపించి టైటిల్‌ను అందుకోవాలనే కసితో ఉంది. తద్వారా 2000 నాకౌట్ టోర్నీ, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాలకు ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో రోహిత్ సేన ఉంది. మరోవైపు సమష్టి ప్రదర్శనలతో ఫైనల్ చేరిన న్యూజిలాండ్ ఫైనల్లోనూ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌నుఓడించాలనే పట్టుదలతోఉంది. లీగ్‌దశలో టీమిండియా చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలను కుంటుంది. ఆ జట్టులోనూ క్వాలిటీ స్పిన్ ఆల్‌రౌండర్లు ఉండటం కలిసొచ్చే అంశం. బలబలాల పరంగా ఇరు జట్లు సమంగా ఉన్నాయి. దాంతో ఫైనల్ పోరు హోరాహోరీగా సాగే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఫైనల్ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. టీమిండియా నలుగురు స్పిన్నర్లతోనే బరిలోకి దిగుతుందా? లేక ఎక్స్‌ట్రాపేసర్‌ను తీసుకుంటుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్లో కుల్దీప్ యాదవ్ ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతేకాకుండా మైదానంలో అలసత్వం కనబర్చాడు. ఈ క్రమంలోనే అతని స్థానంలో పేసర్‌ను తీసుకోవాలనే ఆలోచనలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో సెమీస్ మ్యాచ్‌లో పిచ్‌పై ఎక్కువ టర్న్ లభించలేదు. ఫైనల్‌కు కూడా అదే తరహా పిచ్ ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఎక్స్‌ట్రా పేసర్‌గా హర్షిత్ రాణాను ఆడించాలని గంభీర్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. లేదు నలుగురు స్పిన్నర్లతోనే ఆడాలనుకుంటే మాత్రం తుది జట్టులో ఎలాంటి మార్పు జరిగే అవకాశం లేదు. ఇకబ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ గతరెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యారు. భారత్ విజయం సాధించాలంటే ఈ ఇద్దరూ శుభారంభం అందించడం కీలకం. మిడిలార్డర్‌లో కోహ్లి, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఇప్పటి వరకు జడేజాకు పెద్దగా బ్యాటింగ్ చేసేఅవకాశం రాలేదు. బౌలింగ్‌లో అతను సత్తా చాటుతున్నాడు. కుల్దీప్ యాదవ్ తన బౌలింగ్‌ను మెరుగుపర్చుకోవాల్సి ఉంది. షమీ అద్భుతంగా రాణిస్తున్నాడు. వరుణ్ చక్రవర్తి.. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో 5 వికెట్లతో సత్తా చాటాడు. మరోసారి సమష్టి ప్రదర్శన కనబరిస్తే టీమిండియాకు తిరుగుండదు. న్యూజిలాండ్‌తో ఫైనల్ ఆడే భారత జట్టులో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్/హర్షిత్ రాణా, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తీ.

## మహిళల ప్రీమియర్ లీగ్‌లో.. ప్లే ఆఫ్స్‌కు దగ్గరగా గుజరాత్

### ఢిల్లీ క్యాపిటల్ చిత్తు

### టోర్నీ నుండి నిష్క్రమించిన తొలి జట్టుగా యుపి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌లో గుజరాత్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ ముంగిట నిలిచింది. మరొక్క విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. టేబుల్ టాపర్స్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు షాకిచ్చి, ఏకంగా రెండో ప్లేస్‌కు చేరుకుంది. లక్నోలో జరిగిన ఈ లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 177 పరుగులు చేసింది. మెగ్ ల్యానింగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (57 బంతుల్లో 92, 15 ఫోర్లు, 1 సిక్సర్) తో చివరికంటూ నిలిచి త్రుటిలో సెంచరీ చేజార్చుకుంది. బౌలర్లలో మేఘన సింగ్‌కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 19.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 178 పరుగులతో పూర్తి చేసిన గుజరాత్, ఐదు వికెట్లతో ఘన విజయం సాధించింది. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ అజేయ ఫిఫ్టీ (49 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 1 సిక్సర్)తో తుది వరకూ నిలిచి జట్టుకు విజయాన్ని సాధించి పెట్టింది. బౌలర్లలో జెస్ జొనసెన్, శిఖా పాండేలకు తలో రెండు వికెట్లు దక్కాయి. ఈమ్యాచ్‌లో గెలిచి టాప్‌ప్లేసుతో ఏకంగాఫైనల్‌కు చేరుకుందామని భావించిన ఢిల్లీ ఆశలు ఆవిరయ్యాయి. ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (27 బంతుల్లో 40, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) మంచి పునాది వేసినప్పటికీ, మిడిలార్డర్ బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయారు. జెస్ జొనసెన్ (9), జెమీమా రోడ్రిగ్స్ (4), మారిజానే కాప్(7)అటుబ్యాటింగ్‌లో విఫలమై, ఇటు బంతులు కూడా వేస్ట్ చేశారు. మధ్యలో అన్నాబెల్ సదర్లాండ్ (14) కాస్త వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యింది. అయితే చివరి ఓవర్ వరకు నిలిచిన ల్యానింగ్ ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ, 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. అయితే ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో చివరి రెండు బంతులకు రెండు షాట్లు కొడితేసెంచరీ పూర్తవుతుందనే దశలో ఔటయ్యింది. బౌలర్లలో డియేంద్ర డాటిన్‌కు 2 వికెట్లు లభించాయి. ఇక ఛేజింగ్‌లో గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. దయలాన్ హేమలత (1) త్వరగా ఔటైంది. అయితే మరో ఓపెనర్ బేత్ మూనీ (35 బంతుల్లో 44, 6 ఫోర్లు)తో కలిసి హర్లీన్ జట్టును ముందుకు తీసుకెళ్లింది. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు సాధించారు. దీంతో రెండోవికెట్‌కు 85 పరుగులభారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత మూనీ ఔటైనా, తర్వాత బ్యాటర్లతో కలిసి హర్లీన్ ఛేదనను పూర్తి చేసింది. డియేంద్ర (24), కెప్టెన్ యాష్లే గార్డెనర్ (22) హర్లీన్‌కు సహకారం అందించడంతో ఛేజింగ్ సజావుగా సాగింది. చివర్లో 3వికెట్లు పడిపోయి కాస్త ఉత్కంఠ రేగినా, హర్లీన్ చివరికంటా నిలిచి జట్టుకు విజయాన్ని అందించింది. 38 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. మిగతాఢిల్లీ బౌలర్లలో మిన్నుమణికి ఒక వికెట్ దక్కింది. ఈ విజయంతో గత రెండు సీజన్లలో అట్టడుగు స్థానంలో నిలిచిన గుజరాత్, ఈసారి మాత్రం తొలిసారి దాదాపుగా ప్లే ఆఫ్ బెర్తును ఖరారు చేసుకున్నట్లే. అలాగే యూపీ వారియర్స్ జట్టు టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ మిగతా రెండు మ్యాచ్ ల్లో భారీ విజయాలు సాధిస్తేనే, నాకౌట్ రేసులో నిలుస్తుంది. లేకపోతే ఆ జట్టు కూడా రేసు నుంచి నిష్క్రమిస్తుంది.

# వాణిజ్యం

## మొదటి స్థానాన్ని కోల్పోయిన 'హీరో'

**ముంబై, మార్చి 8:** ఈసారి ఆటో పరిశ్రమలో ద్విచక్ర వాహన మార్కెట్లో పెద్ద మార్పు కనిపించింది. తొలి సారిగా ద్విచక్ర వాహన మార్కెట్‌లో హీరో నంబర్ వన్ స్థానం నుండి మూడో స్థానానికి పడిపోయింది. అతిపెద్ద ద్విచక్ర వాహన విక్రయ సంస్థ హీరో మోటోకార్ప్ అమ్మకాలలో భారీ క్షీ ఇత ఉంది. దీనిని టీవీఎస్ మోటార్స్ కూడా అధిగమించింది. ఫిబ్రవరి 2025లో హీరో మోటోకార్ప్ 3,88,068 యూనిట్లను విక్రయించింది. గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 17.2 శాతం తక్కువ వాహనాలు అమ్ముడయ్యాయి. దీని తరువాత, హీరో మోటోకార్ప్ మొదటిసారి మూడవ స్థానానికి చేరుకుంది. టివిఎస్‌మోటార్ ఫిబ్రవరి 2025లో మొత్తం 4,03,976 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 9.6 శాతం ఎక్కువ. అదే సమయంలో హీరో మోటోకార్ప్ అమ్మకాలు 17.2శాతం తగ్గాయి. అమ్మకాలలో టీవీఎస్ హీరోమోటోకార్ప్‌ను అధిగమించడం ఇదే మొదటిసారి. చెన్నైకి చెందిన ఈ కంపెనీ ఫిబ్రవరిలో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేయగా, ఇతర ద్విచక్ర వాహన కంపెనీ లు అమ్మకాలలో తగ్గుదల లేదా స్వల్ప వృద్ధిని నమోదు చేయగా, టీవీఎస్ ఎగుమతిలో 26శాతం వృద్ధిని నమోదు చేసింది. ఫిబ్రవరిలో టీవీఎస్ ఎగుమతులు 98,856 యూనిట్ల నుంచి 1,24,993 యూనిట్లకు పెరిగాయి. దాని ఎలక్ట్రిక్ స్కూటర్ల అమ్మకాలు కూడా 34శాతం పెరిగి 24,017 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ మార్పు ద్విచక్ర వాహన మార్కెట్లో పోటీ తీవ్రంగా మారుతోందని, టీవీఎస్ తన అమ్మకాలను పెంచుకోవడంలో గొప్ప విజయాన్ని సాధించిందని సూచిస్తుంది. హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) 4,22,449 యూనిట్ల అమ్మకాలతో మొదటి స్థానంలో ఉంది. కానీ ఇప్పటికీ దీని గురించి పెద్దగా చర్చకు రాలేదు. ఎందుకంటే గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే హోండా మోటార్‌సైకిల్ 7.9శాతం తక్కువ వాహనాలను విక్రయించింది. బజాజ్ ఆటో నాల్గవ స్థానంలో ఉంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 1.6 శాతం ఎక్కువ అమ్మకాలను చూపించింది.




## మితిమీరిన ట్రేడింగ్ కట్టడికే కఠిన నిబంధనలు

**ముంబై, మార్చి 8:** ఇండెక్స్ డెరివేటివ్స్‌లో ఎక్స్‌పైరీ రోజున మితిమీరిన ట్రేడింగ్ కట్టడికే నిబంధనలను కఠినతరం చేస్తున్నట్లు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి హోల్‌టైమ్ సభ్యుడు అనంత నారాయణ్ తెలిపారు. డెరివేటివ్స్ ట్రేడింగ్‌లో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా నష్టపోతున్నారని అధ్యయనంలో తేలిన మీదట గతేడాది అక్టోబరులో చర్యలు ప్రకటించినట్లు ఆయన చెప్పారు. కనీస కాంట్రాక్టు పరిమాణాన్ని రూ.5 లక్షల నుంచి రూ.30 లక్షలకు దశల వారీగా పెంచడం, ప్రీమియంను ముందుగా వసూలు చేయడం తదితర చర్యలను సెబి ప్రకటించింది. ముందుగా క్యాష్ మార్కెట్‌ను అభివృద్ధి చేసి, ఆ తర్వాత డెరివేటివ్స్‌పై కసరత్తు చేయాలని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సూచించారు. మరోవైపు పరస్పర విరుద్ధ ప్రయోజనాల వివరాలను సెబి బోర్డు సభ్యులందరూ ప్రజలకు వెల్లడించడాన్ని తప్పనిసరి చేసేలా నిబంధలను రూపొందిస్తామని సెబి కొత్త ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. విశ్వసనీయతను, పారదర్శకతను పెంపొందించడానికి ఇది ఉపయోగ పడగలదని ఆయన వివరించారు. ఓ వైపు నియంత్రణ సంస్థ అధిపతిగా, మరోవైపు నియంత్రిత సంస్థల్లో భాగస్వామిగా పరస్పర విరుద్ధ ప్రయోజనల కోసం పని చేశారంటూ సెబి మాజీ చీఫ్ మాధవి పురి బుచ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పాండే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సెబి విచారణ ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ సంస్థ సహ-ఇన్వెస్టరుగా ఉన్న ఫండ్‌లో ఆమె పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.




## 'చాయ్ పాయింట్' లిస్టింగ్!

**న్యూఢిల్లీ, మార్చి 8:** టీ, కాఫీ చైన్ చాయ్ పాయింట్ 2026 మే నెలకల్లా స్టాక్ ఎక్ఛేంజీలలో లిస్టయ్యే ప్రణాళికల్లో ఉంది. ఈ అంశాన్ని ప్రతిరోజు సుమారు 9 లక్షల కప్పుల టీ, కాఫీ విక్రయిస్తున్న సంస్థ సహవ్యవస్థాపకుడు తరుణ్ ఖన్నా తెలియచేశారు. అయితే కుంభమేళాలో రోజుకి 10 లక్షల కంటే అధికంగా విక్రయించినట్లు తెలియజేశారు. ముంబైలో తమ విద్యార్థి అములీక్ సింగ్ బిజ్రాల్‌తో కలిసి ఒక కేఫ్‌లో టీ తాగే సమయంలో 2009లో చాయ్ పాయింట్ ప్రారంభించే ఆలోచన వచ్చినట్లు హార్వార్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖన్నా వెల్లడించారు. ప్లాస్టిక్ కప్పులలో అంత శుభ్రతలేని విధంగా అందిస్తున్న చాయ్ స్థానే అత్యున్నత నాణ్యతతో, పరిశుభ్రంగా అందుబాటు ధరలో సువాసనలతో కూడిన చాయ్ అందించాలనే ఆలోచనతో చాయ్ పాయింట్‌కు తెరతీసినట్లు వివరించారు. దీంతో టీ అందించే వ్యక్తులకు ఉపాధిని కూడా కల్పించవచ్చని భావించినట్లు తెలియచేశారు. దీంతో 2010లో బెంగళూరులోని కోరమంగళలో తొలి ఔట్‌లెట్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అములీక్‌తో కలిసి ఐదుగురు ఉద్యోగులతో బిజినెస్‌ను మొదలుపెట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రోజుకి 90 లక్షల కప్పుల టీ, కాఫీలను విక్రయిస్తున్నట్లు తెలియచేశారు.




## రూ.3.47 లక్షల కోట్లకు భారత్ సెమీకండక్టర్ పరిశ్రమ

**న్యూఢిల్లీ, మార్చి 8:** భారతీయ సెమీకండక్టర్ పరిశ్రమ 2023 నాటికి 40బిలియన్ డాలర్ల అంటే రూ.3.47 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ అసోసియేషన్ ఐఇఎస్ఎ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీలో కీలకమైన కెమికల్స్, గ్యాస్ సహా సరఫరా వరకు అన్ని రకాల విభాగాల్లో పెట్టుబడులు, రాబడి పెరగనున్న నేపథ్యంలో ఇది సాధ్యమవుతుందని తెలిపారు. సెమీకండక్టర్ల తయారీ క్లిష్ట మైన టెక్నాలజీతో కూడుకున్నది, ఈ విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సెమీకండక్టర్ల తయారీ నుంచి భారత్ నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఒక దగ్గర తయారయ్యే చిప్ ఏదైనా 10 కంటే ఎక్కువ దేశాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలో భారత సెమీకండక్టర్ తయారీ విజయవంతం కావాలంటే వాటి తయారీలో కీలకమైన కెమికల్స్, గ్యాస్ వంటి వాటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని కూడా వివరించారు. అన్ని రకాల అడ్డంకులను, సమస్యలను అధిగమిస్తే ప్రపంచ సెమీకండక్టర్ తయారీలో భారత్ కనీసం 10శాతం వాటాను అందుకోగలదు. 2030 నాటికి ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ 420 బిలియన్ డాలర్లకు చేరుకోగలదనే అంచనాలు ఉన్నాయి. ఇందులో 10శాతం అంటే కనీసం 40 బిలియన్ డాలర్లను భారత్ సాధించగలదు. ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ తయారీ సంస్థలు భారత్ మార్కెట్‌కు తరలి రావడం, మన దేశం నుంచి ఎగుమతులు చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ఐఇఎస్ఎ నివేదిక ప్రకారం, 2026-27 నాటికి సెమీకండక్టర్ విభాగంలో సుమారు 15 లక్షల మందికి ఉపాధి కల్పించనుండగా, మరో 50 లక్షల మందికి పరోక్ష ఉపాధి అందించనుంది. ప్రధానంగా ప్రాసెసింగ్, ఎక్విప్‌మెంట్ ఇంజినీర్, టెస్టింగ్ ఇంజినీర్లు, కెపాసిటీ ప్లానింగ్ మేనేజర్ వంటి ఉద్యోగాలు లభించనున్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో డిజైన్, తయారీ, ట్రైనింగ్, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ వంటి పోస్టులకు అధిక డిమాండ్ ఉంటుందని నివేదిక తెలిపింది.సహజంగానే ఈ పరిశ్రమలో పురుషుల ఆధిపత్యం ఉన్నప్పటికీ, ప్రభుత్వంతో పాటు కంపెనీల సరైన నిర్ణయాలతో 2030 నాటికి మహిళల భాగస్వామ్యం 35శాతానికి చేరుకోవచ్చన్నారు.



## 3 మిలియన్ టన్నులు గోధుమ దిగుమతులు

**ముంబై, మార్చి 8:** ఆహార ఆర్థికవ్యవస్థను స్థిరీకరించేందుకు భారతప్రభుత్వం 2025 ఆర్థికసంవత్సరంలో మూడు మిలియన్ టన్నుల (ఎంటి) గోధుమలను బహిరంగ మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంది. ఆహార ధాన్యాల నిల్వల నిర్వహణ, మార్కెట్లో ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) ఈచర్యలను అమలుచేసినట్లు మార్కెట్‌వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఇటీవల కాలం వరకు మిగులు గోధుమ నిల్వలను బహిరంగ మార్కెట్లో విక్రయించారు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్) కింద 2024 ఆర్థిక సంవత్సరంలో బల్క్ కొనుగోలుదారులకు రికార్డుస్థాయిలో 10 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించడం విశేషం. 2023-24 పంటసంవత్సరానికి భారతదేశ గోధుమ ఉత్పత్తి 113.29 మెట్రిక్ టన్నులుగా అంచనా వేశారు. ఇది బలమైన సరఫరాను నిర్ధారిస్తుంది. అయితే మిగులు నిల్వలను మార్కెట్ డిమాండ్లతో సమతుల్యం చేసేందుకు ప్రభుత్వం గతంలో సవాళ్లు ఎదుర్కొంది. కానీ ఇటీవల దేశీయ గోధుమల లభ్యత తగ్గిపోవడంతో దిగుమతులపై ఆధారపడుతుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో మూడు మెట్రిక్ టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవడం ద్వారా తక్కువ కాలంలో ధాన్యంలభ్యతను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బల్క్ కొనుగోలుదారులు, ప్రాసెసర్లకు ధాన్యాన్ని విక్రయించడానికి ఇటీవల నిర్వహించిన వీక్లీ ఆక్షన్‌లో ఎఫ్‌సిఐ 0.49 మెట్రిక్ టన్నుల గోధుమలను విక్రయించింది. అంతకు ముందు వారం కంటే క్వింటాలుకు కనీసం రూ.200 తక్కువకు అమ్ముడయ్యాయని వాణిజ్య వర్గాలు తెలిపాయి. కొత్త మార్కెటింగ్ సీజన్ కోసం మధ్యప్రదేశ్‌లో మార్చి 15న సేకరణ కార్యకలాపాలు ప్రారంభం కానున్నందున వీక్లీ ఇ-ఆక్షన్ కొనసాగే అవకాశం లేదని వర్గాలు తెలిపాయి. గతేడాది ఏప్రిల్ 1న ఎఫ్‌సిఐ వద్ద 7.46 మెట్రిక్ టన్నుల గోధుమలు నిల్వ ఉండగా, ఈసారి 13.55 మెట్రిక్‌టన్నుల వరకు నిల్వలు ఉన్నాయి. పరిశ్రమ అంచనాల ప్రకారం గోధుమ నిల్వలు ఈ యేడాది ఏప్రిల్ 1న 10-11 మెట్రిక్ టన్నుల మధ్య ఉండే అవకాశం ఉంది. ఇది బఫర్ కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2024-25 సీజన్‌లో కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పి క్వింటాలుకు రూ.2425 కంటే మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కింటాలుకు రూ.125 బోనస్ ప్రకటించారు.



## అల్ట్రావయలెట్ 'ఇవి' ఆఫర్ పొడిగింపు!

**ముంబై, మార్చి 8:** విద్యుత్ మోటార్ సైకిళ్ల తయారు చేసే స్టార్టప్ సంస్థ అల్ట్రావయలెట్ తొలిసారిగా దేశీయ మార్కెట్లోకి లాంచ్ చేసిన 'ఇవి' స్కూటర్ మంచి డిమాండ్ సొంతం చేసుకుంది. టెసెరాక్ట్ పేరుతో తీసుకొచ్చిన ఈ బైక్ ప్రీ బుకింగ్ మొదలైన 48 గంటల్లోనే 20వేలకుపైగా ప్రీ బుకింగ్‌లు సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని కంపెనీ తాజాగా వెల్లడించింది. టెసెరాక్ట్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. అయితే తొలి 10వేల మంది కస్టమర్లకు మాత్రమే ఈ ధరకు విక్రయిస్తామని లాంచింగ్ సమయంలోనే తెలిపింది. మార్చి 5 నుంచి 'ఇవి' ప్రీ బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. మొదలైన 48 గంటల్లోనే 20వేల ప్రీ బుకింగ్‌లను అందుకుంది. దీంతో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 50వేల వాహనాలనూ లాంచ్ ధరతోనే విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని తాజాగా వెల్లడించింది. అంటే 50వేల బుకింగ్‌ల తర్వాత అల్ట్రావయో లెట్ టెసెరాక్ట్ ధర రూ.1.45 లక్షలుగా ఉండనుంది. ఎలక్ట్రిక్ స్కూటల్ డెలివరీలు 2026 మొదటి త్రైమాసికం నుంచి ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. రూ.999 వెచ్చించి ప్రీ బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14